ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 113 పేజీలు: 10+4 వెల: 8.00

**సింధుజలాల ఒప్పందంపై పాక్ విషప్రచారం**

**బాలీవుడ్ నటుడు ముకుల్‌దేవ్ కన్నుమూత** 5లో

## టెక్నాలజీ అభివృద్ధికి ఎపి మార్గం

### పి-4 ద్వారా పేదరిక నిర్మూలనే లక్ష్యం
### డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఎపి
### 2047కు 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్
### ప్రతి కుటుంబానికి డిజిటల్ పాస్‌బుక్ విధానం
### పురోగతి కొలతకు 523 సూచికలు
### నీతిఆయోగ్ సమావేశంలో సిఎం చంద్రబాబు


శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీతో సిఎం చంద్రబాబు కరచాలనం. చిత్రంలో తమిళనాడు సిఎం స్టాలిన్ ఉన్నారు.

# వికసిత్ భారత్‌తో స్వర్ణాంధ్ర

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2029నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. నీతి ఆయోగ్ భేటీలో వికసిత్ భారత్2047, స్వర్ణాంధ్రపై సీఎం చంద్రబాబు నివేదిక ఇచ్చారు. పహల్గాందాడిని ఖండిస్తూ, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన సీఎం, ఎన్డీఏ ప్రభుత్వంలో సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్రాభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. చంద్రబాబు చెప్పిన పలు అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి. ఏపీలోని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్‌లో ప్రస్తావించారు. 2.4ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నామని >>2

### రాష్ట్రాభివృద్ధికి కేంద్రం
## సంపూర్ణ సహకారం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ
### రాజధానిగా అమరావతిని నోటిఫై చేయాలని వినతి
### విభజన చట్టం సవరణకు అమిత్‌షా హామీ

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించేందుకు సుముఖతను వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన శనివారం ముగిసింది.ఆయన తిరిగి నేరుగా తన సొంత నియోజకవర్గం కుప్పం వెళ్ళేందుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ తన రెండు రోజుల పర్యటన విజయవంతమైందన్నారు.ఈ పర్యటనల్లో భాగంగా నిన్ననే ఏడుగురు మంత్రులను కలిసానన్నారు.అందుల్లో కీలకంగా పలు అంశాలను వారి దృష్టికి తీసుకుని వెళ్ళానన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరినట్లు వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే ఈ మేరకు విభజన చట్టాన్ని సవరించాలని కోరినట్లు చెప్పారు. తమ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇక్కడి హోంమంత్రిత్వ శాఖ కార్యాల యంలో అమిత్‌షా అధ్వర్యంలో రాష్ట్రం లోని శాంతిభద్రతలు,కొత్త నేర,న్యాయ చట్టాల అమలుపై జరిగిన సమీక్షలో పాల్గొన్న అనంతరం చంద్రబాబు విలేకర్లతో మాట్లాడారు. అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులేమీ సమకూర్చడం లేదని,కానీ కొందరు మూర్ఖులు మాత్రం రాష్ట్రంలో ఏ చిన్న పని జరగకపోయినా అంతా అమరావతిలో ఖర్చు పెడుతున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. >>2


కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపిక అందచేస్తున్న సిఎం చంద్రబాబు



## కారు-లారీ ఢీ నలుగురు మృతి

### కడప జిల్లాలో ఘోర ప్రమాదం
### పలువురికి తీవ్రగాయాలు

**కడప ,మే 24, ప్రభాతవార్త బ్యూరో :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం, గువ్వల చెరువు ఘాట్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడంతో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, మిగిలిన వారు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. బెంగళూరు నుంచి స్వంత గ్రామమైన బద్వేలు ప్రాంతానికి వస్తుండగా గువ్వల చెరువు ఘాట్ వద్ద వేగంగా వచ్చిన లారీ కారును ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీకాంత్ రెడ్డి(32)బసినేని శిరీష (30), రిషి కేశవరెడ్డి (9), సాయి హర్షిణి (11) అనే నలుగురు మృతిచెందగా స్వర్ణ, శశి, త్రిషిక ప్రాణాపాయం >>2



## వల్లభనేని మళ్లీ జైలుకు

### రెండు రోజుల పోలీసు కస్టడీ పూర్తి

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** వల్లభనేని వంశీ రెండు రోజుల కస్టడీ నేటితో పూర్తయ్యింది. నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో పోలీసులు వంశీని విచారించారు. అనంతరం వంశీని కంకిపాడు పోలీసులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల తర్వాత వల్లభనేని వంశీని విజయవాడ సబ్ >>2

## కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి

### విజయవాడలో విషాదం

**విజయవాడ, మే 24 ప్రభాతవార్త:** విజయవాడలోని బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం జరిగింది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిమిషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం >>2

## ఇదేనా మర్యాద! లేదా కృతజ్ఞత?



### చలనచిత్రపరిశ్రమపై డి.సిఎం పవన్ అసంతృప్తి
### యేడాదైనా పరిశ్రమవర్గాలు సిఎంను కలిసాయా?
### టిక్కెట్ ధరలు పెంచడానికైతే వస్తారా?
### ఇక సంఘటితంగా వస్తేనే సానుకూల చర్యలు

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదని ఏపీ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేసారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుసినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి,అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే మీరు ఏలా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు, ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం శనివారం ఆమేరకు ప్రకటన విడుదల చేసింది.ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాద పూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్రరంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. గత ప్రభుత్వ ఛీత్కారాలు తెలుగు సినిమా రంగంలోని అగ్రనటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించుకొని ఇక్కట్ల పాల్జేసిందో తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరచిపోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు అని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు కూడా స్పష్టంగా చెప్పాయి. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్షసాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో >>2

# చివరాకు దాకా కొంటాం

**మార్టూరు, మే24, ప్రభాతవార్త:** రైతులెవరు అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సునీత, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, టొబాకో బోర్డు ఈడీ విశ్వశ్రీ, మార్క్‌ఫెడ్ రిక్రూట్‌మెంట్ స్పెషల్ ఆఫీసర్ కిషోర్, ముఖాముఖి నిర్వహించారు. తొలుత సురవరపల్లి సమీపంలోని నేషనల్ హైవే వద్ద పంట పొలాల్లోనే బల్లి మండెలను మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు గొట్టిపాటి కోసం పని చేయాల్సిన స్పష్టం చేశారు. నల్లబర్లీ పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగానిలవాల్సిన బాధ్యత కంపెనీలదేనని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉండడం కంపెనీలు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

### సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి మంత్రులం వెళ్తున్నాం
### రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు
### రైతులతో ముఖాముఖిలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి
### పొగాకు మండెలను పరిశీలించిన మంత్రులు


శనివారం పొగాకు మండెను పరిశీలిస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి తదితరులు

సాంబశివరావు హామీ ఇచ్చారు. శనివారం బాపట్ల జిల్లా మార్టూరుమండలం ఇసుక దర్శిలోని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో పొగాకు రైతులు, ఐటీసీ కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలతో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, విజయ్ కుమార్, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ కమీషనర్ ఢిల్లీ రావు, మార్కెటింగ్ కమీషనర్ రవికుమార్ ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. అనంతరం మార్టూరు పట్టణంలోని నాగరాజుపల్లి రోడ్డులో గల ఎంఎల్‌ఏపీ మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ ఇండస్ట్రీని సందర్శించారు. మాకు గ్రేడింగ్, ప్యాకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖాముఖిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలు, ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కంపెనీలు రైతుల శ్రేయస్సు గతంలో పొగాకుకు మంచి ధరలు పలకడంతో అటు రైతులను ప్రోత్సహించేందుకు కంపెనీలు ఊరూరా తిరిగి రైతులను పొగాకు సాగు చేసేలా ప్రోత్సహించాలని గుర్తు చేశారు. గతంలో వేల కోట్లు లాభాలు అర్జించిన కంపెనీలు ఇప్పుడు నష్టాల్లో ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. కంపెనీలు పద్ధతి మార్చుకోవాల్సిందేనని పంట కొనుగోలు చేయకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. 7.5 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి >>2

### పోలవరం-బనకచర్లపై
# ఎపికి కేంద్రం మద్దతు!

### కేంద్రజలశక్తిమంత్రితో చర్చించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి మద్దతు లభించే అవకాశాలు మెరుగుపడుతున్నాయి.ఈ దిశలో ఏపీ జలవనరుల శాఖ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేంద్ర జలశక్తిశాఖతో సమన్వయం చేసుకుంటుందని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు తెలిపారు.ఇప్పటికే రాష్ట్ర జలవనరులశాఖ అధికారులు కేంద్ర జలసంఘానికి ప్రీఫీజిబిలిటీ నివేదిక సమర్పించినట్లు వివరించారు.ప్రాజెక్టు ప్రాథమిక స్వరూపం, హైడ్రాలజీ ఎంత వ్యయం అవుతుంది? కొత్త ఆయకట్టు ఎంత? స్థిరీకరణ ఎంత? పెట్టుబడి రాబడి నిష్పత్తి వంటి అంశాలను నివేదికలో పొందుపర్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి మంత్రులతో భేటీలోనూ ప్రాజెక్టుకు మద్దతు కోరారు. కేంద్ర జలసంఘం నివేదికను పరిశీలించాక రాష్ట్ర అధికారులతో చర్చించనుంది. ఆ తర్వాత కేంద్ర జల సంఘంలోని డైరెక్టర్ల సమావేశం పీఎఫ్ఆర్‌ను ఆమోదించనుంది. అనంతరం పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. జలవనరులశాఖ జూన్ నెలాఖరుకు లేదా జులై ప్రారంభానికి డీపీఆర్ సమర్పించాలనే లక్ష్యంతో ఆ ప్రక్రియనూ ప్రారంభించింది. పోలవరం నుంచి 23 వేల క్యూసెక్కుల నీటిని మళ్లించేలా ప్రాజె క్టును 3 సెగ్మెంట్లుగా పీఎఫ్ఆర్‌లో >>2

# బెజవాడలో బాంబు బెదిరింపులు

### బీసెంట్‌రోడ్, రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

**విజయవాడ, మే 24, ప్రభాతవార్త:** నగరంలో బాంబు కలకలం రేగింది. బీసెంట్ రోడ్‌కు బాంబ్ బెదిరింపు కాల్ వచ్చింది. కంట్రోల్ రూంకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి బాంబ్ ఉన్నట్లు బెదిరించాడు. దీంతో వెంటనే పోలీసులు అప్రమత్త మయ్యారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ బీసెంట్ రోడ్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బీసెంట్ రోడ్‌లోని షాపులు, తోపుడు బండ్లను బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేసింది. అయితే ఎక్కడా బాంబ్ ఉన్న ఆనవాళ్లు లేక పోవడంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి బాంబు లేకపోవడంతో శనివారం మధ్యాహ్నం నుంచి యధావిధిగా బీసెంట్‌రోడ్‌లో వ్యాపారాలకు అనుమతి ఇచ్చారు పోలీసులు. అలాగే కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫోన్‌కాల్‌పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు చేశారు అనేదానిపై పోలీసులు ఆరా >>2



### రెండు రోజుల్లో రాష్ట్రానికి
# రుతుపవనాలు..

### ఇప్పటికే కేరళను తాకిన 'నైరుతి'
### కోస్తాంధ్ర, సీమకు భారీ వర్షసూచన

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అదేసమయంలో లక్షద్వీప్, తమిళనాడు, కర్నాటక, ఈశాన్య రాష్ట్రాల్లోకి రుతపవనాలు ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. అక్కడి నుంచి రెండు, మూడు రోజుల్లో ఎపిలోకి విస్తరించే అవకాశముంది. వీటి ప్రభావంతో జూన్ రెండో వారం నుంచిరాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**తీవ్ర అల్పపీడనం:** అరేబియా సముద్రంలో దక్షిణ కొంకణ్‌గోవా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ నేటికి వాయుగుండంగా బలపడనుంది. ఇది మరింత బలపడేందుకు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, గాలులు, ఇతర పరిస్థితులు అనుకూలిస్తుండటంతో పశ్చిమతీరంలో గుజరాత్, గోవా రాష్ట్రాల్లో ఆదివారం వరకు కర్నాటకలో ఈనెల 27 వరకు, మహారాష్ట్రలో ఈనెల 25న, తమిళనాడులో 25, 26 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా. జూన్ 5వరకు కోస్తాంధ్రతోపాటు రాయల సీమలోనూ విస్తారంగా వర్షాలు కురిసే అవకాశ ముంది.నేడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకి >>2



శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతిఆయోగ్ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు తదితరులు

# వికసిత్ భారత్‌తో స్వర్ణాంధ్ర

>> వివరించారు. అదేవిధంగా రాష్ట్ర వనరుల సద్వినియోగంపైనా సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. డిజిటల్ గవర్ననెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో విశాఖను తీర్చిదిద్దనున్నట్టు సీఎం వెల్లడించారు. విశాఖకు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించిన సీఎం, విశాఖ మోడల్ విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విశాఖ మోడల్ విస్తరిస్తామన్న సీఎం, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానం తెస్తామని, మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం తన ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా విధానాలు రూపొందిస్తున్నామని వివరించారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని తెలిపారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. వికసిత్ భారత్2047 దిశగా పురోగతిని వేగవంతానికి 3 కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు. పీపీపీ ప్రాజెక్టుల కోసం సెంట్రల్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌పై కమిటీ ప్రతిపాదించారు. అదేవిధంగా వృద్ధాప్యం, తక్కువ సంతానోత్పత్తి వంటి సవాళ్లపైనా అధ్యయనానికి, సాంకేతికతతో నడిచే పాలనపై దృష్టి పెట్టడానికి ఒక కమిటీ వేయాలని సూచించారు. ఏపీ గ్రోత్ బ్లూ ప్రింట్‌పై నీతిఆయోగ్ వేదికగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలపై ప్రశంసల వర్షం కురిపించిన ప్రధాని, ఏపీ సంస్కరణలను అన్ని రాష్ట్రాలు పరిశీలించి, అధ్యయనం చేయాలన్నారు.

**3వ స్థానానికి భారత ఆర్థిక వ్యవస్థ:** భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందన్నార. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకొచ్చామని, రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నన్స్‌లో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్ బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయ పడ్డారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని అన్నారు.

జీడీపీ, పాపులేషన్ మేనేజ్మెంట్, టెక్నాలజీ రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. భారతదేశానికి ఉన్న జనాభా కలిసొచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని అన్నారు.

**డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఏపీ ఆదర్శం**

స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహద పడేలా ఆదర్శంగా నిలుస్తుందని సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 100 ఏళ్ల పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు. సంక్షోభ సమయంలో ధైర్యంగా నిలిచారుఏప్రిల్ 22న ఫహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు, సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా.. నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు.

**సీఎం చంద్రబాబు బ్లూ ప్రింట్‌పై పీఎం ప్రశంసలు**

నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలను అధ్యయనం చేయాలని, సీఎం చంద్రబాబు రూపొందించిన ప్రణాళిక ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.



శనివారం విశాఖ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

# విశాఖ ఎల్టిటి ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

## డాగ్,బాంబు స్క్వాడ్, సివిల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీస్ బృందాల తనిఖీలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖ ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ లో బాంబు పెట్టినట్లుగా కాల్ రావడం తీవ్ర కలకలం నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చివరకు ఎలాంటి బాంబు ఆనవాళ్లు లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ముంబై నుంచి విశాఖ వచ్చే ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు ఉన్నట్లు ఆగంతకుడి నుంచి ఫోన్ కాల్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎల్టీటీ చివరి స్టాప్ విశాఖ రైల్వేస్టేషన్ కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రైలు మొత్తాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్2 బోగీలో అనుమానిత బ్యాగ్‌ను గుర్తించారు. ఆ బ్యాగ్‌ను కూడా సెర్చ్ చేయగా బట్టలు మాత్రమే కనిపించాయి. దీంతో ఎలాంటి బాంబు లేదని అధికారులు నిర్ధారించారు. ఈ ఆపరేషన్‌లో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, సివిల్ పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ బృందాలు కలిసి ట్రైన్‌ను మొత్తాన్ని పరిశీలించారు. ప్రయాణికుల బ్యాగులను కూడా తనిఖీ చేశారు. చివరకు బాంబు లేదని నిర్ధారణకు వచ్చారు. చాలా రష్‌గా ఉన్న ట్రెయిన్‌లో ఇలాంటి కాల్ రావడంతో భయాందోళనకు గురయ్యారు. అయితే బ్యాగును మరిచిపోయిన వ్యక్తి యూపీకి చెందిన శ్రీరామ్‌గా గుర్తించారు. అలాగే ఫోన్ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై పోలీసులు దృష్టిసారించారు.

# వల్లభనేని మళ్లీ జైలుకు

>>జైలుకు తరలించారు. నాకు తెలీదు, సంబంధం లేదు కస్టడీలో పోలీసులు ఏ ప్రశ్న అడిగినా వంశీ నుంచి వచ్చిన సమాధానాలు ఇవేనని తెలిసింది. ఇళ్ల పట్టాలు ఎక్కడ తయారుచేశారు? వాటిని ఎక్కడ ముద్రించారు? రెవెన్యూ అధికారి సంతకంతో కూడిన స్టాంపును ఎలా తయారుచేశారు? మీ పర్యవేక్షణలోనే ఇవన్నీ జరిగాయా? ఎవరెవరికి పట్టాలు ఇవ్వాలనేది మీరే సూచించారా? ఇలా పోలీసులు పలు రకాలుగా ప్రశ్నలు సంధించినా, ఇంతకుమించి పెద్దగా బదులు రాలేదని సమాచారం.

**నాలుగున్నరగంటలు, 20 ప్రశ్నలు :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో 2019 ఎన్నికల సమయంలో వివిధ గ్రామాల్లో నకిలీ ఇళ్ల పట్టాలు పంచారని నమోదైన కేసులో పోలీసులు వంశీని రెండు రోజుల కస్టడీకి తీసుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం విజయవాడలోని జిల్లా జైలు నుంచి హనుమాన్ జంక్షన్ పోలీసులు తీసుకుని కంకిపాడు తీసుకొచ్చారు. వైద్యపరీక్షలు నిర్వహించి కంకిపాడు స్టేషన్‌కు తరలించారు. అక్కడ గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్ పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ సీఐ సత్యనారాయణలు విచారించారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు 20 ప్రశ్నలు వేశారు. న్యాయవాదులు దేవిసత్యశ్రీ, తానికొండ చిరంజీవి సమక్షంలో ప్రశ్నించారు. శనివారం కూడా విచారణ నిర్వహించాల్సి ఉండటంతో వంశీని కంకిపాడు స్టేషన్‌లోనే ఉంచారు. శ్వాససంబంధ సమస్య ఉండడంతో సీపాప్ పరికరాన్ని వినియోగించేందుకు వంశీకి నూజివీడు కోర్టు అనుమతినిచ్చింది.

# పోలవరం-బనకచర్లపై ఎపికి కేంద్రం మద్దతు!

>> పేర్కొన్నారు. పోలవరం జలాశయం నుంచి ప్రకాశం బ్యారేజీకి నీటిని తరలించడం అక్కడి నుంచి బొల్లాపల్లి జలాశయానికి చేర్చడం, ఆ తర్వాత బనకచర్ల కాంప్లెక్సుకు నీటిని మళ్లించడం ఇందులో ప్రధాన భాగాలు. సెగ్మెంట్ 1 పోలవరం –ప్రకాశం బ్యారేజి, ప్రస్తుత అంచనా వ్యయం రూ.13800 కోట్లు, సేకరించాల్సిన భూమి 1401 ఎకరాలు, పోలవరం జలాశయం నుంచి 23 వేల క్యూసెక్కుల నీళ్లు తరలిస్తారు. కుడికాలువ ద్వారా 5000 క్యూసెక్కులు, వరద కాలువ నుంచి 18 వేల క్యూసెక్కులు తరలిస్తారు. ఈ దశలో లిఫ్టులు అవసరంలేదు. తాడిపూడి ఎత్తిపోతల కాలువను విస్తరించి వరద కాలువగా మారుస్తారు. మొత్తం 175.40కి.మీ మేర ఉండే కాలువలు ప్రస్తుత పవిత్ర సంగత ప్రాంతానికి 4 కి.మీ దిగువ ప్రకాశం బ్యారేజీవద్ద కలుస్తాయి. సెగ్మెంట్–3 ప్రకాశం బ్యారేజి–బొల్లాపల్లి జలాశయం, అంచనావ్యయం రూ.35750 కోట్లు, భూమి 13700 ఎకరాల అటవీ, 29500 ఎకరాల ఇతర భూమి అవసరం. ప్రకాశం బ్యారేజీ వద్ద వైకుంఠపురం నుంచి నీటిని రెండో దశలో ఎత్తిపోస్తారు. 6దశల్లో నీటిని ఎత్తిపోయాల్సి ఉంటుంది. మొత్తం 84.17కి.మీ కాలువ ప్రవహిస్తుంది. 11.575 కి.మీ పైపులైనుఉంటుంది. బొల్లాపల్లి వద్ద జలాశయం తవ్వి అక్కడ 173 టీఎంసీల నీటిని నిల్వ చేస్తారు. డెడ్‌స్టోరేజి 21టీఎంసీలుగా ఉంటుంది. ఈ భాగంలో 18 ఆవాసాలు ముంపులో చిక్కుకుంటాయి. 4800 కుటుంబాలను తరలించాల్సి ఉంటుంది. సెగ్మెంట్ 3 బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల కాంప్లెక్సు, అంచనా వ్యయం రూ.32350 కోట్లు ఈ దశలో బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల కాంప్లెక్సుకు నీళ్లు తీసుకెళ్తారు. 113.33 కి.మీ కాలువ మొత్తం 26.10 కి.మీ పొడవున సొరంగాలు తవ్వాల్సి ఉంది. నల్లమలలో ఈ సొరంగాలు తవ్వుతున్నా ప్రధాన టన్నెల్ ప్రారంభం చివరి ప్రాంతాలు అటవీ ప్రాంతంలోకి రావు. పులుల అభయారణ్యానికి బయటే ఉంటాయి.

# సంపూర్ణ సహకారం

>> కొందరు కనీస ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. అమరావతివల్ల జగన్‌కు వచ్చిన నష్టమేంటి? రాజధాని కోసం రైతులు భూమి ఇస్తే ఆయనకెందుకు అసూయ? హైదరాబాద్ వంటి రాజధాని ఆంధ్రప్రదేశ్‌కు అవసరం లేదా? తెలంగాణ ఆదాయంలో 75% హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇవన్నీ మరిచిపోయి మూర ్ఖంగా మాట్లాడే వ్యక్తులకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. రాజధానికి భూములు త్యాగం చేసేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోరని భరోసా ఇచ్చాం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో శాంతిభద్రతలు, నేర నివారణలో టెక్నాలజీ వినియోగం, కొత్త నేర న్యాయ చట్టాలపై సమీక్ష జరిగిందని చంద్రబాబు వివరించారు. ఇప్పటి వరకు 24 రాష్ట్రాలపై ఆయన సమీక్షించారని, అందులో భాగంగానే ఏపీలోని పరిస్థితులపై చర్చించారని తెలిపారు. రాయలసీమ లోని ప్రముఖ సేవా సంస్థ ఆర్‌డీటీకి విదేశీ నిధులు ఆగిపోయిన విషయం గురించి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. పేదలకు విశేష సేవలందిస్తున్న ఆ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ లేఖ అందించానని, దాన్ని పరిశీలిస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళిక వివరించామన్నారు. ఇందుకు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారన్నారు. రాష్ట్రాభివృద్ధి సహకరిస్తామని వాగ్దానం చేసారన్నారు.

# రెండు రోజుల్లో రాష్ట్రానికి రుతుపవనాలు..

>> నాడ, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు, అలాగే అనకాపల్లి, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉద్యాన పంటల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. శుక్రవారం శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 27 నాటికి అల్పపీడనం ఏర్పడనుంది. తర్వాత రెండు రోజుల్లో ఇది మరింత బలపడే అవకాశముందని ఐఎండి తెలిపింది. బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 30 నుంచి 32 డిగ్రీల మధ్యలో నమోదవుతుండటంతో వాయుగుండంగా బలపడవచ్చని అమెరికాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్రిడిక్షన్‌కు చెందిన మోడల్ సూచిస్తోంది. ఈ ప్రభావంతో ఈ నెల 27న పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండి పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో .. ఈనెల 27 వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది.

**కోస్తాంధ్రలో, రాయలసీమలో వర్షాలు..** జూన్ 5 వరకు కోస్తాంధ్రతోపాటు రాయలసీమలోనూ విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు, అలాగే అనకాపల్లి, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చునని వాతావరణశాఖ ముందుగానే వెల్లడించింది. వర్షాలు బాగానే కురిసాయి. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉద్యాన పంటల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు.

# చివరాకు దాకా కొంటాం

>> అయిందని, ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయాల్సిన స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ ఎప్పుడు లేని విధంగా దీనిపై ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు. అవసరమైతే ప్రభుత్వమే డబ్బులు వెచ్చించి రైతులను ఆదుకోవాలనే భావనలో ముఖ్యమంత్రి ఉన్నారని చెప్పారు. అందుకే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఇటు ప్రభుత్వం రైతులు అటు వ్యాపారులు అందరం కూర్చుని ముఖాముఖిగా చర్చిస్తే సమస్యను పరిష్కరించవచ్చనే భావనలో తమ ప్రభుత్వం ఉందని అందుకే ఈ సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. పంటల మార్పిడికి రైతులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం జరిగిన మీటింగ్ చాలా ప్రాధాన్యత కలదన్నారు. కాబట్టి దీనిపై వ్యాపారస్తులు సీరియస్‌గా దృష్టి పెట్టి రేపటి నుండి కొనుగోలు మొదలు పెట్టాలన్నారు. లేదంటే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మీటింగ్ ఉంటుందని అదే జరిగితే చాలా సీరియస్‌గా ఉంటుందని మంత్రి అచ్చెన్న వివరించారు. కాబట్టి కంపెనీలు పరిస్థితి అంత వరకు తెచ్చు కోకుండా కంపెనీలు కొనుగోలు చేసేలా వ్యవహారించాలని కోరుతున్నానని చెప్పారు. నేను రైతులకు మాట ఇస్తున్న మొదటి గ్రేడ్‌కు క్వింటాకు రూ.12వేలు గిట్టుబాటు ధరలు లభించేలా ప్రతి రైతు పండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. రైతులు ఎవ్వరు కూడా ఆవేదనలో ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం అన్నారు. మీరు రైతులను ఆదుకుంటే ప్రభుత్వం నుండి మీకు ఏ విధంగా సహాయం అందించాలో అందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అవసరమైతే ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి రైతులను పరిశ్రమలు ఆదుకుంటామన్నారు. రైతుల వద్ద నిల్వ ఉంటే దెబ్బతినే అవకాశం ఉందని మీరే కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయాలన్నారు. లోగ్రేడ్ పొగాకు కొనుగోలు చేయకుండా గతంలో ఇచ్చిన ధరలు కల్పించకుండా బయర్స్ కంపెనీలు మమ్మల్ని దారుణంగా నష్టం వచ్చేలా చేసి మోసం చేశారంటూమంత్రుల వద్దముఖాముఖిలో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఒక్క పర్చూరు నియోజకవర్గంలోనే వెయ్యికోట్ల రూపాయల విలువ చేసే పొగాకు నిల్వలు ఉండిపోయాయంటూ మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు. రెండురూపాయలు వడ్డీ లెక్కన అప్పులు తెచ్చి 36 లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పొగాకు పంటను సాగు చేశామన్నారు. కాని నేడు అసలు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మీరు పండించిన వైట్ బ్లాక్ బర్లీ పొంగాకునంత మేమే కొంటామని ఇతర కంపెనీలకు ఇవ్వవద్దంటూ తమతో ఒప్పందం కుదుర్చుకున్న ఐటీసీ కంపెనీలు ఇప్పుడు గిట్టుబాటు ధరలు కల్పించకుండా చేతులెత్తేసి తమని నిట్టనిలువునా ముంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క సారి తమను ప్రభుత్వం ఆదుకుంటే ఇక రాబోయే కాలంలో తాము పొగాకు పంటలు వేయమని ఈ మాయదారి కంపెనీలను తాము నమ్మమంటూ మంత్రుల ఎదుట రైతులు వాపోయారు.

# ఇదేనా మర్యాద! లేదా కృతజ్ఞత?

>> తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నిక లకు ముందు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధరపెంచమని కోరడం ఎందుకు? అం దరూ కలసివచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా తెలిపారు. అధునాతన సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నారు. పరిశ్రమ హోదా కల్పించడంతోనే సరిపుచ్చకుండా యువతలోను, ఇప్పటికే చిత్ర రంగంలో ఉన్నవారికీ ఎప్పటికప్పుడు నైపుణ్యాల అభివృద్ధి కోసం అవసరమైన శిబిరాలు, సెమినార్లు, సింపోజియమ్స్ లాంటివి ఆంధ్ర ప్రదేశ్ లో విరివిగా నిర్వహిస్తారు. సినిమా రంగంలో స్టూడియో నుంచి సినిమా హాల్ వరకూ ఉండే విభాగాలలో గుత్తాధిపత్యం కంటే ఎక్కువ మందికి అవకాశాలు కల్పిస్తేనే పెట్టుబడులు పెరిగి పరిశ్రమగా వృద్ధి చెందుతుంది. ఈ దిశగానే పవన్ కల్యాణ్ ఆలోచన చేశారు. కాంప్రహెన్సివ్ ఫిల్మ్ డెవలప్మెంట్ పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి బాటలు వేస్తున్నారని డి.సీఎంవో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి

>> చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బెజవాడలో బాంబు బెదరింపులు

>> తీస్తున్నారు. విజయవాడ బీసెంట్ రోడ్డులో బాంబులు పెట్టామని, మరికాసేపట్లో అవి పేలే అవకాశం ఉందని చెప్పి ఫోన్ కట్ చేశాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. మొత్తం నాలుగు బృందాలుగా ఏర్పడి బందర్ రోడ్డు నుంచి ఏలూరు రోడ్డు వరకు కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. బీసెంట్ రోడ్డులు షాపులతో పాటు, తోపుడ బండ్లు కూడా ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతీ బండిని బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేసింది. అయితే బాంబు ఉన్నట్టు ఎటువంటి ఆనవాళ్లు కనిపించడం లేదని పోలీసులు చెబుతున్నారు. బీసెంట్ రోడ్డులో బాంబు లేదని ఊరిపీల్చుకున్న పోలీసులకు మరో బాంబు బెదిరింపు కాల్ ఉలిక్కిపడేలా చేసింది. విజయవాడ రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టామంటూ ఓ ఆగంతకుడు కంట్రోల్ రూమ్‌కు కాల్ చేశాడు. హిందీలో మాట్లాడటంతో అప్రమత్తమైన జీఆర్పీ, సీఎస్‌డబ్ల్యూ, బాంబు స్క్వాడ్ బృందాలు రైల్వే స్టేషన్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర లాతూర్ నుంచి కాల్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. బాంబు పెట్టినట్లు చెప్పిన సదరు ఆగంతకుడు ఆ తరువాత ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపు కాల్ నేపథ్యంలో స్టేషన్‌లో ప్రయాణికులను, ప్లాట్ ఫామ్‌లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

## కారు-లారీ ఢీ: నలుగురు మృతి

>> నుంచి బయటపడ్డారు. బద్వేలులో జరుగుతున్న జాతర కార్యక్రమానిని బంధువులంతా శనివారం ఉదయం బెంగుళూరు నుంచి బద్వేలుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే గువ్వలచెరువు మూడవ మలుపు వద్దకు రాగానే అధిక లోడుతో ఉన్న లారీ వేగంగా వచ్చి కారును ఢీకొన్న వెంటనే లారీ కారుపై వాలిపోయింది. కారునుజ్జునుజ్జు కావడంతో అందులో ఉన్న ఏడుగురు తీవ్రంగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి నలుగురు వ్యక్తులు చనిపోయినట్లు నిర్ధారణ కాగా మిగిలిన వారిని బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. దాదాపు రెండు గంటల పాటు శ్రమించి కారులో ఉన్న మృతదేహాలను తీయగా కొంతమంది కొన ఊపిరితో ఉండడంతో వారిని రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిలు సంఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం రిమ్స్‌కు చేరుకుని మృతుల బంధువులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటన విషాదకరమని, విచారణ చేయిస్తామని మంత్రులు అన్నారు.

# థియేటర్ల బంద్ లేదు..

## ప్రచారాన్ని ప్రేక్షకులు నమ్మొద్దు

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,టీజీ రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ కానున్నాయన్న ప్రచారాన్ని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఖండించింది. ప్రస్తుతానికి అటువంటి ఉద్దేశమేది లేదని తెల్చిచెప్పింది థియేటర్ల బంద్ ఏమీ ఉండదని, యథావిధిగానే షోలు కొనసాగుతాయని తాజాగా స్పష్టం చేసింది. థియేటర్లకు కూడా పర్సెంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ నేపథ్యంలో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో నిర్మాతలు శనివారం ఉదయం ఫిల్మ్ చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అగ్ర నిర్మాతలు దిల్ రాజు, నాగవంశీ, మైత్రి రవి, సుధాకర్ రెడ్డి, సురేశ్ బాబు, బెల్లంకొండ సురేష్, ఏఎం రత్నం, రాధా మోహన్, స్రవంతి రవికిషోర్, బాపినీడు తదితరులు హాజరయ్యారు.

## గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు ప్రమాదం విచారకరం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులో జరిగిన ప్రమాదం విచారకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కారును లారీ ఢీకొన్న ఘటనలో బద్వేలు మండలం, చింతపూతాయపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, శిరీష, హర్షిణి, హృతికేష్ రెడ్డి మృత్యువాత పడటం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో 8,10 ఏళ్ల చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపిన సీఎం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఢిల్లీలో ఉన్న సీఎం ప్రమాద ఘటన వివరాలను కార్యాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## పిఎస్ఆర్ ఆంజనేయులు ఫామ్‌హౌస్‌లో సిఐడి సోదాలు

**విజయవాడ, మే 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో అరెస్టయిన నిఘా విభాగం మాజీ అధిపతి సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుడు నివాసంలో సీఐడీ అధికారులు శుక్రవారం సుదీర్ఘంగా సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ శివారుల్లోని మొయినాబాద్ మండలం అమ్డాపూర్‌లోని పీఎస్ఆర్ ఫామ్‌హౌస్‌లో తనిఖీలు చేశారు. ఉదయం 10 నుంచి రాత్రి వరకూ సోదాలు కొనసాగించారు. ఈ కేసులో కీలక ఆధారాలైన పలు ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పీఎస్ఆర్ మాయం చేశారని అనుమానిస్తున్న సీఐడీ అదికారులు వాటి కోసంఈ సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కొన్ని పత్రాలు లభ్యమైనట్లు సమాచారం. ఆంజనేయులను ఈ ఫామ్‌హౌస్‌లోనే గతనెల 22న సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. అప్పట్లో కొన్ని ఎలక్ట్రానిక్ ఉపకరణాలను స్వాధీనం చేసుకోలేదు. విచారణలో భాగంగా వాటి గురించి ప్రశ్నించినా పీఎస్ఆర్ సరైన సమాధానలు చెప్పలేదు. ఈ నేపథ్యంలోనే తనిఖీలు జరిగాయి.

## వారం - వర్జ్యం

తేది : 25-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి మ.3.49
అశ్వని ఉ.11.11
వర్జ్యం రా.7.40-9.05
దు.సా.4.47-5.39
శుభసమయం :ఉ.8.15-8.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**వృషభం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** చేపట్టిన కార్యక్రమాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** కుటుంబంలో ఏర్పడిన సమస్యలు కొంతవరకు తీరుతాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. ధనవ్యయం.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. చర్చల్లో పురోగతి సాధిస్తారు. శ్రమ పెరుగుతుంది.

**తుల :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. గృహయోగం. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఖర్చులు.

**మకరం:** ఋణదాతల వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. ప్రయాణాలు.

**కుంభం:** ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మీనం:** ఆదాయం తగ్గుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సోదరుల నుండి సాయం అందుతుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడిలో వాట్సాప్ గవర్నెన్స్!

## - మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు

## కృతిమ మేధ విధానాన్ని త్వరితగతిన అందించేందుకు చర్యలు

## - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీవారి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత పారదర్శకంగా, సులభతరంగా సేవలందిచేందుకు కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్)విధానాన్ని త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఎఫ్ఎంఎస్ మానిటరింగ్, టిటిడిలో 14సేవలను వాట్సాప్‌గవర్నెన్స్.గూగుల్‌తో ఒప్పందం,ఆధార్‌నమోదు,కియోస్క్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కియోస్క్‌లద్వారా 4కోట్ల రూపాయలు అదనంగా విరాళాలు వచ్చాయన్నారు. భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు వాట్సాప్‌ఫీడ్‌బ్యాక్ విధానం అందుబాటులోకి తెచ్చామన్నారు. దీనిద్వారా పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఏర్పడిందని ఇఒ వెల్లడించారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, విఎస్ఒలు వింగ్ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధులకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇఒ శ్యామలరావు వివరించారు. వివిధ రంగాల నిపుణులతో శ్రీవారిసేవకు వినియోగించుకునేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ఆర్ఐలు కూడా శ్రీవారిసేవచేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గోమాతలకు సేవచేసేందుకు "గోసేవ"ను అమలుచేస్తామన్నారు. గ్రూప్‌లీడర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి 50శాతంమంది పాత సేవకులు, 50శాతంమంది కొత్తసేవకులు శ్రీవారిసేవలో పాల్గొనే అవకాశం కల్పించడంతోబాటు వారికి దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేసేలా ప్రణాళికలు రూపొందించనున్నామన్నారు. తిరుమలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధిచేయడానికి టిటిడి పట్టణప్రణాళిక విభాగాన్ని ఏర్పాటుచేసుకున్నామన్నారు. 10కొత్త పోస్టుల భర్తీకి ప్రభుత్వం కూడా ఆమోదిం తెలిపిందని, దేశవ్యాప్తంగా ఉన్న ఆర్కిటెక్చర్ కన్సల్టెన్సీల ద్వారా టిటిడిలో అన్ని ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలురూపొందిస్తున్నామన్నారు. పలు ఆలయాల అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ తయారుచేశామన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు వివిధ రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆదాయంతో సంబంధం లేకుండా నిర్వాహకుల సామర్థ్యాన్ని బట్టి పేరొందిన సంస్థలకు హోటళ్ళు కేటాయించడానికి త్వరలోనే టెండర్లను పిలుస్తామన్నారు.

# మహానాడుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## పోలీస్ అధికారులకు డిజిపి దిశానిర్దేశం

**కడప ,మే 24, ప్రభాతవార్త బ్యూరో :** ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న మహానాడు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డీ.జీ.పీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీ.జీ.పీ హరీష్ కుమార్ గుప్తా పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహానాడుకు పలువురు వి.వి.ఐ.పి లు, వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా మళ్లించాలని ఆదేశించారు. పకడ్బందీగా రూట్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డి.జి (లా అండ్ ఆర్డర్)ఎన్.మధుసూదన్ రెడ్డి, కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్, అనంతపురము రేంజ్ డి.ఐ.జి డా.షెముషి బాజ్ పేయి, కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ , కర్నూలు జిల్లా ఎస్.పి విక్రాంత్ పాటిల్, అన్నమయ్య జిల్లా ఎస్.పివి.విద్యాసాగర్ నాయుడు, నంద్యాల జిల్లా ఎస్.పిఅధిరాజ్ సింగ్ రా ణా, అనంతపురం జిల్లా ఎస్.పి పి.జగదీశ్, గుంతకల్ రైల్వే ఎస్.పిరాహుల్ మీనా, అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, జిల్లా, ఇతర జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి - రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి ఓ దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. బెంగుళూరుకు చెందిన అలెన్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ ఉపాధ్యక్షుడు మహేశ్‌యాదవ్ ఈ విరాళాన్ని శనివారం ఉదయం అన్నమయ్య భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.ఈ సందర్భంగా దాతను ఆయన అభినందించారు.

## 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు !

### -మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్)రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు ,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంటోంది.

## భక్తజనసంద్రంగా తిరుమల సర్వదర్శనానికి 25గంటలుపైనే



**తిరుమల,మే 24 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం... వారాంతం, వరుస సెలవులతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శనివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 25గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జులై 15వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. శనివారం సాయంత్రానికి 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శుక్రవారం రాత్రివరకు 74,374మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.క్యూలైన్లలో సకల సదుపాయాలు భక్తులకు అందిస్తున్నారు.

# గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

## నల్లమల అడవుల్లో ప్రారంభం - విదేశీ పరిజ్ఞానంతో రెండు సొరంగాల నిర్మాణం

## - దిగువమెట్ట-దొరబావి వంతెన మధ్య రెండు సొరంగ మార్గాలు - భూ సామర్థ్యం, పటిష్టతల నిర్ధారణకై ప్రత్యేక నిపుణుల బృందం పర్యవేక్షణ



అడవుల్లో జరుగుతున్న గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం సొరంగాల పనులు

**గుంతకల్లు రైల్వే,మే 24,ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేలో గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనులు తది దశకు చేరుకున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం నాటి ఆంగ్లేయులు తమ వాణిజ్య వర్తక,వ్యాపారాల నిమిత్తం బందరు-బెడవాడ- గుంటూరు-గుంతకల్లు-హుబ్లీ-మార్మగోవా మధ్య మీటర్ గేజ్ రైలు మారా గ్గాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్యం అనంతరం దక్షిణాది నుంచి తొలిసారిగా 1991లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పాములపర్తి వెంకట నరసింహారావు రైల్వేలో దేశమంతటా ఒకే గేజ్ విధానం ఉండాలనే ఉద్దేశ్యంతో 1992 ఏప్రిల్ 2న గౌహతిలో యూనిగేజ్ ప్రాజెక్టును ప్రారంభించారు. నాటి నుండి బ్రాడ్ గేజ్ రైలు మార్గం దేశవ్యాప్తంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగా గుంటూరు- గుంతకల్లు మధ్య 1997జూలై 5న శనివారం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అప్పటి రైల్వే శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌లు నంద్యాలలో జరిగిన కార్యక్ర మంలో ఈ ప్రాజెక్టును ప్రారం భించారు. :- దాదాపుగా మూడు దశాబ్దాలుగా గుంటూరు-గుంతకల్లు మధ్య సింగల్ లైన్‌లో రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. అయితే రానున్న భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నల్లపాడు- గుంటూరు- గుంతకల్లు(గుత్తి-పెండేకల్లు సహా)426కి.మీల డబ్లింగ్, విద్యుత్ రైళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ మార్గాన్ని 2016-17ఆర్థిక సంవత్సరంలోరూ. 3,631కోట్ల అంచనా వ్యయంతో డబ్లింగ్(ఇంజనీరింగ్) రైలు మార్గాన్ని, 2018-19ఆర్థిక సంవత్సరంలో రూ.207,48,41 కోట్ల అంచనా వ్యయంతో విద్యుదీకరించేందుకు రైల్వే బోర్డు ఈ ప్రాజెక్టులను మంజూరు చేసింది. దీంతో ఈమార్గంలో ప్రాజెక్టు పనుల సౌలభ్యం కోసం నాలుగు రీచ్‌లుగా విభజించి ఈ మార్గంలో 2018 జనవరిలో డబ్లింగ్ రైలు మార్గం పనులను దక్షిణ మధ్య రైల్వే చేపట్టింది. గుంటూరు,గుంతకల్లు రైల్వే డివిజన్‌లలో ఇప్పటివరకు 347కి.మీల మేర పనులు పూర్తి చేసినట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. దిగువమెట్ట-గాజులపల్లి మధ్య 27కి.మీలు,గాజులపల్లి-నంద్యాల మధ్య 16కి.మీలు, నంద్యాల-పాణ్యంల మధ్య 14కి.మీల పనులు దాదాపుగా ముగింపు దశలో ఉన్నాయి. గాజులపల్లి-నంద్యాల మధ్య జరుగుతున్న 16కి.మీల పనులను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసి మిగిలిన పనులను ఆగస్టులో పూర్తి చేసి సెప్టెంబరులో ప్రారంభించనున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. నల్లమల అడవులు..టైగర్ ఫారెస్ట్‌లలో :- ఈ ప్రాజెక్టులోనే అత్యంత కీలకమైంది నల్లమల అటవీ ప్రాంతం. ఈ ప్రాంతంలో జరుగుతున్న రెండో రైలు మార్గం ప్రాజెక్టు పనులు, రైలు మార్గం నల్లమల అటవీ ప్రాంతంలో 28కి.మీల మేర కలిగి ఉంటుంది. దిగువమెట్ట-గాజులపల్లి మధ్య రెండు సొరంగ రైలు మార్గాలు నిర్మించాల్సి ఉంటుంది. ఇందులో చలమ వద్ద 0.34కి.మీల సొరంగం ఒకటి కాగా, మరొకటి బొగడ సమీపంలో దొరబావి వంతెన వరకు 1.6కి.మీల సొరంగం మరొకటి. వీటి నిర్మాణం కోసం ఇప్పటికే అటవీ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దిగువమెట్ట-నంద్యాల మధ్య జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గంలో 142వంతెనలు నిర్మిస్తున్నారు.

## బాలుడి మృతిపై రైల్వేలో కొనసాగుతున్న విచారణ

**గుంతకల్లు రైల్వే,మే 24,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడు మృతిచెందిన సంఘటనకు సంబంధించి నిజనిర్ధారణ కమిటీ విచారణ కొనసాగుతుంది. కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు,శ్రావణి దంపతులు,కుటుంబ సభ్యులు తీర్థయాత్రలో భాగంగా రామేశ్వరంకు వెళ్లే నిమిత్తం శుక్రవారం ఉదయం గుంతకల్లు నుంచి(అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419ఎక్‌ప్రెస్‌లో) గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం నెంబర్6-7మధ్య ఉన్న వెయిటింగ్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శుక్రవారం తెల్లవారుజామున 4-30గంటల ప్రాంతంలో స్టేషన్ పైకప్పు పెచ్చులు మణికంఠపై విరిగిపడడంతో తలకు బలంగా, తీవ్రమైన గాయాలయ్యాయి. బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించి కీలక విభాగాలకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీని నియమించిన విషయం వార్త పాఠకులకు విధితమే.



## అనారోగ్యంతో ఉన్న వంశీకి సరైన వైద్యం అందించండి

### - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ, మే 24, ప్రభాతవార్తప్రతినిధి:** అనారోగ్యంతో ఉన్న ఓ మాజీ ప్రజా పతినిధి వంశీకి కి సరైన వైద్యం అందించరా అని వైకాంగ్రెస్ పార్టీనేత,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ప్రశ్నించారు. దొంగకేసులు పెట్టి మా పార్టీ నాయకుల ప్రాణాలతో చెలగాటమాడతారన్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌ని వైకాంగ్రెస్ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, మాజీ మంత్రి పేర్ని నాని విజయవాడలోని ప్రభుత్వాస్పత్రిలో శనివారం పరామర్శించారు. శ్వాసకోశ సంబంధ ఇబ్బందులతో బాధపడుతున్న వంశీని కోర్టు ఆదేశాల మేరకు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి వైద్యపరీక్షలకు పోలీసులు ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. వంశీ ఆరోగ్య పరిస్థితిపై కూటమి ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వంశీని విచారణ పేరుతో ఆస్పత్రి నుంచి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సరికాదని మాజీ మంత్రి పేర్ని నాని చెప్పారు.ప్రభుత్వాస్పత్రిలో కనీస సదుపాయాలు అందుబాటులో లేకుండా చేశారని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేశారు. అచ్చెన్నాయుడును గతంలో అరెస్టు చేసిన సమయంలో తనకు ఫైల్స్ అంటూ డ్రామాలు ఆడారని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో అచ్చెన్నాయుడు చేరి ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు. ఊపిరితిత్తుల్లో వంశీకి ఇబ్బందులు ఉన్నాయని.. అయినా ఎందుకు చికిత్స అందించడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఉద్యోగులందరినీ చట్టం ముందు నిలబెడతామని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సీఐ భాస్కర్‌రావు, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్‌ని వదిలిపెట్టమని మాజీ మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. రాజ్యహింసకు, పోలీస్ వేధింపులకు కేంద్రంగా ఏపీ నిలబడుతోంది.

# వరుస వివాదాల్లో తిరుమల కొండ!

## - ఆ ముగ్గురు ఎపిఎస్‌పి పోలీసులు సస్పెన్షన్ - - నమాజ్‌చేసిన వ్యక్తికోసం సెర్చింగ్

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండ గత కొంతకాలంగా వరుసవివాదాలకు కేంద్రంగా మారింది. పవిత్రతను కాపాడాలని, ఇందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశాలిచ్చినా ఆచరణ అంతంతమాత్రంగానే మారింది. ఇందుకు ఇటీవల చోటుచేసుకున్న అనేక పరిణామాలు తార్కాణంగా నిలిచాయి. తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను, ఆలయ భద్రత, హిందువుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరస్వామి ప్రాశస్త్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సిఎం సూచన. అయితే కొండపై అందుకు భిన్నంగా కార్యకలాపాలు జరుగుతుండటంతో నిఘాభద్రత వ్యవస్థతోబాటు తిరుమల పోలీసుల పనితీరు విమర్శలకు తావిస్తోంది. శుక్రవారం రోజు తిరుమల ఆలయ భద్రతకు డిప్యూటేషన్‌పై వచ్చిన కర్నూలు ఏపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు ముగ్గురు బి.రాజశేఖర్, కె.ఓంకార్‌నాయక్, ,షేక్ సిరాజుద్దీన్ పోలీసు వాహనంలో తిరుపతికి దిగడం, పీకలదాకా మద్యం సేవించి అలిపిరి తనిఖీకేంద్రం దాటుకుని తిరుమలకు రావడం జరిగింది. అప్పటికే బెటాలియన్ పోలీసులు ముగ్గురూ మద్యంమత్తులోఉండటంతో తిరుమలలో ఆలయానికి ఎదురుగా ఉన్న డిటైప్ క్వార్టర్స్ ప్రాంతంలో సచివాలయం భవనాన్ని వాహనంతో ఢీకొన్నారు.ఈ ప్రమాదంతో ముగ్గురు కానిస్టేబుళ్ళు క్రిందపడ్డారు. అంతేగాక మత్తులో ఓ కానిస్టేబుల్ వీరంగం చేయగా మరొకరు రోడ్డుపై పడి దొర్లుకుంటూ రావడం అక్కడి భక్తులను , ట్రాఫిక్ పోలీసులను విస్మయానికి గురిచేసింది. ముగ్గురు ఏపిఎస్‌పి పోలీసుల్లో ఒకరు పరారవగా మిగిలిన ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని పరీక్షలకోసం ఆస్పత్రికి తరలించారు. మద్యంసేవించి 300 పాయింట్లుగా తేలింది. ఆలయ భద్రతలో పవిత్రంగా వ్యవహరించాల్సిన బెటాలియన్ పోలీసులు ఇలా చేయడం వెనుక భద్రత డొల్లతనం మరోసారి ప్రస్ఫుటమైంది. ఇక రెండురోజుల క్రిందట తమిళనాడుకు చెందిన భక్తులను దర్శనానికి తీసుకువచ్చిన తమిళనాడు కారు డ్రైవర్ ముస్లిం వ్యక్తి కావడంతో గురువారం మధ్యాహ్నం కల్యాణవేదిక వద్ద ఏకంగా నమాజ్ చేయడంతో పెద్ద దుమారం రేపింది. డ్రైవర్ నమాజ్‌ను కొందరు భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతోసంచలనం కలిగించింది. గురువారం ఉదయం తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు హనుమజ్జయంతిన శ్రీవారి దర్శనం కోసం ఓ కారును అద్దెకు తీసుకున్నారు. ఆ కారుడ్రైవర్ ముస్లిం కావడంతో మధ్యాహ్నం కల్యాణవేదిక పార్కింగ్‌లోనే నమాజ్ చేశారు. ఇదీ టిటిడి నిబంధనలకు విరుద్ధం.అంతేగాక ఈ రెండు ఘటనలుతిరుమలలో భద్రతను వెక్కిరించేలా తయారయ్యాయి. టిటిడి అధికారులు మాత్రం పోలీసులు కేసునమోదు చేసి విచారణ చేస్తున్నారని చెబుతున్నారు. కాగా గతంలో ఏకంగా ఓవ్యక్తి మద్యంబాటిళ్ళను తిరుమలకు తీసుకువచ్చి బాలాజీనగర్‌లో మినీమద్యం బెల్టుషాపును నడిపించడం జరిగింది.

## శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేస్తాం :టిటిడి ఇఒ శ్యామల రావు

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఇతోధిక సేవలందించేందుకు ప్రపంచంలోని నిపుణులు,ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ధార్మిక సంస్థ టిటిడిలోని వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా శ్రీవారిసేవకులు సేవలందిస్తున్నారని, వారి సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకనుగుణంగా టిటిడిలో శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే కార్యాచరణ సిద్ధం చేయాలని ఇఒ శ్యామల రావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలనా భవనం నుండి 14 దేశాలకు చెందిన వివిధ రంగాల ఎన్ఆర్ఐల నిపుణులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇఒ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులకు స్వచ్ఛందంగ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పలు రాష్ట్రాల నుంచి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి చక్కటి సేవలు అందిస్తున్నారని, త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలలో నిపుణులైన ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు.టిటిడిలో వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా శ్రీవారి సేవకులు అందిస్తున్నారని వారి సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అమెరికా తదితర దేశాలలో శ్రీనివాస కల్యాణాలు విరివిగా నిర్వహించేందుకు ఽవారు సహకరిస్తున్నారని తాజాగా శ్రీవారి సేవలో తీసుకువసునతన్న సంస్కరణల మూలంగా వైద్యం,ఐటీ,ఇంజనీరింగ్, ప్లానింగ్, వాటర్ మేనేజ్‌మెంట్,ఫుడ్ టెక్నాలజీ ,ఆర్కిటెక్చర్, టౌన్‌ప్లానింగ్ తదితర విభాగాలలో సేవలందించేందుకు ఎన్ఆర్ఐలు ముందు కొస్తున్నారని చెప్పారు. నైపుణ్యం ఆధారంగా వారి సేవలను టిటిడిలో అమలు చేసేందుకు ప్రణాళికలు తయారుచేయాలని ఆయన అధికారులను ముందుకు వచ్చారని ఈవో తెలిపార. ఈ సమావేశంలో పాల్గొన్న ఎన్ఆర్ఐలు టిటిడి శ్రీవారి సేలకుల సేవలను విశ్వవ్యాప్తం చేసేందుకు ముందుకు రావడంపై ఈ అవకాశం తమకు స్వామి వారు కల్పించిన మహద్భాగ్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్చువల్ సమావేశంలో సూర్యప్రకాశ్, శివశంకర్-జర్మనీ, సంతోష్‌పల్లె, రమేశ్ గుమ్మడవల్లి- ఐర్లాండ్, లోకనాదం, విజయకుమార్, అరుణ్ ముమ్మలనేని, శివరామ్‌రెడ్డి, విజయకుమార్, డాక్టర్ అనిల్‌కుమార్, రీతు, యూకె, శివరామ్-నెదర్లాండ్, కన్నెవిరని-ఫ్రాన్స్, పోలెండ్,ఐర్లాండ్ నుండి సంతోష్ ఉన్నారు.

# నేత్రదానట్రస్ట్ ఏర్పాటుకు త్వరలో విధివిధానాలు

## - సీనియర్ సిటిజన్లకు ఆలయానికి దగ్గరగా వసతి గదులు కేటాయించాలి:డయల్ యువర్ కార్యక్రమంలో భక్తులు

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ సిటిజన్లకు వయోభారంతో తిరుమలకు వచ్చినపుడు ఆలయానికి దగ్గరగా వసతి గదులు కేటాయించాలని, అన్నప్రసాద కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లుచేస్తే బావుంటుందని విజయవాడకు చెందిన గిరిధర్ సూచించారు. దీనిపై టిటిడి ఇఒ శ్యామలరావు స్పందిస్తూ గదుల కేటాయింపు విషయంలో సూచనను పరిశీలిస్తామని, అన్నప్రసాదభవనంలోని హాల్ 1లో ఇప్పటికే సీనియర్ సిటిజన్లకోసం ప్రత్యేక ఏర్పాట్లుచేశామన్నారు. ఒంగోలునుండి నారాయణ, ఖమ్మంనుండి గోపి మాట్లాడుతూ దేశ రక్షణకు ఒక సంవత్సరం హుండీ ఆదాయం విరాళంగా ఇవ్వండని, క్యూలైన్లలో 5-10ఏళ్లలోపు పిల్లలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయాలన్నారు. ఇందుకు ఇఒ సమాధానంగా పిల్లలకు ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. కావలినుండి రవికుమార్ మాట్లాడుతూ టిటిడి నేత్రదానట్రస్ట్ ఏర్పాటుచేస్తే మరింతమంది భక్తులకు మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా ఇప్పటికే దీనిపై అరవింద్ కంటి ఆస్పత్రిలో చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలో విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. దేశంలోని పలుప్రాంతాలనుండి భక్తులు తమతమ సూచనలు,సలహాలు దాదాపు 35మంది తెలియజేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇసత్యనారాయణ, డిప్యూటీ ఒలు లోకనాథం(ఆలయం), భాస్కర్(వసతికల్పన), రాజేంద్రకుమార్(అన్నదానం), వెంకటయ్య(కల్యాణకట్ట), రవాణ జిఎం శేషారెడ్డి, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులు, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్ దయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీనివాసమంగాపురంలోవేదాశీర్వచనం ఏకబ్రాహ్మణుడే ఇస్తున్నాడని హైదరాబాద్‌నుండి లక్ష్మీనారాయణ్ తెలిపారు. దీనిపై ఇఒ శ్యామలరావు సమాధానంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీవారిసేవను ఆఫ్‌లైన్‌లో ఇవ్వాలని కాకినాడనుండి నామాలస్వామి, కామారెడ్డినుండి శ్యామలకుమార్ కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆఫ్‌లైన్‌లో ఇవ్వడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని. ఫిర్యాదులు రావడంతో ఆన్‌లైన్‌లో ఇ స్తు న్నా మ న్నా రు. శ్రీవారిమెట్టుదారిలో నడకదారిలో వచ్చేభక్తులందరికీ టోకెన్లు ఇవ్వాలని అనంతపురంనుండి నర్సానాయుడు సూచించారు. ఇందుకు ఇఒ స్పందనగా ప్రస్తుతం రోజుకు 4వేల వరకు టోకెన్లు జారీచేస్తున్నామని, ఆ సంఖ్య పెంచితే సర్వదర్శనం భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. నర్సారావుపేటనుండి మహేశ్వరరావు మాట్లాడుతూ ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు రాత్రిపూట జారీచేయడం వద్ద ఇబ్బందులు పడుతున్నామన్నారు.



# భూభారతి సదస్సులతో రైతు సమస్యలు తీరేనా?

**అమరవాది సంపత్‌కుమార్**

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన అనంతరం సిఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ధరణిని రద్దు చేశారు. దాని స్థానంలో భూభారతి పేరుతో మరో చట్టాన్ని తీసుకువచ్చి దాన్ని అమలు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రెవెన్యూ సదస్సులను కూడా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సదస్సులకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. భూ భారతి చట్టం గురించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందుతున్నారు. అంతేకాకుండా.. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అక్కడికక్కడే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈచలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్‌డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు. ఈ సేవలు భూ వివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా భవిష్యత్తుల భూమిత్ర అనే ఒక ప్రత్యేకమైన ఆప్షన్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది ప్రస్తుతం.. భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల క్రయవిక్రయాలు పూర్తిగా భూ భారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ ఫలితాలను సమీక్షించిన అనంతరం త్వరలోనే రాష్ట్ర వ్యాపంగా దీన్ని జూన్ 2 నుంచి అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో భూ భారతి పేరుతో కొత్త పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయిత ఈ పోర్టల్




మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. టోల్‌ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా.. భూమి సమస్యల పరిష్కారంతో పాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మరింత సులభతరం చేసే లక్ష్యంతో కీలకమైన మార్పులు చేపట్టింది. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌ను పూర్తిగా మార్చేస్తూ.. కొత్తగా "భూ భారతి' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈమేరకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించగా.. ఏప్రిల్ 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నూతన పోర్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో.. భూ భారతి పోర్టల్ వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం తాజాగా ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌ను వినియోగించే సమయంలో ఎదురయ్యే సమస్యలను లేదా విచారణలను ప్రభుత్వం దృష్టికి నేరుగా తీసుకువెళ్లేందుకు వీలుగా 9140 29313999 నెంబర్‌ను ప్రారంభించింది. ఈ టోల్ ఫ్రీ ధరణి.. భూ భారతి తేడాలు ధరణి పోర్టల్‌లో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి 33 మాడ్యూళ్లు ఉండేవి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవగాహన లేకపోవటం వల్ల చాలా మంది రైతులు ఒకదానికి బదులు మరో మాడ్యూల్లో అప్లికేషన్ పెట్టుకునేవారు. అధికారులు వాటిని రిజక్ట్ చేసేవారు. దీంతో ప్రతిసారీ రూ.1,200 వెచ్చించి పదేపదే దరఖాస్తు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మాడ్యూళ్ల సంఖ్యను 6కు తగ్గించారు. భూ భారతి పోర్టల్లో దరఖాస్తు చేస్తే ఇకపై భూ యజమాని ఫోన్ నంబరుకు ఎస్ఎంఎస్‌లు వస్తాయి. రైతుల అప్లికేషన్ స్టేటస్ చూసుకునేలా ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది. ధరణి పోర్టల్లో భూదస్త్రాలు కనిపించేవి కావు. 2020కి ముందు 32 కాలమ్‌లతో పహాణీ ఉండేది. అందులో భూ యజమాని పేరు, భూ ఖాతా, సర్వే నంబరు ఇలా 32 కాలమ్‌లు ఉండేవి. ధరణిపోర్టల్ ద్వారా రైతు పేరు మాత్రమే ఉండేలా పహాణీని అమలు చేసింది. ఈ క్రమంలో భూముల వివరాల లభ్యత లేక రైతులుఇబ్బందులు పడేవారు. ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా భూ భారతిలో 11 కాలమ్‌లతో కొత్త పహాణీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో స్థాయిలో భూ సమస్య పరిష్కారం కాకపోతే ఆపైన ఆర్డీవోకు, అక్కడి నుంచికలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. కలెక్టర్ ఇచ్చే ఉత్తర్వులతో విభేదిస్తే 30 రోజుల్లో భూ పరిపాలనా ట్రెబ్యునల్‌లో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. లీగల్ ఇష్యూస్ పరిష్కారానికి ల్యాండ్ ట్రెబ్యునళ్ల సైతం ఏర్పాటు చేస్తారు. భూ పరిపాలన ట్రెబ్యునల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమిస్తుంది. భూ సమస్యల విషయాల్లో రైతులకు న్యాయసలహాలు, సూచనలు ఇచ్చేందుకు సర్కార్‌మండల స్థాయిలో వాలంటీర్లను ఏర్పాటు చేయనుంది. పేదలకు పైసా ఖర్చులేకుండా ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తారు. 2017-18లో నాటిప్రభుత్వం చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళన సందర్భంగా చిన్నచిన్న సమస్య లతో పక్కన పెట్టిన 18 లక్షలఎకరాల భూములకు స్పష్టత తీసుకురానున్నారు. హక్కుల జారీకి భూభారతి చట్టంద్వారా అవకాశం కల్పించనున్నారు. భూ భారతి చట్టంలోని 4(1) సెక్షన్‌ను అనుసరించి రాష్ట్రంలోని గ్రామాల్లో ఉన్న అన్నిరకాల భూముల హక్కుల రికార్డులను రూపొందిస్తారు. డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి భూ భాగాలను మ్యాపింగ్ చేయనున్నారు. తెల్లకాగితాలపై ఒప్పందాల ద్వారా (సాదాబైనామా) 2014, జూన్ 2కు ముందు జరిగిన కొనుగోళ్లను క్రమబద్ధీకరిం చాలని ఆర్వోఆర్2024 చట్టం సెక్షన్ 6(1) ద్వారా నిర్ణయించారు. ఆర్డీవో స్థాయిలో విచారణ నిర్వహించి క్రమబద్ధీకరణ ప్రక్రియను నిర్వహిస్తారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్గదర్శకాలే దిక్కు అయిందనే విమర్శలు వస్తున్నాయి. నాడు ధరణిలో పొందుపరిచిన అంశాలనే భూభారతిలో యథాతథంగా ఎత్తిపోసిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 33 మాడ్యూల్స్‌ను 6కు తగ్గించామంటూ గొప్పగా ప్రకటిం చిందని, ఇందులోనూ మాయ చేసి ప్రస్తుతం ఉన్న33మాడ్యూ ల్స్‌లోని వివిధ అంశాలన్నింటిని కలిపేసి ఆరు మాడ్యూల్స్‌లో పొందుపరిచిందని,. అన్నీ కలిపేసి మాడ్యూల్స్ తగ్గించామంటూ ప్రకటించేసిందనే విమర్శలు వస్తున్నాయి. ఇందులో ఒకటి రెండు మినహా సర్కారు కొత్తగా చేసిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూభారతి అమలుకు సంబంధించి మాజీరెవెన్యూ అధికారులు ధరణికి, భూ భారతికి పెద్ద తేడా లేదని కేవలం పేరు మాత్రమేమారిం దనే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. భూభారతి చట్టంపేరుతో ప్రభుత్వం రైతులపై భారంమోపుతుందనే విమర్శలు వస్తున్నా యి. మ్యుటేషన్ కోసం ఎకరాకు రూ.2,500వసూలు చేయనున్నది. కొత్త పాస్ పుస్తకం కోసం రూ.300 చెల్లించాల్సిందే. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా తెచ్చిన రికార్డు మార్పులు, ఇతర అప్పీళ్ల కోసం రూ.1,000 ఫీజు సమర్పించుకోవాల్సిందే. అమలుకు ఆలస్యమెందుకు? ●

భూభారతి అంతా సవ్యంగా ఉంటే.. పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ఎందుకు ఆసల్యం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తొలుత నాలుగు మండలాల్లో మాత్రమే అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్ 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే అప్పటి నుంచైనా పూర్తి స్థాయిలో అమలు చేస్తారా, లేదా? అనే సందేహాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. రెండు నెలల పాటు అవగాహన సదస్సులు పెట్టాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. దీంతోపాటు గత డిసెంబర్‌లో సర్కారు అసెంబ్లీలోభూభారతి చట్టంచేసింది. తాజాగా పోర్టల్‌ను ప్రారంభించడంతోపాటు మార్గదర్శకాలు విడుదల చేసింది. అంటే చట్టం చేసిన తర్వాత నాలుగు నెలలు అమలులో ఎందుకు జాప్యం చేసిందనే ప్రశ్న వినిపిస్తు న్నది. అదేవిధంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారులను(జీపీవో) నియమి స్తామని సర్కారు ప్రకటించింది. కానీ, వీరి నియామకం పూర్తికాకుండానే పైలట్ ప్రాజెక్టు ను అమలు చేస్తున్నది. అస్తవ్యస్తంగా ఉన్న ధరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు మేలు చేసేందుకు భూ వివాదాలు లేని తెలంగాణ కోసం భూభారతి చట్టాన్నిఅమలు చేస్తు న్నట్టు కాంగ్రెస్‌సర్కారు గొప్పగా ప్రకటించింది. అయితే సర్కారు పెద్దలు చెప్పే మాటలకు.. చేసే పనులకు పొంతనలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలుత నాలుగు మండలాల్లో మాత్రమే అమలు చేయాలని నిర్ణయిం చిన విషయం తెలిసిందే. జూన్ 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే అప్పటి నుంచైనా పూర్తిస్థాయిలో అమలు చేస్తారా, లేదా? అనే సందేహాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని భూభారతిలోనూ అమలు చేస్తున్నారు.

# 'సత్యా'నికి పరీక్ష!

జమ్ము కాశ్మీర్

**ఎ.వి.వి ప్రసాద్**

పదవి నుంచి, అధికారం నుంచి వైదొలగిన తర్వాత కూడా 'మిస్టర్ క్లీన్' గా మిగిలే వారు అరుదుగానే కనిపిస్తారు. ముఖ్యంగా గవర్నర్ వంటి ఉన్నత స్థాయి రాజ్యాంగ పదవిలో ఉండి వివాద రహితంగా బయటికొచ్చేవారు ఇప్పుడు మరింత అరుదుగా కనిపిస్తున్నారనే చెప్పాలి. అధికారంలో ఉన్న సమయంలో ఏదో ఒక దశలో ఆరోపణలకు గురికావడం సహజమే అయినా వాటినుంచి కడిగిన ముత్యంలా కొందరే బయటకు రాగలుగుతారు. తాజాగా అటువంటి తీవ్ర ఆరోపణలకు గురై, వాటినుంచి బయటపడలేక ఆసుపత్రిలో పడి ఊపిరందక కొట్టుమిట్టాడుతున్నవారు జమ్ముకాశ్మీర్ (జెకె) మాజీగవర్నర్ సత్యపాల్ మాలిక్. 2018 ఆగస్టు నుంచి2019 అక్టోబర్ వరకు అంటే దాదాపు 14నెలలేఆయన జెకె గవర్నర్‌గా ఉన్నా, ఆ కొద్ది సమయంలోనే ఆయన చాలా తీవ్రమైన అవినీతి ఆరోపణలకు గురికావడం పరిశీలించవలసిన అంశం. ఆ అవినీతితో ఆయనకు సంబంధం ఉన్నదా, లేదా అనేది విచారణ జరుపుతున్న ప్రత్యేక కోర్టు తేల్చవలసి ఉంది. దాదాపు మూడు సంవత్సరాలు క్షుణ్ణంగా, లోతుగా దర్యాప్తు జరిపి గత గురువారం ( 22, మే ) సిబిఐ తన చార్జిషీటును ప్రత్యేక కోర్టుకు సమర్పించింది. దానిలో ప్రధానంగా మాలిక్‌తో పాటు మరో ఆరుగురిపై సిబిఐ తీవ్రమైన దోషారోపణలే చేసింది. 'కిరు' జల విద్యుత్ కేంద్రం టెండర్ల అనుమతి సందర్భంగా కొన్ని వందల కోట్లు చేతులు మారాయనీ, ఆ వ్యవహారంతో మాలిక్‌కు ప్రత్యక్ష సంబంధం ఉన్నదనీ సిబిఐ ఆరోపణ. మూడు సంవత్సరాల పాటు విస్తృతంగా సోదాలు, విచారణలు జరిపి సిబిఐ ఈ చార్జిషీటును రూపొందించింది గనుక దానిలో వాస్తవాలే ఉండవచ్చని చాలామంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ చార్జిషీటులో చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమనీ, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదనీ మాలిక్ అంటున్నారు. ఈ రెండు కోణాల్లో ఏది నిజమన్నది కోర్టు విచారణతర్వాత గానీ చెప్పలేం. అయితే పరిశీలించవలసినఅంశాలు కొన్ని ఉన్నాయి. మాలిక్‌కు ఇప్పుడు 78 యేళ్లు. 2019 అక్టోబర్‌లో జెకె గవర్నర్‌గా పదవీ విరమణ తర్వాత మరో రెండు రాష్ట్రాలకు కూడా ఆయన గవర్నర్ అయ్యారు. దానికి ముందు ఆయనకు సుదీర్ఘ రాజకీయ జీవితమే ఉంది. 1974 నుంచి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లకు ఎన్నికవడమే గాక మొత్తం ఐదుసార్లు గవర్నర్‌గాకూడా ఉన్నారు. బీహార్, ఒడిశా, జెకె, గోవా మేఘాలయకు గవర్నర్‌గా చేసినా అన్నీ స్వల్ప కాలమే. యేడాది, రెండేళ్లకు మించి గవర్నర్ పదవిలో ఆయన కొనసాగినట్లు లేదు. ఆయా రాష్ట్రాలకు


సత్యపాల్ మాలిక్

ఆయన గవర్నర్‌గా ఉన్నప్పుడు కొన్ని వివాదాలలో చిక్కుకున్నా, అవినీతి ఆరోపణలైతే లేవు. కానీ జెకె గవర్నరుగా బయటకు వచ్చిన తర్వాతే కిరు ప్రాజెక్టు కుంభకోణం గురించి వెలుగులోకి రావడం, దానిపై సిబిఐ దర్యాప్తు జరపడం మొదలైంది. నిజానికి దానికి కారణం కూడా ఒకరకంగా ఆయనే అని చెప్పాలి. కిరు జలవిద్యుత్ ప్రాజెక్టుకుసంబంధించిన రెండు ఫైల్స్ అనుమతికోసం తనవద్దకు వచ్చాయనీ, ఆ ప్రాజెక్ట్ కు చెందిన ఓ ముఖ్య వ్యక్తి తనకు రూ.300కోట్ల లంచం ఆఫర్ చేశారనీ, తాను తిరస్కరించినా చివరకు ఆ ప్రైవేటు కంపెనీకే ప్రాజెక్టు దక్కిందనీ తన సత్యసంధతను నిరూపించుకోడానికో ఏమో! ఆయన ఓ ప్రకటన చేశారు. దానితో 2022 ఏప్రిల్‌లో సిబిఐ దర్యాప్తు మొదలై పలువురు కీలకవ్యక్తులు కొన్ని కంపెనీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆతర్వాత విస్తృతంగా జరిపిన దర్యాప్తులో మాలిక్ నివాసం, బంధువుల నివా సాల్లో కూడా సిబిఐ సోదాలు జరిపింది. అప్పటి చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ నవీన్ కుమార్ చౌదరి, ఎంఎస్ బాబు, ఎంకె మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రాతో పాటు కొందరు అధికారులు, నిర్మాణ సంస్థ పటేల్ ఇంజినీరింగ్ పై కూడా కేసు నమోదు చేసింది. తర్వాత అనేక కోణాల నుంచి దర్యాప్తు కొనసాగింది. 2022 అక్టోబర్‌లో మేఘాలయ గవర్నర్‌గా మాలిక్‌పదవీ విరమణ చేసిన తర్వాత సిబిఐ తన దర్యాప్తును ఉధృతం చేసి 2024 ఫిబ్రవరిలో ఢిల్లీ, జెకెలోని ఆయన నివాసాలలో విస్తృతంగా సోదాలు జరిపింది. మాలిక్ సహచరులు, చీనాబ్ వ్యాలీ సంస్థ అధికారులు లక్ష్యంగా ప్రధానంగా సోదాలు జరగడంతో వారికి కీలక ఆధారాలే లభించి ఉంటాయి. గతవారం చార్జిషీటు దాఖలుచేసింది. రీటెండరింగ్ ద్వారా ప్రాజెక్టుకు తిరిగి టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకున్నా అది అమలు కాలేదనీ, చివరికి కాంట్రాక్టును పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌కు అప్పగించారనీ, ఆ క్రమంలోనే అనేక అవకతవకలు జరిగాయనీ సిబిఐ ఆరోపిస్తోంది. మొత్తం రూ.2,200 కోట్ల కుంభకోణమనీ, కిరు ప్రాజెక్టు కాంట్రాక్టును ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించడంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారిందని సిబిఐ అంటోంది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న ప్రకారం, తొలుత గల టెండర్‌ను రద్దు చేసి ఇ టెండరింగ్, రివర్స్ వేలం ద్వారా ప్రక్రియను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారనీ, చివరికి కాంట్రాక్టును పటేల్ ఇంజినీరింగ్‌కు అప్పగించారనీ, ఆక్రమంలోనే కోటానుకోట్లు చేతులు మారాయనీ దర్యాప్తులో తేలినట్లు సిబిఐపేర్కొంటోంది. ప్రస్తుతం మాలిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నీ డయాలసిస్ జరుగుతున్నదని కూడా తెలుస్తోంది. గతంలో కొందరు గవర్నర్లపై ఇలాంటి అవినీతి ఆరోపణలే వచ్చినా సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. ఐదు సార్లు గవర్నర్ పదవిలో ఉన్న మాలిక్ పై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసిందంటే దర్యాప్తు సంస్థ వద్ద తగినన్ని ఆధారాలు ఉండి ఉంటాయనే అనుకోవాలి. మాలిక్ నిజాయితీకి ఇదొక పరీక్ష వంటిదే. ఆయన వయసు రీత్యా కూడా విచారణను త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉంది. తన నిజాయితీని ఆయన నిరూపించుకోలేక పోతే గవర్నర్‌ఈ వ్యవస్థకే మచ్చ తెచ్చిన వారుగా మిగిలిపోతారు. ●

# డ్యుటెర్టీకి తప్పని పదవీచ్యుతి

ఫిలిప్పీన్స్

**గన్ని మోహన్**


ఆగ్నేయాసియా దేశంలో ఇప్పుడు కల్లోలం తీవ్ర రూపందాల్చింది. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రం వెంబడి ఉన్న ఈ ద్వీపదేశంలో వంశ పారంపర్యంగా వస్తున్న అధికారాలకు కత్తెరపడుతోంది. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నిధుల దుర్వినియోగం వంటి వాటిపై ఇప్పుడున్న ఉపాధ్యక్షురాలు మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టీ కుమార్తె సారా జిమ్మర్ మ్యాన్ డ్యుటర్టీకి పదవీగండం ముంచుకొస్తోంది. వచ్చేనెల 3వ తేదీ సారా డ్యుటెర్టీని పదవీచ్యుతి చేసేందుకు అవసరమైన రంగంసిద్ధంఅవుతోంది. వచ్చేనెలలోనే ఈ ఆగ్రహావేశాలు అధికంగా ఉన్న సారా డ్యుటెర్టీ భవిష్యత్తు తేలిపోయే తరుణం వచ్చింది. ఫిలిప్పీన్స్ ఉపాధ్యక్షురాలిగా 2021లో పదవిని స్వీకరించిన సారా తదనంతరం రక్షణ శాఖను తీసుకోవాలని ప్రాధాన్యతచూపిస్తే సంకీర్ణ కూటమిలో ఆమెకు విద్యాశాఖ దక్కింది. అయితే చట్టనిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా నిధులు వ్యయంచేసి దుబారా చేసారన్న అభియోగాలతోపాటు అవినీతి, బంధుప్రీతి వంటి అభియోగాలు ఆమెపై లెక్కకు మించి నమోదయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే డ్యూటెర్టీని 316 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో తీవ్రస్థాయి నేరాలకుగాను పదవినుంచి దింపేసారు. మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత సంకీర్ణ మిత్రుడు ఫెర్డినాండ్ మార్కోస్‌ను హత్యచేసేందుకు కుట్రచేసారని, అనూహ్యంగా అవినీతికి పాల్పడినట్లు ఆమెపై అభియోగాలున్నాయి. సెనేట్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్ ఎస్క్యూడెరో పదవీచ్యుతికి సంబంధించిన విచారణ కొత్తసెనేటర్లు వారి సీట్లలోకి వచ్చినతర్వాత విచారణను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉపక్క మధ్యంతర ఎన్నికలకు వస్తున్న తరుణంలో ఎగువసభ 24 మంది సెనేటర్లు సారా భవిష్యత్తును నిర్దేశించనున్నారు. సెనేట్ అధ్యక్షుడు ఎస్క్యూడెరో స్పీకర్ మార్టిన్ రోమ్యుల్‌డెజ్‌కు ఇప్పటికే విచారణకు సంబంధించిన వివరాలు అందచేసారు. ఎగువసభలో జూన్ రెండున ఆమెపై అభియోగాలు విచారించేందుకు సిద్ధమేనని సంసిద్ధతను కూడా తెలిపారు. ఎగువసభలో అయితే మెజార్టీ సభ్యులు ఏడు అభియోగాలున్నందున వెంటనే ఆమెను ప్రాసిక్యూట్‌చేసి పదవినుంచి దింపేయాలని కోరుతున్నారు. విచారణ అనంతరం సెనేట్ ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి పదవీచ్యుతి కోర్టును ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభిస్తుంది. ఇదే సమావేశంలో జూన్3వ తేదీ ఆమెకు సమన్లుజారీచేయాలని నిర్ణయించారు. 24మందిసభ్యులున్న సెనేట్‌లో ఉపాధ్యక్షురాలిగా ఉన్న సారాకు తొమ్మిది ఓట్లు అదనంగా అవసరం అవుతాయి. అవిలేని పక్షంలో ఆమెను తొలగించడం, ఇక ఎన్నికల్లో మరెప్పుడూ పోటీచేయకుండా నిషేధం విధించడం జరుగుతుంది. ఇప్పటికే ఆమె తండ్రి మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టీని హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్టుచేసింది. డ్రగ్ మాఫియాను అంతం చేస్తామని ప్రకటించిన ఆనాటి అధ్యక్షుడు రోడ్రిగో డ్రగ్ మాఫియా బృందాలను ఎక్కడికక్కడఅంతం చేసారు. దీనితో ఆయనపై అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్టువారంటు జారీచేసి వెంటనే అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నారు. ఇక వంశపారంపర్య రాజకీయాల్లో వచ్చిన సారా ఉపాధ్యక్షురాలి నుంచి 2028లో జరిగే అధ్యక్ష ఎన్నికలకు సంసిద్ధం అవుతున్న తరుణంలో ఆమెపై వచ్చిన ఈఅవినీతి, హత్యకు కుట్రఅభియోగాలు ఆమె భవిష్యత్తుకు ప్రతిబంధకం కానున్నాయి. 2022లో అధికారంలోకి వచ్చిన సారా మాజీ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్‌తో చేతులు కలిపి ప్రభుత్వం నడుపుతున్నారు. మార్కోస్ ఏకైక కుమారుడు బాంగ్‌బాంగ్ మార్కోస్ ప్రస్తుత అధ్యక్షుడు కావడంతో పాలన సజావుగానే సాగుతుందనుకుంటున్న తరుణంలో విచ్చలవిడి నిధుల దుర్వినియోగం, హత్యకు కుట్రలు వంటి అభియోగాలు ఈసారాను వెంటాడాయి. ఆగ్నేయాసియాలో కేవలం ద్వీప దేశంగా ఉన్న ఈ ఫిలిప్పైన్స్‌కు తైవాన్, జపాన్, పాలావు, ఇండోనేసియా, మలేసియా, వియత్నాం, చైనా వంటి దేశాలు సరిహద్దుల్లో ఉన్నాయి. ఈ దేశానికి భూసరిహద్దులంటూ ఏమీలేవు. దక్షిణ చైనాతోను, వియత్నాం తోను అత్యంత చేరువగా ఉంటుంది. అయితే ఈ దేశంలో నిరంతరం ఉత్తరకొరియా తరహాలోనే వంశపారంపర్య పాలన కొనసాగుతోంది. తండ్రి రోడ్రిగో డ్యూటెర్టీ తర్వాత అధికార వారసత్వం కొనసాగించేందుకు సారా తహతహలాడుతోంది. న్యాయవిద్యను పూర్తిచేసిన తర్వాత 2007లో రాజకీయాల్లోకి వచ్చిన సారా తొలుత ఆమె స్వస్థలం దావోకు వైస్‌మేయర్‌గా ఎన్నికయ్యారు. రోడ్రిగోకు మానస పుత్రికగా కొనసాగిన సారా 2011లోనే కోర్టు సిబ్బంది ఒకరిని మొఖంపై గుద్ది గాయపరిచి వార్తల్లోకి వచ్చారు. తనతండ్రి లాగే అత్యంత కఠినమైన మహిళ అని అప్పటి నుంచే ఆమెపై విశ్లేషణలు కొనసాగాయి. రోడ్రిగో మొదటిభార్య ఎలిజబెత్ జిమ్మర్‌మాన్ కుమార్తె అయిన సారా 1978లో జన్మించింది. అందువల్లనే ఆమె పూర్తి పేరు సారా జిమ్మర్‌మాన్ డ్యుటెర్టీగా రికార్డుల్లో ఉంటుంది. 32ఏళ్ల వయసులో మేయర్‌గా ఆమె గెలిచిన స్థానంలో అప్పటి వరకూ ఉన్న ఆమె తండ్రి రోడ్రిగో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిగా రావడంతో మేయర్ పగ్గాలుసారాకు దక్కాయి. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్న సారా దేశ ఉపాధ్యక్షురాలిగా వచ్చారు. మరో అనువంశిక పాలకుడు ఫెర్డినాండ్ మార్కోస్ సాయంతో ఆమె పాలనా పగ్గాలు చేపట్టింది. మార్కోస్ జూనియర్ అధ్యక్షుడుగాను, ఆమె ఉపాధ్యక్షురాలిగా పాలన చేపట్టిన మొత్తం సారా చేతుల్లోనే నడిచింది. అప్పటికే డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించిన రోడ్రిగో అరెస్టు అయి జైలులో ఉండటంతో ఇప్పుడు సారా భవిష్యత్తుకు రక్షణ లేకుండాపోయింది. జూన్ మొదటివారంలో ఆమెపై అభియోగాలను ధృవీకరిస్తే ఆమెకు పదవీచ్యుతి అనేది తప్పదు. అదే జరిగితే ఇక డ్యూటెర్టీ కుటుంబం రాజకీయాలకు దూరం అయి తెరవెనుక రాజకీయాలకే పరిమితం అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●


డ్యుటెర్టీ

# ఆరవతరం ఇంకెంత దూరంలో ఉంది?

**డి. జె. మోహనరావు**

ప్రపంచం ఇంకా 5జి టెక్నాలజీ గొప్పతనం, దాని విస్తరణ గురించే చర్చించుకుంటోంది. వేగవంతమైన ఇంటర్నెట్, తక్కువ జాప్యం, మెరుగైన కనెక్టివిటీ అందిస్తోన్న 5జి ఒక విప్లవం. అయినా, ప్రపంచం చూపు ఇప్పటికే తర్వాతి తరం వైపు మళ్లింది. అదే 6జి. ఈ రాబోయే మొబైల్ కమ్యూనికేషన్ టెక్నాలజీ డిజిటల్ అనుభవాలను పూర్తిగా మార్చేస్తుంది. 5జి అందించే దానికంటే చాలా ఎక్కువ సామర్థ్యం దీనికి ఉంది. భారతదేశం లాంటి వేగంగా డిజిటల్ అవుతున్న దేశానికి, 6జిలో మన స్థానం, ఆశయాలు, ముందున్న దారిని అర్థం చేసుకోవడం చాలా కీలకం. భారతదేశం 6జికి ఎంత సిద్ధంగా ఉందో అంచనా వేసే ముందు, అసలు 6జి అంటే ఏమిటో తెలుసుకోవాలి. 5జి సెకనుకు 10 గిగాబిట్ల వేగం, 1 మిల్లీసెకను జాప్యం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ 6జి సెకనుకు 1 టెరాబిట్ వేగం -అంటే 5జి గరిష్ఠవేగం కంటే వంద రెట్లు ఎక్కువ - లక్ష్యంగా పెట్టుకుంది. జాప్యం మైక్రోసెకన్లకు పడిపోతుందని అంచనా, అంటే దాదాపు నిజసమయ కమ్యూనికేషన్. 6జి కేవలం వేగం గురించేకాదు, ఇది ఒక సరికొత్తమార్పు. ఇది భౌతిక, డిజిటల్, జీవ ప్రపంచాలను లోతుగా కలిపేస్తుంది. ఎక్కడ చూసినా, దేనికైనా తెలివైన కనెక్టివిటీ దీనితో సాధ్యమవుతుంది. దీని ముఖ్య లక్షణాలు, సంభావ్య ఉపయోగాలు ఇలా ఉంటాయి. అత్యంత వేగం - ఎక్కువ డేటా అవసరమయ్యే పనులకు దాదాపు తక్షణ డేటాబదలీ, అతి తక్కువ జాప్యం - నిజసమయ ఇంటరాక్టివ్ పనులకు, దూరం నుండి శస్త్రచికిత్సలకు, స్వయంప్రతిపత్త వ్యవస్థలకు, వాస్తవిక అనుభవాలకు ఇది కీలకం. అపారమైన కనెక్టివిటీ సాంద్రత - ప్రతి చదరపు కిలోమీటరుకు అద్భుతమైన సంఖ్యలో పరికరాలను కలుపుతుంది, 'ఇంటర్నెట్ ఆఫ్ ఎవ్రీథింగ్' కి ఇది చాలా అవసరం. కృత్రిమ మేధతో కూడిన నెట్‌వర్క్ - 6జి నెట్‌వర్క్‌లు సహజంగా తెలివైనవి, ఇవి తమను తాము మెరుగుపరచుకోవడానికి, వనరులను నిర్వహించడానికి, భద్రతకు, మెషీన్ లెర్నింగ్ వాడతాయి. సెన్సింగ్, ఇమేజింగ్‌తో అనుసంధానం - నెట్‌వర్కే ఒక పెద్ద సెన్సార్‌లా పనిచేస్తుంది. పర్యావరణ పర్యవేక్షణ, ఆరోగ్య ట్రాకింగ్, స్థానం ఆధారిత సేవలకు ఇది కొత్త మార్గాలను తెరుస్తుంది. కొత్త స్పెక్ట్రమ్ బ్యాండ్‌లు - ఇంతకు ముందు కమ్యూనికేషన్ కోసం వాడని సబ్ టెరాహెర్ట్జ్ , టెరాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లను వాడతారు. విప్లవాత్మక అప్లికేషన్లు - ఇంటర్నెట్ ద్వారా స్పర్శ అనుభూతి, హోలోగ్రాఫిక్ టెలిప్రెజెన్స్, నిజంగా లీనమయ్యే ఎక్స్‌టెండెడ్ రియాలిటీ, పరిశ్రమలకు, నగరాలకు డిజిటల్ ట్విన్స్, ఎక్కడైనా సెన్సింగ్, మనిషియంత్రం మధ్య అతుకులు లేని సంబంధాలు. ఈ సామర్థ్యాలు ఆరోగ్య సంరక్షణ (దూరం నుండి రోగ నిర్ధారణ, రోబోటిక్ శస్త్రచికిత్స), విద్య (హోలోగ్రాఫిక్ తరగతి గదులు), తయారీ (పూర్తిగా ఆటోమేటెడ్, తెలివైన కర్మాగారాలు), రవాణా (అధిక స్వయం ప్రతిపత్త వాహనాలు), వ్యవసాయం (సూక్ష్మ వ్యవసాయం), వినోదం వంటి రంగాల్లో అద్భుతమైన మార్పులు తెస్తాయి. భారత్ 6జి ఆశయం ఈ సాంకేతిక విప్లవంలో ముందుండటం ఎంత ముఖ్యమో గుర్తించిన భారతదేశం, 6జి కోసం స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. టెలికమ్యూనికేషన్స్ విభాగం 'భారత్ 6జి విజన్' పత్రాన్ని విడుదల చేసింది. ఇది దేశ లక్ష్యాలను, ప్రణాళికను వివరిస్తుంది. ఇతర దేశాల్లో అభివృద్ధి చేసిన 6జి టెక్నాలజీని కేవలం వాడే దేశంగా కాకుండా, దాని రూపకల్పన, ప్రమాణీకరణ, విస్తరణలో గణనీయమైన పాత్ర పోషించడం, కొన్ని రంగాల్లో ప్రపంచ నాయకుడిగా ఎదగడం దీని ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ఆమోదించిన 2030 ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా రూపొందింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా 6జి పరిశోధన, ప్రమాణీకరణకు వేదిక. భారతదేశం ఈ అంతర్జాతీయ ఫోరమ్‌లలో చురుకుగా పాల్గొని, మొబైల్ కమ్యూనికేషన్ ప్రమాణాల భవిష్యత్తును రూపొందించడంలో పాలుపంచుకుంటోంది. 2023లో ప్రారంభమైన ఈ అలయన్స్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్‌లు,



పరిశ్రమ ప్రముఖులు, పరిశోధనా సంస్థలు, విద్యావేత్తలు, ప్రమాణీకరణ సంస్థలను ఒకచోట చేర్చింది. భారతదేశంలో 6జి టెక్నాలజీల పరిశోధన, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, సహకారం పెంచడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, ఏకాభిప్రాయం సాధించడం, మార్కెట్లో 6జి ని ప్రోత్సహించడం దీని లక్ష్యం. 6జి లక్ష్యం వైపు వివిధ వాటాదారుల ప్రయత్నాలను కలిపే ఒక వేదికగా ఈ అలయన్స్ పనిచేస్తుంది. ప్రభుత్వం పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తోంది. 6జికి కీలకమైన కొత్త వేవ్‌ఫార్మ్ టెక్నాలజీలు, అధునాతన యాంటెన్నా డిజైన్ తెలివైన రిఫ్లెక్టింగ్ సర్ఫేస్‌లు, నెట్‌వర్క్ ఆప్టిమైజేషన్ కోసం కృత్రిమ మేధ నెట్‌వర్క్ స్లైసింగ్ పురోగతులు, భద్రతా ప్రోటోకాల్‌లు వంటి రంగాల్లో ప్రాథమిక పరిశోధన చేపట్టడానికి ఐఐటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇతర ఇంజనీరింగ్ కళాశాలలు, పరిశోధనా కేంద్రాలకు ప్రోత్సాహం, మద్దతు అందిస్తున్నారు. దేశీయంగా 6జి స్టాక్‌ను - భారతదేశంలో అభివృద్ధి చేసిన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ - రూపొందించడంపై కూడా దృష్టిపెట్టారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం సమృద్ధ భారత్) కార్యక్రమంతో ఏకీభవిస్తుంది. క్లిష్టమైన నెట్‌వర్క్ మౌలిక సదుపాయాల కోసం విదేశీ విక్రేతలపై ఆధారపడటాన్ని తగ్గించడం, జాతీయ భద్రతను పెంచడం, దేశీయ తయారీ అవకాశాలను సృష్టించడం దీని లక్ష్యం. 2025 ప్రారంభం నుండి మధ్యకాలం వరకు చూస్తే, 6జి టెక్నాలజీ ప్రపంచవ్యాప్తంగా ఇంకా పరిశోధన, ఆలోచనల దశలోనే ఉందని అర్థం చేసుకోవడం ముఖ్యం. ప్రపంచంలో ఎక్కడా పెద్దఎత్తున వాణిజ్య విస్తరణలు లేదా పెద్ద ఎత్తున పరీక్షలు కూడా ఇంకా జరగలేదు. భారతదేశంలో పరిస్థితి ఈ ప్రపంచ వాస్తవికతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం దృష్టి దీనిపై ఉంది. ప్రాథమిక పరిశోధన - సంభావ్య 6జి టెక్నాలజీల సైద్ధాంతిక భావనలను అన్వేషించడం, సిమ్యులేషన్‌లను అమలు చేయడం, ప్రారంభ ప్రయోగశాల ప్రయోగాలు చేయడం, నైపుణ్యం అభివృద్ధికి అవసరమైన అధునాతన రంగాలలో పరిశోధకులకు, ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడం, సహకారం, అలయన్స్ లాంటి వేదికల ద్వారా విద్యావేత్తలు, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థల మధ్య పరస్పర చర్యలను సులభతరం చేయడం, వినియోగ సందర్భాలను గుర్తించడం - భారతదేశానికి ప్రత్యేకంగా ప్రయోజనకరమైన 6జి ఉపయోగాలను అన్వేషించడం. భారతదేశం ఇంకా 5జి విస్తరణలో చాలా కష్టపడుతోంది. ఇది దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. వివిధ భౌగోళిక, జనాభా పరిస్థితులలో 5జి నెట్‌వర్క్‌లను విస్తరించి, ఆప్టిమైజ్ చేయడంలో పొందిన అనుభవం, భవిష్యత్తులో 6జికి మారడానికి విలువైన పాఠాలు నేర్పుతుంది. కాబట్టి, 'భారతదేశంలో 6జి ఎంత దూరంలో ఉంది?' అనే ప్రశ్నకు నేరుగా సమాధానం విస్తృత విస్తరణ లేదా పెద్ద ఎత్తున పరీక్షలు కూడా ఇంకా చాలా సంవత్సరాల దూరంలో ఉన్నాయి. భారతదేశం ప్రస్తుతం క్రియాశీల ప్రణాళిక, ప్రారంభ దశ పరిశోధనలో ఉంది. ప్రపంచ పరిశోధన అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా తన ప్రయత్నాలను సమన్వయం చేసుకుంటోంది. స్పష్టమైన లక్ష్యం, క్రియాశీల చర్యలు ఉన్నప్పటికీ, భారతదేశం 6జి మార్గంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. అధునాతన మౌలిక సదుపాయాలు, ఫ్రీక్వెన్సీలు, అధునాతన అనుసంధానంతో పనిచేయగల అత్యాధునిక పరిశోధనా సదుపాయాలను అభివృద్ధి చేయడానికి భారీ పెట్టుబడులు అవసరం. నైపుణ్యం కలిగిన మానవశక్తి - 6జికి అవసరమైన అత్యంత ప్రత్యేక రంగాలలో నైపుణ్యం కలిగిన పరిశోధకులు, ఇంజనీర్లకు ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంలో కూడా గణనీయ మైన కొరత ఉంది. దా అప్లికేషన్ అభివృద్ధిలో కొన్ని ప్రాంతాల్లో భారతదేశం నాయకత్వం వహించే అవకాశం ఉంది. 6జి కొత్త పరిశ్రమలను ప్రారంభిస్తుంది, లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తుంది, అన్నిరంగాలలో డిజిటల్ మార్పును నడిపిస్తుంది, భారతదేశ ఆర్థికవ్యవస్థను గణనీయంగా పెంచుతుంది. మెరుగైన డిజిటల్ కనెక్టివిటీ - మరింత సరసమైన, ఎక్కడైనా ఉండే కనెక్టివిటీ డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది, మారుమూల ప్రాంతాలు, అట్టడుగు వర్గాలను డిజిటల్ ప్రపంచంలోకి తీసుకువస్తుంది. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి -స్వదేశీ సామర్థ్యాలనుఅభివృద్ధిచేయడం విదేశీ టెక్నాలజీలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ●

# సింధుజలాల ఒప్పందంపై పాక్ విషప్రచారం

## ఐక్యరాజ్యసమితిలో దాయాది తీరును ఎండగట్టిన భారత్ ప్రతినిధి

**న్యూయార్క్, మే 24:** సింధు నదీజలాల ఒప్పందంపై పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని శనివారం ఐక్యరాజ్యసమితిలో భారత్ ధ్వజమెత్తింది. జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంవ్‌లో ఉగ్రదాడి తర్వాత సింధుజలాల ఒప్పందంనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన భారత్ నదీజలాలను నిలిపివేసింది. సమితిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని వీడేంతవరకూ ఈ నదీ జలాలు రద్దు ఒప్పందం అలాగే కొనసాగుతుందని తెలిపారు. పాకిస్తాన్‌ప్రతినిధి నదీజలాల ఒప్పందంపై భారత్‌ను విమర్శించడంతో వెంటనే స్పందించిన హరీష్ పాక్ వైఖరిని ఎండగట్టారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదం వల్ల భారత్‌లో ఇప్పటివరకూ 20 వేల మంది అమాయకపౌరులు చనిపోయారన్నారు. గతనెలలోనే 26 మంది అమాయక పర్యాటకులను పొట్టనపెట్టుకున్నారని వీరంతా పాకిస్తాన్ ప్రాయోజిత తీవ్రవాదులేనని ఆయన ఆరోపించారు. 65 ఏళ్లక్రితం మంచి నమ్మకంతో నదీజలాల ఒప్పందంలోకి వచ్చిందని, స్నేహపూర్వక వాతావరణంలోనే జరుగుతుందని ఆనాడుభావించామన్నారు. 65 ఏళ్లుగా పాకిస్థాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, మూడు యుద్ధాలుచేసి ఓడినా, వేలాదిగా ఉగ్రదాడులు భారత్‌పై జరుపుతూనే ఉందని ఆరోపించారు. గడచిన నాలుగు దశాబ్దాల్లో ఉగ్రదాడుల వల్ల 20 వేలమంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. భారత్‌ఎంతో ఓర్పు సంయమనంతో వ్యవహరించిందని, పాకిస్థాన్ ప్రాయోజిత సరిహద్దు ఉగ్రవాదం భారత్‌లో అమాయక పౌరులను బలితీసుకుంటున్నదని, మతసామరస్యాన్ని దెబ్బతీస్తోందని, ఆర్థిక అభ్యున్నతికి గండంగా మారిందని అన్నారు. దీనివల్ల స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, వాతావరణంలో మార్పులు, భౌగోళిక మార్పులు అనేకం సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. పాతబడిన డ్యామ్‌లకు తక్షణ మరమ్మతులు అవసరమని, కొన్నింటినీ భద్రత రీత్యా పునర్నిర్మించాల్సిన అవసరంఎంతో ఉందని అయినా కూడా పాకిస్తాన్ ఈమార్పులను అడ్డుకుంటూ వస్తోందని ఆరోపించారు. మౌలికవనరుల కల్పనలోనూ పాకిస్తాన్ భారత్‌కు వ్యతిరేకంగానే స్పందించిందన్నారు. 2012లో ఉగ్రవాదులు తుల్బుల్ నేవిగేషన్ ప్రాజెక్టుపై దాడి చేసారన్నారు. ఇలాంటి ఈర్ష్యపూరిత దాడులు పౌరులు, విలువైన ప్రాజెక్టుల భద్రతకు ముప్పు తెస్తాయన్నారు. గతరెండేళ్లుగా కొన్ని మార్పులు అవసరమని పాకిస్తాన్‌తో సంప్రదిస్తూనే ఉన్నామని పాకిస్తాన్ వ్యతిరేకిస్తూ వచ్చిందని, నిరంతరం అడ్డుకునే వైఖరితోనే ఉన్న పాకిస్తాన్‌కు సింధుజలాలను వినియోగించుకునే హక్కు ఉండదని ఆయన వాదించారు. దీనికితోడు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ ఉగ్రనిర్మూలన పూర్తిగా చేసినపుడే సింధుజలాల ఒప్పంద అమలుకు తెస్తామని అప్పటివరకూ పెండింగ్‌లోనే ఉంటుందని అన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి పెట్టింది పేరుగా పాకిస్తాన్ నిలుస్తోందని హరీష్ ఆరోపించారు.





## బాలికపై లైంగికదాడి చేసిన సాధువు అరెస్టు

**బెలగావి, మే 24:** కర్ణాటకలోని బెలగావి జిల్లాలో ఉన్న రామ్‌మందిర సాధువును పోలీసులు అరెస్టుచేసారు. 17 ఏళ్ల బాలికను ప్రలోభపెట్టి తన కారులో ఇంటివద్ద వదిలిపెడతానని నమ్మించి ఆపై ప్రైవేటు లాడ్జికి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు మొత్తం వివరాలను తల్లితండ్రులకు చెప్పడంతో ఈసాధువుపై పోలీసులకు ఫిర్యాదుచేసారు. నిందితుడు లోకేశ్వర మహరాజ్‌గా గుర్తించారు. మేఖాలి గ్రామంలోని రామ్‌మందిరంలో ఉంటున్నట్లు తెలిపారు. బెంగళూరుకు 500 కిలోమీటర్ల దూరంలో ఈ మందిరం ఉంది. బాలికను ప్రలోభపెట్టి బాగల్‌కోట్‌లోని ఒక లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు తేలింది. ఆ తర్వాత ఆమెను రాయ్‌చూపర్‌కు తీసుకెళ్లి మళ్లీ లైంగిక దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. తర్వాత ఆమెను బాగల్‌కోట్‌జిల్లాలోని మహాలింగపూర్ బస్టాండ్‌లో దించివెళ్లిపోయాడని బెలగావి ఎస్పీ డా.భీమశంకర్ ఎస్ గులేద్ తెలిపారు. పోక్సోచట్టం కింద నవానగర్ పోలీస్టేషన్‌లో కేసు నమోదుచేసారు. బాధితురాలు జరిగినఘోరాన్ని తల్లితండ్రులకు వివరించింది. దీనితో వెంటనే బాగల్‌కోట్ పోలీసులకు ఫిర్యాదుచేసారు. అయితే ఈప్రాంతం తమ పరిధిలో లేకపోవడంతో కేసును బెలగావికి బదలాయించి నిందితుడిని అరెస్టు చేసారు. చివరకు ఈకేసును మూదలాగి పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేసినట్లు ఎస్పీతెలిపారు. నిందితుడిని అరెస్టుచేసిన ప్రాంతం అయినందున ఆస్టేషన్ లోనే కేసును రిజిస్టరు చేసామన్నారు.

## ఎయిర్‌ఫోర్స్,బిఎస్ఎఫ్ సమాచారం పాక్‌కు చేరవేస్తున్న యువకుడి అరెస్టు

**అహ్మదాబాద్, మే 24:** భారత వాయుసేన, సరిహద్దుభద్రతా దళాలకు సంబంధించిన కీలకసమాచారం పాకిస్తాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నాడన్న అభియోగాలతో గుజరాత్‌కు చెందిన సహదేవ్‌సింగ్ గోహిల్‌ను పోలీసులు అరెస్టుచేసారు. గుజరాత్ యాంటి టెర్రరిజమ్ స్క్వాడ్ అధికారి కె సిద్ధార్థ్ మాట్లాడుతూ భారత్ భద్రతా బలగాలకు సంబంధించిన సున్నిత రహస్య సమాచారాన్ని పాక్ వేగులకు చేరవేస్తున్నట్లు గుర్తించామన్నారు. 28 ఏళ్ల గోహిల్‌ను ఒక ఏజెండ్ సంప్రదించిందని, అదితి భరద్వాజ్ అనే ఆమె 2023లో వాట్సాప్‌ద్వారా పరిచయం అయిందన్నారు. ఐఎఫ్; బిఎస్ఎఫ్ సైట్లకు సంబంధించిన కొన్ని ఫోటోలను విడియోలను ఆమెకు పంపించాడు. కొన్ని నిర్మాణం పూర్తి అయినవి, నిర్మాణంలో ఉనన కట్టడాలను కూడా ఫోటోలు విడియోలు పంపించినట్లు నిందితుడు అంగీకరించాడు. పాకిస్తానీ ఏజెంట్‌తో కీలకమైన సమాచారాన్ని పంచుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల ఒకటవ తేదీ ప్రాథమిక దర్యాప్తుకోసం పిలిపించారు. ఎస్‌టిఎఫ్ పాకిస్థానీ ఏజెంట్ ఆతడిని ఐఎఫ్, బిఎస్ఎఫ్ నిరానమణాల ఫోటోలు విడియోలు కోరినట్లు అంగీకరించాడు. 2025 ప్రారంభంలోనే ఆధార్‌కార్డుసాయంతో సిమ్‌కార్డు కొనుగోలుచేసి వాట్సాప్ యాక్టివేట్ చేసాడని అదితి భరద్వాజ్‌కోసం ఒటిపి సాయంతో చేసినట్లు తేలింది. ఆ తర్వాత అన్ని ఫోటోలు, విడియోలు పంపించడం ప్రారంభించినట్లు ఎటిఎఫ్ అధికారి సిద్ధార్థ్ తెలిపారు. గోహిల్ తరచూ చేసిన నంబర్లు పాకిస్తాన్ కేంద్రంగా ఉన్నట్లు గుర్తించామని, అంతేకాకుండా గోహిల్‌కు 40 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తినుంచి అందాయని తెలిపారు. పహల్గాంవ్‌లో దాడి జరిగిన తర్వాతనుంచే ఈ సంప్రదింపులు, సంభాషణలు పెరిగాయని అధికారులు గుర్తించారు. ఇప్పటివరకూ ఇదే తరహాలో పాక్‌కు సమాచారం చేరవేసిన పదిమందిలో గోహిల్ కూడా ఒకడు.



## ఆర్మీచీఫ్‌కు వ్యతిరేకంగా యూనస్ మద్దతుదారుల ర్యాలీలు

### ఇస్లామిస్టు, విద్యార్థినేతల మద్దతు కూడగట్టే పనిలో యూనస్

**ఢాకా, మే 23:** బంగ్లాదేశ్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వినవస్తున్న నేపథ్యంలో దీనికి నిరసనగా రాజధాని ఢాకాలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన మద్దతుదారులు ప్రకటించారు. యూనస్‌ను ఐదేళ్లపాటు పదవిలో ఉంచాలి, ముందు సంస్కరణలుతర్వాతే ఎన్నికలు అంటూ నిరసనకారులు తమ పోస్టర్లలో డిమాండు చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్‌ఉజ్ జమాన్ పిలుపునిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ప్రజా ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని పునరుద్ఘాటించిన నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బంగ్లాదేశ్ అనధికార ప్రధానమంత్రిగా కొనసాగుతున్న యూనస్ పదవీకాలం ముగిసిపోతుంది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శనివారం యూనస్ మద్దతుదారులు ఆర్మీ కంటోన్మెంట్ వరకు నిర్వహించే ర్యాలీ ఎటువంటి హింసాత్మక ఘటనలకు దారితీస్తుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది. విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారిన దరిమిలా సైన్యం నుంచి వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామా చేసిన ప్రధాని షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న దేశం విడిచి భారత్‌కి పారిపోయారు. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ తెలిపారు. ఎన్‌సీపీకి సారథ్యం వహించేందుకు నహీద్ ఫిబ్రవరిలో యూనస్ క్యాబినెట్‌కి రాజీనామా చేశారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ అతిథి గృహం జమునలో యూనస్‌తో సమావేశమైన నహీద్ పదవిలో కొనసాగవలసిందిగా అభ్యర్థించారని సమావేశానికి హాజరైన మరో ఎన్‌సీపీ నాయకుడు అరీఫుల్ ఇస్లాం అదీబ్ తెలిపారు. తాను పదవిలో కొనసాగలేనని, మరో ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని విద్యార్థి నాయకులే ఏర్పాటు చేసుకోవాలని యూనస్ కోరినట్లు తెలుస్తోంది. విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను తన సొంత సైన్యంగా వాడుకుంటున్న యూనస్ ఎన్నికలు నిర్వహించకుండా అధికారంలో కొనసాగాలని ప్రయత్నిస్తున్నట్లు జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. 2026 జూన్‌లోగా ఎన్నికలు జరుగుతాయని యూనస్ చెబుతున్నప్పటికీ బీఎన్‌పీతోసహా వివిధ రాజకీయ పార్టీలు సత్వర ఎన్నికలను కోరుతున్నాయి.




# 'సిందూర్' దాడిలో 200 మంది మృతి

## పాక్‌లో మరణించిన వారి వివరాలు తెలిపిన భారత్ రక్షణ అధికారులు

**న్యూఢిల్లీ, మే 24:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో గతనెల 22న పర్యటకులపై జరిగిన ఉగ్రదాడికి, ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. అయితే దీనికి సంబంధించి రక్షణ శాఖ ఉన్నత వర్గాలు తాజా వివరాలను వెల్లడించాయి. భారత్ పాకిస్థాన్ పై మే7న జరిపిన దాడిలో 200 మందికి పైగా మరణించారని, పాక్‌లోని కీలక ఉగ్రస్థావరాలు, బహావల్‌పుర్ ధ్వంసమైందని పేర్కొన్నాయి. ఈ దాడిలో 170 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు. ఈ దాడిలో ఏడుగురు భారత సైనికులు ప్రాణాలు కోల్పోగా, 42 మంది పాక్ సైనికులు మరణించారు. భారత్ చేసిన వైమానిక దాడికి ప్రతిచర్యగా పాక్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేయగా, ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భారత్ గొప్ప విజయాన్ని సాధించిందని రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. పాక్ వైమానిక స్థావరాలపై విరుచుకుపడి దాయాది దేశ ఉగ్రస్థావరాలను మట్టికురిపించాయి. జైషే మహ్మద్ ఉగ్రముఠా ప్రధాన కేంద్రం ధ్వంసమైంది. ఈ దాడిలో భారత మహిళా పైలెట్లు కీలక పాత్ర పోషించారు. అయితే ఈ వైమానిక దాడిలో భారత బ్రహ్మోస్ క్షిపణులు ప్రధాన పాత్ర పోషించాయని రక్షణ వర్గాలు తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని తాత్కాలికంగా నిలిపివేశామని సదరు వర్గాలు తెలిపాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ విజయం పాక్‌ను తీవ్రంగా భంగపాటుకు గురిచేసిందని, దీనికి ప్రతికారంగా భారత్‌పై ఎప్పుడైనా దాడులు జరపవచ్చునని పేర్కొన్నాయి. అందుకని ముందస్తు చర్యగా భారత రక్షణ దళాలు హైఅలర్ట్‌లో ఉన్నాయని వెల్లడించాయి. భారత్, చైనా సరిహద్దు వివాదానికి సంబంధించి 2017లో డోక్లామ్‌లో తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలే, సిందూర్ విజయానికి కారణం అని సదరు వర్గాలు తెలిపాయి. అయితే ఈ ఉగ్ర దాడిలో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించాలని పాకిస్థాన్ నిర్ణయించింది. ఇది తనకు జరిగిన అవమానాన్ని కప్పిబుచ్చుకునే పాక్ చేసే ప్రయత్నంగా అభివర్ణించాయి.



## బాలీవుడ్ నటుడు ముకుల్‌దేవ్ కన్నుమూత

**ముంబయి, మే 24:** ప్రముఖ సినీ, టీవీ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూశారు. అనారోగ్యంతో ఆయన తుది శ్వాస విడిచినట్లు సన్నిహితులు, కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధడుతున్నట్లు సన్ ఆఫ్ సర్దార్2 చిత్రంలో ముకుల్ దేవ్‌తో కలిసి పనిచేసిన నటుడు విందు దారా సింగ్ పేర్కొన్నారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి పరిస్థితి విషమించి చనిపోయిటన్లు వైద్యులు ధృవీకరించారు. ముకుల్ దేవ్ హిందీ, తెలుగు, కన్నడ, పంజాబీ సహా పలుభారతీయ భాషల్లో నటించారు. తెలుగులో ఆయన ఎక్కువగా విలన్ పాత్రలు పోషించారు. కృష్ణ, ఏక్ నిరంజన్, భాయ్, మనీ మనీ మోర్ మనీ, సిద్ధం, కేడీ, అదుర్స్ లాంటి చిత్రాల్లో ఆయన కీలక పాత్రల్లో నటించారు. అలాగే, ఆయన తన కెరీర్‌ను టెలివిజన్ ద్వారా ప్రారంభించారు.ఆయన టెలివిజన్ రంగంలోనూ చాలా పాపులర్. ముకుల్ దేవ్ మరణంతో సినీ, టీవీ వర్గాల్లో విషాదం నెలకొంది. ముకుల్ దేవ్ మరణంపై విందు దారా సింగ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల మరణంతర్వాత ఆయన డిప్రెషన్‌లోకి వెళ్లాడని, ఇంటి నుంచి బయటకు రాలేదని, ఎవరినీ కలవలేదని చెప్పారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు వివరించారు.

## హార్వర్డ్‌పై ట్రంప్ నిర్ణయంతో బెల్జియం యూత్ క్వీన్‌కు కష్టాలు



**బ్రసెల్స్, మే 24:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులపై ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. ఫస్ట్ ఇయర్ పరీక్షలు పూర్తి చేసుకుని ప్రస్తుతం సమ్మర్ సెలవుల్లో ఉన్న ఆ వర్సిటీ విదేశీ విద్యార్థులకు ఇప్పుడు టెన్షన్ పట్టుకున్నది. విదేశీ విద్యార్థులకు హార్వర్డ్‌లో ఎంట్రీపై నిషేధం విధిస్తూ ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు బెల్జియం యువ రాణి ఎలిజబెత్‌కు కూడా కష్టాలు తెచ్చిపెట్టాయి. రెండో సారి దేశాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత హార్వర్డ్ వర్సిటీలో జరుగుతున్న ఆందోళనలపై ట్రంప్ ఆగ్ర హంగా ఉన్నా రు. విద్యార్థుల్ని అదుపులో పెట్టలేకపోతున్న వర్సిటీకి ఫెడరల్ ఫండ్ లో కోతలు కూడా విధించారు. ట్రంప్ సర్కా రుకు, హార్వర్డ్ వర్సిటీకి సంబంధాలు సరిగా లేకుండా పోయాయి. తాజాగా విదేశీ విద్యార్థుల నమోదు అంశంలో ట్రంప్ ఇచ్చిన కొత్త ఆదేశాలు మరింత సమస్యాత్మకంగా మారాయి. ఆ వర్సి టీలో చదువుతున్న విదేశీయుల్లో భారతీయులు, చైనీయులు,ఇతర సంపన్నుల పిల్లలు కూడా ఉన్నారు. వర్సిటీ డేటా ప్రకారం సుమారు 6800 మంది విదేశీస్టూడెంట్స్ చదువుతున్నట్లు హార్వర్డ్ పేర్కొన్నది. దీంట్లో అయిదో వంత విద్యార్థులు చైనీయులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ ప్రతిష్టాత్మక వర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న వారిలో బెల్జియం యువరాణి కూడా ఉన్నారు. 23 ఏళ్ల ప్రిన్సెస్ ఎలిసబెత్ ఇప్పుడు ఆ వర్సిటీలో ఫస్ట్ ఇయర్ పూర్తి చేసింది. ఇతర కాలేజీలకు తమ స్టేటస్‌ను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు హార్వర్డ్ విద్యార్థులపై వత్తిడి తెస్తున్న నేపథ్యంలో యువరాణి భవిష్యత్తు కూడా గందరగోళంగా మారింది. అయితే అమెరికా ప్రభుత్వ నిర్ణయంపై త్వరలో తమ వివరణ ప్రకటించనున్నట్లు బెల్జియం రాయల్ ప్యాలెస్ ప్రతినిధి లోర్ వాండోర్నీ తెలిపారు. ప్రిన్సెస్ ఎలిసబెత్ హార్వర్డ్ వర్సిటీలో పబ్లిక్ పాలసీ చదువుతున్నారు. అది రెండేళ్ల మాస్టర్స్ డిగ్రీకోర్సు. పబ్లిక్ సర్వీస్‌లో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగించేందుకు ఆ సబ్జెక్టును నేర్పుతారు. ఆ కోర్సువల్ల విద్యార్థుల ఆలోచన సరళిని, నైపుణ్యాన్ని పెంచనున్నారు. బెల్జియం చక్రవర్తి ఫిలిప్, రాణి మాథిల్దే పెద్ద కుమార్తె ప్రిన్సెస్‌ఎలిసబెత్. అయితే హార్వర్డ్‌లో చేరడానికి ముందు ఆమె బ్రిటన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో హిస్టరీ,పొలిటిక్స్‌లో డిగ్రీచదివారు. విదేశీ విద్యార్థులఎన్‌రోల్మెంట్‌పై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని హార్వర్డ్ వర్సిటీ వ్యతిరేకిస్తున్నది. ఆ అక్రమ నిర్ణయం వల్ల వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందుల్లో పడినట్లు వర్సిటీ పేర్కొన్నది.




### సరిహద్దుల్లోని పూంచ్ జిల్లాలో

## పర్యటించిన రాహుల్‌గాంధీ

**పూంచ్, మే 24:** పాకిస్తాన్ రేంజర్లు, ఉగ్రదాడులకు పూర్తిస్థాయిలో ధ్వంసం అయిన సరిహద్దు గ్రామాల్లో ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పర్యటించారు. ఇదొక పెద్ద విషాదమని సరిహద్దు గ్రామాలప్రజల దీనగాథలను దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజెప్పాల్సిన అసరం ఉందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ పూంచ్ పట్టణంలో పర్యటించి ఒక గంటసేపు అక్కడిప్రజలతో ముచ్చటించారు. ఈనెల ఏడునుంచి పదితేదీల మధ్యలో బాంబులు, తుపాకి బుల్లెట్లకు దెబ్బతిన్న ఇళ్ల యజమానులతోనే ఆయన ఎక్కువసేపు గడిపారు. ఎంతోమంది ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారు. పాకిస్తాన్ ఆర్మీ పౌర నివాసాలనే ఎక్కువ టార్గెట్‌చేసుకుందని ఆయన విమర్శించారు. జాతీయ స్థాయిలో అంటే పార్లమెంటులో కూడా తమకు జరిగిన నష్టం, సమస్యలను ప్రస్తావించాలని తనను కోరినట్లు రాహుల్ చెప్పారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులు, దెబ్బతిన్న ఇళ్లు, చెల్లాచెదురయిన విలువైనవస్తువుల దృశ్యాలు తనను కలిచివేసాయన్నారు. నాలుగురోజుల యుద్ధం తరహా దాడిలో ఎంతో ధైర్యసాహసాలు చూపించిన ఈగ్రామాల ప్రజలకు ఆయనసెల్యూట్‌చేస్తున్నానన్నారు. బాధిత కుటుంబాలతరపున నిలబడతామని, వారి పునరుజ్జీవనానికి పూర్తి అండగా నిలుస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌యూనిట్ అధ్యక్షుడు తరిఖ్ హమీద్ కర్రా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జిఎ మీర్‌ఇతర సీనియర్లు వెంటరాగా ఆయన పూంచ్‌గ్రామాలనుపరనయటించారు. గతనెల 25వ తేదీ కూడా గాంధీ శ్రీనగర్‌లో పర్యటించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హాను కూడా కలిసి చర్చలుజరిపారు. అలాగే ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ఇతర కీలక ప్రభుత్వ మంత్రులను కూడా కలిసి చర్చలుజరిపారు. జమ్ముఎయిర్‌పోర్టునుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సరిహద్దుగ్రామం అయిన పూంచ్‌ప్రాంతానికి వెళ్లారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో పాకిస్తాన్ సరిహద్దు గ్రామాల ప్రజల ఇళ్లు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్ జరిపిన కాల్పులవల్ల సరిహద్దుల్లో 28 మంది చనిపోయారు. ఒక్క పూంచ్ జిల్లాలోనే 13 మంది చనిపోయారని, 70 మందికిపైగా తీవ్రగాయాల పాలయ్యారని రాహుల్ చెప్పారు. వాస్తవాధీన రేఖ, సరిహద్దుగ్రామాలవెంబడి ఉన్న అనేక కుటుంబాలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. మూడురోజుల దాడుల తర్వాత పాకిస్తాన్ కాల్పుల విరమణకు ముందుకురావడంతో ప్రస్తుతం వాతావరణం స్తబ్దుగా ఉంది. పిసిసి చీఫ్ కర్రా మాట్లాడుతూ గురుద్వారా, దేవాలయం, మదర్సా, క్రైస్తవ మిషనరీ స్కూలును కూడా రాహుల్ సందర్శించారని బాధిత కుటుంబాలు, ఇతర పౌర సంఘాలప్రతినిధులతో మాట్లాడినట్లు తెలిపారు. దెబ్బతిన్న సరిహద్దుగ్రామాల్లో ఆపరేషన్ సింధూర్ తర్వాత పర్యటించిన మొదటి జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ. గతనెలలో పర్యటనలోనే రాహుల్ మాట్లాడుతూ ఉగ్రదాడులతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని, ఇలాంటి విపత్కర తరుణంలోనే దేశం మొత్తం సమైక్యంగా నిలిచి ఉగ్రవాద నిర్మూలనకు అండగా నిలుస్తుదని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## రాహుల్‌పై జార్ఖండ్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ

**రాంచి, మే 24:** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీకి జార్ఖండ్‌లోని చాయ్‌బాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. 2018లో నమోదయిన పరువునష్టం కేసుకు సంబంధించి ఈ వారంట్లు జారీచేసింది. వచ్చేనెల 26వ తేదీ జరిగే వాయిదాకు విధిగా రాహుల్ హాజరుకావాలని ఆదేశించింది. రాహుల్‌గాంధీ లీగల్‌టీమ్ దాఖలుచేసిన హాజరు మినహాయింపు పిటిషన్‌ను జడ్జి తిరస్కరించారు. 2018 కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో రాహుల్ గాంధ్యీ వ్యాఖ్యలపై ఈ పిటిషన్ దాఖలయింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాగురించి మాట్లాడుతూ హత్యచేసిన అభియోగాలు ఎదుర్కొంటున్న అందరూ కూడా బిజెపి అధ్యక్షుడు అవుతున్నారని తీవ్రస్థాయిలో చేసారు. దీనితో బిజెపి నాయకుడు ప్రతాప్ కటియార్ పరువునష్టం పిటిషన్‌ను దాఖలుచేసారు. 2018 జులై 9న చాయ్‌బాసా చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలయింది. ఆ తర్వాత జార్ఖండ్‌హైకోర్టు ఈ కేసును ఎంపిఎమ్మెల్యే కోర్టుకు బదలాయించింది. ఆటుపిమ్మట అక్కడి నుంచి చాయ్‌బాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టుకు బదిలీచేసారు. కేసు విచారణకు అంగీకరించిన తర్వాత మేజిస్ట్రేట్ రాహుల్ గాంధీకి సమన్లు జారీచేసారు. అనేకసార్లు సమన్లు జారీ అయినా రాహుల్ కోర్టుకు రాలేదు. దీనితో నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసారు. జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించిన రాహుల్ లీగల్ టీమ్ వారంట్‌పై స్టే కోరింది. అయితే గత ఏడాది మార్చిలోనే 20వ తేదీ హైకోర్టు పిటిషన్ డిస్మిస్‌చేసింది. అలాగే చాయ్‌బాసాకోర్టుకూడా తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు ఎంపి ఎమ్మెల్యేలకేసుల విచారణ ప్రత్యేక కోర్టుకూడా కఠిన వైఖరిని అవలంభించి రాహుల్ జూన్ 26వ తేదీ విచారణకు హాజరుకావాలని నాన్‌బెయిలబుల్ వారంట్లు జారీచేసింది.




### జర్మనీలో రైల్వే ప్లాట్‌ఫామ్‌పై నిలుచున్న

## 12 మందికి కత్తిపోట్లు: ముగ్గురి పరిస్థితి విషమం

**హామ్‌బర్గ్, మే 24:** జర్మనీలోని హామ్‌బర్గ్ సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో దారుణం చోటుచేసుకుంది. ప్లాట్‌పాంపై నిలుచున్న వారిపై ఓ దుండగుడు విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరికొంత మందికి స్వల్పంగా గాయాలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇది పెద్ద ఘటన అని జర్మనీ పోలీసులు ప్రకటించారు. అక్కడి స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. తొలుత ఎనిమిది మందికి గాయాలైనట్లు వార్తలు వచ్చాయి. తర్వాత ఆ సంఖ్య 12కు పెరిగినట్లు స్థానిక మీడియా వర్గాలు తెలిపాయి. పోలీసులు నిందితుడిని అరెస్టుచేశారు. దాడికి గల కారణాలు తెలియరాలేదు. దాడి ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు హామ్‌బర్గ్ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఒక్కరే ఈ దాడిలో పాల్గొన్నట్లు సమాచారం.



### మయన్మార్ తీరంలో మునిగిన రెండు నౌకలు..

## 427 మంది రోహింగ్యాలు మృతి?

**నేపయిడా, మే 24:** మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మే 9, 10వ తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. ఈ విషయం నిర్ధారణ అయితే 'సముద్రంలో చోటుచేసుకున్న అత్యంత విషాదకర ఘటన'గా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలి ప్రమాదం మే 9న చోటుచేసుకోగా 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్లు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10న రెండో నౌక ప్రమాదానికి గురికాగా 21 మంది బతికి బయటపడినట్లు సమాచారం. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌లో నివసిస్తుంటారు. కానీ, సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకుగానూ లక్షలాది రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. మయన్మార్‌లో గతేడాది సైనిక తిరుగుబాటు తర్వాత వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఏలూరుజిల్లాలో నాలుగు సంక్షేమ వసతి గృహాలకు
## రూ. 12 కోట్లు కొత్త భవనాల నిర్మాణం



**ఏలూరు, ప్రభాతవార్త :** ఏలూరు జిలాల్లో శిధిలావస్థలో ఉన్న 4 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను 12 కోట్ల రూపాయలతో నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి చెప్పారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముక్కంటి మాట్లాడుతూ జిల్లాలోని కైకలూరు, పెదపాడు, గుండుగొలను, ముదినేపల్లి లలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల స్థానంలో 12 కోట్ల రూపాయలతో కొత్త భవనాలు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో మొత్తం 59 ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో 53 ప్రభుత్వ భవనాలలో, 6 ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 59 వసతి గృహాలలో 27 బాలుర వసతి గృహాలలో 1766 మంది విద్యార్థులు, 32 బాలికల వసతి గృహాలలో 2694 మంది విద్యార్థినిలు వసతి పొందుతున్నారన్నారు. వీరందరికీ 5130 దుప్పట్లు, కార్పెట్లు, టవల్స్, తదితర నిత్యం వినియోగించే వస్తువులు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్వహించే భవనాలలో 52 భవనాల మరమ్మత్తు పనులకు రాష్ట్ర ప్రభుత్వం 5. 72 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, మరమ్మత్తు పనులను పంచాయతీరాజ్, రహదారులు,భవనాలు, సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం, సర్వశిక్షా అభియాన్, పబ్లిక్ హెల్త్ శాఖలకు అప్పగించడం జరిగిందన్నారు. 90 శాతం మేర పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పురోగతిలో ఉన్నాయని, వసతి గృహాలలో ప్రవేశాలు ప్రారంభానికి ముందే జూన్, మొదటి వారం నాటికి భవనాల మరమ్మత్తులు పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్షణపరంగా పలు చర్యలు తీసుకుంటున్నామని, 56 సంక్షేమ వసతి గృహాలలో 448 సిసి కెమెరాలు అమర్చామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 6900 మంది విద్యార్థినీ, విద్యార్థులను సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించామన్నారు. సిబ్బంది ఇంటింటికి వెళ్లి విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, వసతి గృహాలలో సౌకర్యాలు గురించి తెలియజేస్తున్నామన్నారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసించే వారిలో 10వ తరగతి లో 87 శాతం, ఇంటర్మీడియట్ లో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ముక్కంటి తెలిపారు.

# కోవెలలో బాల బ్రహ్మోత్సవాలు



**నరసాపురం ప్రభాతవార్త :** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో బాల బ్రహ్మోత్సవాలు 3రోజులు జరుగునున్నాయి. సూర్యప్రభ వాహనంపై శ్రీ ఆదికేశవ స్వామి వారిని తిరువీధుల్లో ఊరేగించారు. ఈ మూడు రోజులు ఉదయం సాయంత్రం ఉత్సవాలు జరగనున్నాయి. చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు మాట్లాడుతూ స్థాన చార్యులు వెంకటాచార్యులు మరియు శిష్య బృందం చే నిర్వహిస్తున్నట్లు, అలాగే బాలల్లో విద్యార్థి దశ నుండి దైవభక్తి దేవుని యొక్క అలంకరణలు, మరియు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అవగాహన కోసం ఈ బాల బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట చార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన్ రామాచార్యులు,అర్చకులు, బాల బాలికలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే వెన్నెముక

- -వైసీపీ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం
- -ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేలా 'కూటమి' కార్యాచరణ
- -టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు
- -పలు తీర్మానాలకు జిల్లా మహానాడు వేదికలో ఆమోదం
- -ఆధ్వర్యం వహించిన తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ
- -జిల్లా నలుమూలల నుంచి హాజరైన టిడిపి శ్రేణులు





**తణుకు, మే 24 ( ప్రభాత వార్త):** తెలుగుదేశం పార్టీకు వెన్నుముక కార్యకర్తలే అని జిల్లా అధ్యక్షులు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు అన్నారు. వైసీపీ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎదురొడ్డి కార్యకర్తలు నిలిచారన్నారు. తణుకులో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంతెన రామరాజు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ పేదల కోసం అహర్నిశలు కష్టపడుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో మహానాడు ఏర్పాటు చేసుకోవడం విశేషమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పెన్షన్లు, వివిధ పథకాలు సూపర్ సిక్స్ ద్వారా అమలు చేయడం జరుగుతోందన్నారు. 2019%-%24 మధ్య టిడిపి కార్యకర్తలు, నాయకులపై ఎన్నో కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేసినప్పటికీ తమకు పార్టీ ముఖ్యమని పేర్కొంటూ ఎదురొడ్డి నిలిచారన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించబోయే మహానాడు విజయవంతం చేయాలని కోరారు. ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలో యువరక్తం రావాలనే చంద్రబాబు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా లోకేష్‌కు బాధ్యతలు అప్పగించడంలో విజయవంతమయ్యారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతమొందించడంలో తెలుగుదేశంతోపాటు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందు ఉండి పోరాటం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేశారన్నారు. కూటమికి 164 సీట్లు సాధించడంలో టిడిపి కార్యకర్తలతోపాటు కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఎంతో కృషి చేశారన్నారు. కూటమిలో బీజేపీ ఉన్నప్పటికీ ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ పార్టీగా నిలిచిందని చెప్పారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. మార్కెట్ కమిటీల్లో సైతం ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు, శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎండీ షరీఫ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కారణంగానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నిరూపించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అనేది స్వచ్ఛంద సేవా సంస్థ లాంటిదన్నారు. ఇందిరాగాంధీ లాంటి శక్తిని ఎదుర్కొన్న మహనీయుడు నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. పరిపాలన దక్షత కలిగిన నేత చంద్రబాబుఅని ప్రజలు నమ్మిన కారణంగానే నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశం కల్పించారని చెప్పారు. అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు మరో పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పవన్‌కల్యాణ్ ఆకాంక్షించారని గుర్తు చేశారు. మాజీ ఎంపీ, పొలిట్‌బ్యూరో సభ్యులు తోట సీతరామలక్ష్మి మాట్లాడుతూ ఒక ప్రాంతీయ పార్టీను 43 సంవత్సరాలుగా దేశ, విదేశాల్లో సత్తా చాటేవిధంగా తెలుగుదేశం పార్టీ నిలిచిందన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల్లో ఉంటూ పార్టీను వెన్నంటి ఉన్న కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడిన నేత చంద్రబాబు అన్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మనోధైర్యంతో నిలిచి పోరాడారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కమిటీ కోశాధికారి, మాజీ ఆర్టీసీ ఛైర్మన్ మెంటే పారధి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కుంభకోణాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నారని చెప్పారు. డీసీసీబీ ఛైర్మన్, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన నందమూరి తారకరామారావు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నరేంద్రమోదీ త్రయం విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తనకు అడ్డాగా చెప్పుకునే కడపలో మహానాడు ఏర్పాడు చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు మాట్లాడుతూ సంక్షేమానికి నిర్వచనం చెప్పిన మహోన్నతుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. వెనుకబడిన వర్గాలకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ చంద్రబాబునాయుడు ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. గత అయిదేళ్లలో ఎన్నో కుంభకోణాల్లో ఇరుక్కున్న జగన్‌మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లే సమయం వచ్చిందన్నారు. ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ మెట్టప్రాంత రైతులను ఆదుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి ఇక్కడి ప్రాంత రైతులకు ఆరాధ్య దైవంగా నందమూరి తారక మారామావు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించేలా శ్రేణులు కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి, ఏపి మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్



# అర్హులకు సంక్షేమం అందించడంలో వెనుకాడ వద్దు - ఎంఏ షరీఫ్



**ఏలూరు, మే, 24 : ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎం. ఏ . షరీఫ్ శనివారం ఏలూరు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా రెవిన్యూ అతిథి గృహానికి చేరుకున్న షరీఫ్ కు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎన్ .ఎస్. కృపావరం మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ముస్లింల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల అమలుపై అధికారులతో షరీఫ్ సమీక్షించారు. అర్హులైన ప్రతీ ఒక్క ముస్లిం కి సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై జిల్లాలోని వివిధ ముస్లిం సంఘాల నాయకులు అందించిన వినతిపత్రాలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను షరీఫ్ అధికారులను ఆదేశించారు. అనంతరం తంగెళ్లమూడి మర్కజ్ మసీద్ కు వెళ్లి నమాజ్ చేశారు. అనంతరం ఏలూరు నుండి తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. ముస్లిం సంఘాల నాయకులూ, ప్రభృతులు పాల్గొన్నారు.

# తణుకు వెళ్లిన తీరం తమ్ముళ్లు



**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం నియోజకవర్గం నుండి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తణుకు బైపాస్ రోడ్ లో భోగవల్లి బాపయ్య అన్నపూర్ణమ్మ కళ్యాణ మండపం నందు జరుగుతున్న జిల్లా మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలతోవెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమైక్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు , నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ , నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు , అధికారి అనంత రామారావు , మరియు బొల్లా నారాయణ విఠల్, తిరుమాని హేమంత్, తాడివాడ రమేష్, పెంద్రా శ్రీను, యర్రంశెట్టి నాగేశ్వరరావు, బళ్ల శ్రీను, పాల రాంబాబు, పావురాల దేశీయ్య, నాగిడి రాంబాబు, నక్క ఆనంద్,జక్కం కాశి, తదితరులు పాల్గొన్నారు

# రోగులకు పాదరక్షలు పంపిణీ



**నరసాపురం, ప్రభాతవార్త :** ప్రశాంతి కాలనీ, గ్రేస్ గోయల్ కాలనీ యందు నివసిస్తున్న కుష్టు రోగులను, జిల్లా అడిషనల్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్ డా. భాను నాయక్ సందర్శించి, 40 మంది రోగులకు ఏడాదికి రెండు సార్లు మైక్రో సెల్యూలర్ రబ్బర్ తో తయారు చేయబడిన చెప్పులను అందజేయటం జరుగుతుందని తెలియజేశారు. అరికాళ్లలో తిమ్మిర్లు, పుండ్లు ఉన్న వారికి ఈ చెప్పులు చాలా బాగా ఉపకరిస్తాయని తెలియజేశారు. అవకాశం ఉన్నవారికి ఉచితం గా వంకర్లు తిరిగిన చేతి వేళ్ళు కు, కాలి వేళ్ళకు ఆపరేషన్ ద్వారా సరిచేసి రూ .15000/- అందజేయటం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా వికలాంగత్వం తో కూడిన రోగులకు 6000/- పెన్షన్ అందరికీ వస్తుందా లేదా అని ఆరా తీశారు. డి. పి.ఎం. ఒ జక్కంపూడి రామ ప్రసాద్ మాట్లాడుతూ మిపరిసరాలలో గాని, మీ ఇంట్లో ఎవ్వరికైనా కొత్తగా ఒంటిపై మచ్చలు వచ్చిన ఎడల ఆలస్యం చేయకుండా మీకు అందుబాటు లో ఉండే ఆశల ద్వారా హాస్పిటల్ కి వెళ్ళి పరీక్ష చేయించుకుని, అవసరమైతే ఆరు నుండి ఏడాది కాలానికి మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా మందులు వాడి రోగం తొలిదశలోనే తగ్గించుకోవాలని, అశ్రద్ధ చేస్తే వికలాంగులుగా మారే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఒ చవాకుల త్రిమూర్తులు పి.ఎం. ఒ. రమేష్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నకుమార్, ఏ.ఎన్. ఎం మరియు ఆశాలు పాల్గొన్నారు.

# మండల పార్టీ పదవి బీసీలకే కేటాయించిన మంత్రి
## - నాడు వార్త చెప్పిందే వాస్తవమైంది



చాట్రాయి, మే 24, ప్రభాతవార్త : చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఎట్టకేలకు మంత్రి పార్థసారథి బీసీలకే కేటాయించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు చాటాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి దక్కలేదంటూ ఈసారైనా దక్కుతుందా అని ప్రభాతవార్త ఇటీవల శీర్షిక ప్రచురించిన విషయం విధితమే. మంత్రి బీసీ కావడంతో ఈసారైనా చాట్రాయి మండలానికి బీసీలకు అవకాశం ఇస్తారని ఆశతో బీసీలు ఎదురుచూస్తున్నారని ప్రభాతవార్త వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై స్పందించిన మంత్రి పార్థసారథి బీసీలకే కేటాయించే గౌడ కులస్తులకు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో చాట్రాయి మండలంలో ఉన్న బీసీలలో ఆనందం వ్యక్తం అయింది. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అని చెప్పుకోవడమే తప్ప బీసీలకు ప్రాధాన్యత ఇవ్వటం లేదనే విషయాన్ని మంత్రి దృష్టికి వెళ్లడంతో బీసీలు అధికంగా ఉన్న చాట్రాయి మండలాన్ని పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించారు. అయితే శనివారం నూజివీడు మంత్రి కార్యాలయంలో అభిప్రాయ సేకరణ చేసేందుకు చాట్రాయి మండలం నేతలను మంత్రి పిలిచారు. గౌడ కులస్తుల లో జనార్ధన వరం మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావు, ఆరుగొలను పేట మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, ఆరుగొలను పేట మాజీ ఉపసర్పంచ్ పానుగళ్ళ కోటేశ్వరరావులు, తల్లాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ పోటీలోకి దిగారు. దీంతో మంత్రి ఎన్నికల పరిశీలకులను చాట్రాయి మండలంలోని అన్ని గ్రామాల నాయకులను అభిప్రాయ సేకరణ చేయాల్సిందిగా ఆదేశించడంతో శనివారం అభిప్రాయ సేకరణ ముగిసింది. అయితే వీరిలో ఎక్కువమంది ఎవరికి మొగ్గు చూపారా అనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. మండలంలో గ్రూపు రాజకీయాలు ఉండగా ఏ గ్రూపు ఎవరికి సపోర్ట్ చేశారనే విషయం గోప్యంగా ఉండటంతో మండల అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, పానుగళ్ల కోటేశ్వరరావు ల మధ్య పోటీ ఎక్కువగా జరిగినట్టు తెలుస్తోంది. అధ్యక్ష పదవి వీరిద్దరిలోనే ఒకరికి దక్కే అవకాశాలు కనబడుతున్నాయి.

# కాళ్లలో అన్న సమారాధన

**కాళ్ళ మే,24 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన కాళ్ళ చిన పాపాయి చెరువు వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. హనుమత్ జయంతి సందర్భంగా దాతలు భక్తులు గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన వారికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు.

# అవిశ్వాస తీర్మానంపై సమావేశం

**కాళ్ళ మే 24 (ప్రభాతవార్త):** మండలంలోని ఎల్ఎన్ పురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అవిశ్వాస తీర్మానంపై శనివారం భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఉపసర్పంచ్ శ్రీనివాస్ పై అవిశ్వాస తీర్మానం కోరుతూ పలువురు వార్డు మెంబర్లు ఇచ్చిన ఫారం -04 పై నిర్వహించిన సమావేశంలో పదిమంది వార్డు సభ్యులకు ఏడుగురు సభ్యులు ఉపసర్పంచ్ శ్రీనివాస్ కి వ్యతిరేకంగా ఓటు వేశారు. దీనితో ఉపసర్పంచ్ తన పదవిని కోల్పోయినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డీ.ఏల్.పి.ఓ. బాలాజీ, ఈ.ఓ.పి.ఆర్డీ. భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి కె.కమల, సర్పంచ్ తానింకి నాగరాజు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# మద్దిలో ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణం



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి ఉదయం గం 5.30 ల నుండి ప్రభాత సేవ, నిత్య అర్చన,నిత్య హోమం, బలిహరణలు అనంతరం ఉ. గం. 9 లకు ఉ పాలయం వద్ద శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కల్యాణమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ముఖమండపముపై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అర్చక స్వాములు శ్రీస్వామి అమ్మవార్లను వేదికపై ఆశీనులను చేసి, వైఖానస ఆగమ శాస్త్రబద్దంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం గం.6 ల నుండి సాయంకాల హోమములు, మహాశాంతి హోమం, బలిహరణలు నిర్వహించారు. ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం గం.5 నుండి ప్రభాత సేవ,నిత్య అర్చన ప్రధాన హోమములు, మహాపూర్ణాహుతి, దీక్షా విరమణ అనంతరం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి అభిషేకం,ధ్వజావరోహణ, చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం గం.7 ల నుండి శ్రీ స్వామి వారి ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

# లలిత కళలతోనే సామాజిక చైతన్యం



భీమవరం మే 24 ప్రభాతావార్త: మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించుకోవాలని, లలిత కళలతోనే సామాజిక చైతన్యమని సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు డా చేగొండి సత్యనారాయణ మూర్తి అన్నారు. భీమవరం ఛాంబర్ అఫ్ కామర్స్ భవనంలో కళా సంస్థలు, సంగీత, సాహిత్య, కవిత, ఆధ్యాత్మిక రంగాల వారి సమక్షంలో శనివారం సంస్కార భారతి జిల్లాశాఖను ప్రారంభించి సంస్కార భారతి బ్రోచర్ ను ఆవిష్కరించారు. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 1981లో ఆగ్రా కేంద్రంగా ప్రారంభమైన సంస్కార భారతి గత నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా వందలాది శాఖలతో విస్తరించిందన్నారు. లలిత కళల ద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న భారతీయ సేవా సంస్థ సంస్కార భారతి అని అన్నారు. గన్నాబత్తుల శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి, ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు భావితరాలకు కళల ద్వారా తెలియజెప్పాలని సంస్కార భారతి చేస్తున్న ప్రక్రియ అని అన్నారు. భీమవరంలో అన్ని రంగాల వారితో ఒక సంస్కార భారతి శాఖను ఏర్పాటు చేస్తామని అన్నారు. భీమవరంలో త్వరలో అన్ని పాఠశాల, కళాశాలలో సంస్కార భారతి యూనిట్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.

# సైబర్ నేరాల గురించి తెలుసుకోండి - చాట్రాయి ఎస్సై రామకృష్ణ



చాట్రాయి, మే 24, ప్రభాతవార్త: ఆన్లైన్ లో యాపిల్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేస్తున్నారని దీని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చాట్రాయి ఎస్సై రామకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని సోమవరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేక్ కాల్స్, ఓటిపిల పేరుతో సైబర్ నేరాళ్లు ప్రజల నుండి పైకాన్ని స్వాహా చేస్తున్నారని ఆ ఉచ్చులో పడద్దని అని చెప్పారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో 112 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 1972 కు కాల్ చేయాలని ఆయన చెప్పారు. వర్షాకాలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు దగ్గర పని చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఇంటి వద్ద ఆదమరచేటప్పుడు చెరువుల వద్దకు వాగుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందని చెప్పారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా ప్రమాదానికి దారి తీస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు యర్రోజు రాంప్రసాద్, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై జి ఎం ఎస్ కే లకు అవగాహన కార్యక్రమం



పెనుమంట్ర, మే-24, (ప్రభాతవార్త): మండల కేంద్రం పెనుమంట్ర ఐసిడిఎస్ కార్యాలయంలో జి ఎం ఎస్ కే లకు బాల్యవివాహల నిషేధ చట్టం, పోక్సో, పోష్ చట్టాలు, బాలల హక్కులు, చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి బి.సుజాతరాణి తెలిపారు. ఈ సందర్భంగా కిషోరి వికాసం కార్యక్రమంలో సింగిల్ పేరెంటు అయిన బాలురు, బాలికలను జి ఎం ఎస్ కే లు గుర్తించి కిషోరి వికాసం గ్రూపులలో చేర్చాలని తెలిపారు. కిషోరి వికాసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను సమ్మర్ క్యాంపెనింగ్ ప్రోగ్రాంల గురించి గ్రామీణ మహిళా సంరక్షణ కార్యదర్శులతో చర్చించారు. విలేజ్ లెవెల్ చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీలు ప్రతినెల మొదటి శుక్రవారం మరియు మూడవ శుక్రవారం మీటింగ్ ఏర్పాటు చేసుకొని వలనరబుల్ చిల్డ్రన్ ని గుర్తించాలని తెలియజేశారు. మీటింగ్ మినిట్స్ అన్నీ కూడా క్వాలిటీగా ఉండాలని కమిటీ సభ్యులు 11 మంది కూడా యాక్టివ్ గా ఉంటూ వలనరబుల్ చిల్డ్రన్ ని డ్రాప్ అవుట్ చిల్డ్రన్ ని గుర్తించి పాఠశాలలో తిరిగి చేర్పించాలని జిఎంఎస్ కే లకు తెలియజేశారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలియజేసినారు. కిషోరి వికాసం కార్యక్రమాలకు ఎక్కువమంది కిషోరి బాలికలు హాజరయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. బాల్య వివాహాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్య వివాహం వలన కలిగే నష్టాలను తెలియజేసి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని జిఎంఎస్కే లకు తెలియజేశారు ఒకవేళ బాల్య వివాహం జరిగితే జీరో ఎఫ్. ఐ. ఆర్ చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అంగర కృష్ణకుమారి, సంరక్షణ అధికారి మమత, సామాజిక కార్యకర్త సర్వర్, ఆచంట పెనుగొండ పెనుమంట్ర జి ఎస్ ఎస్ కే లు సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఆంగ్ల వ్యాకరణం పై అవగాహన



పెనుమంట్ర, మే-24, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా 26వ రోజు విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయులు పి. సువర్ణ గౌరి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఆంగ్ల వ్యాకరణం గురించి చెప్పడం జరిగిందని గ్రంథాలయ మాస్టర్ పి.టి. శివ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల చేత చదవడం అంటే మాకు ఎంతో ఇష్టం అనే కార్యక్రమం చేత పిల్లల చేత గ్రంథాలయంలో కధలు, భక్తి, పుస్తకాలు, చదవడం మరియు రాయడం నేర్పించడం జరిగిందన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో కె.సత్యనారాయణ, వి. రవి,యస్. మూర్తి, యస్. జ్యోతి, కె. కార్తికేయ, బి. హాసిని, కె. భవ్య శ్రీ సాయి లక్ష్మి, జి. నాగ కార్తిక్ రెడ్డి, జి.ప్రవీణ్ రెడ్డి, వై. కృష్ణ తదితర పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంథాలయ సిబ్బంది కలిసి నిర్వహించడం జరిగిందని కుమార్ తెలిపారు.

## వైకాపా పిఏసి సభ్యులుగా చెరుకువాడ ఎంపిక



పెనుమంట్ర, మే-24, (ప్రభాతవార్త): వైకాపా అడ్వైజర్ కమిటీ మెంబర్ గా (పిఏసి), మాజీ మంత్రి, ఆచంట మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా శనివారం మర్తుపాలెం లోని వైసీపీ కార్యాలయం లో శ్రీ రంగనాథరాజుని వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలసి అభినందనలు తెలిపి, పూలమాలలు వేసి సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఆచంట నియోజకవర్గానికి తగిన గుర్తింపునివ్వడం అభినందనీయమని నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తుల తో పోటెత్తిన వెంకటేశ్వర స్వామి ఆలయాలు

అత్తిలి - మే24( ప్రభాత వార్త ): అత్తిలి మండలంలోని ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు.అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో స్వామి వారికి తోమాల సేవ , కర్పూర తిలక ధారణ కార్యక్రమాలు , అర్చనలు జరిపారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.

## పార్టీ అభివృద్ధికి సహకరించండి

అత్తిలి - మే 24 ( ప్రభాత వార్త ):.తణుకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన పెన్మెత్స కృష్ణంరాజు ను, అత్తిలి మండలం బల్లి పాడు కు చెందిన ప్రగడ కోట సత్యం ను వారి స్వగృహం నందు తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిర్సిపో రామకృష్ణ కలిశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. అమూల్యమైె సలహాలు ఇచ్చి పార్టీ భలోపేతానికి తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు .

## పెద్ద బాల శిక్ష విజ్ఞాన సర్వస్వము .



అత్తిలి – మే 24 ( ప్రభాత వార్త ): పెద్ద బాల శిక్ష విజ్ఞాన సర్వసమని విద్యార్థులు చిన్నతనం నుండి పెద్ద బాల శిక్షను చదవటం అలవర్చుకోవాలని రిసోర్స్ పర్సన్ బండి నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ మాట్లాడటం, నీతి కథలను చెప్పటం పై అవగాహన కల్పించారు. విలువలతో కూడిన జీవనం పెద్ద బాల శిక్ష ద్వారా నేర్చుకోవాలన్నారు. గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు ,రిటైర్డ్ గ్రంథ పాలకుడు గంధం శేష వేంద్రరావు, వి. లక్ష్మణరావు ,ఎం. దుర్గా ప్రసాద్ , దివ్య సత్యశ్రీ ,గాయత్రీ , ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతన బకాయలు చెల్లించాలి.

అత్తిలి – మే 24 ( ప్రభాత వార్త ):పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. బళ్ళ చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా అత్తిలి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిశారు. గత రెండు మాసాలుగా చేసిన పనికి వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని, రెండు ఫోటోలు మస్తర విధానం వలన ఉదయం 6 గంటలకు కిలోమీటర్ల దూరం నడిసి వెళ్లి పని చేయడం ఒక ఎత్తు అయితే పని చేసిన తర్వాత రెండవ మస్టర్ ఫోటో కోసం 11. గంటల వరకు ఎండలో వేసి చూడడం మరొక ఎత్తని ఈ విధానం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని కూలీలు వీరభద్రరావుకి చెప్పి వాపోయారు. అనంతరం వీరభద్ర రావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వాలు ఇటువంటి దుర్మార్గమైన విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ నుండి కూలీలను దూరం చేసి కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు దారి మళ్లించాలని ప్రయత్నం చేస్తుందని ఆయన వివరించారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు కూలీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌరుచంద్రకళ,వీరవల్లి విజయలక్ష్మి, గుత్తుల హేమ,బొక్క వరలక్ష్మి,కాంత్రేగుల ఉమామహేశ్వరి,బొంతు శ్రీను,చేబ్రోలు వెంకటలక్ష్మి, బొంతు సీతారత్నం,మట్టపర్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశం.

అత్తిలి –మే 24( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జూన్ 5 న మండల అధ్యక్షుడు మక్కా సూర్యారావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ పి. . శ్యామ్యూల్ తెలిపారు. మండలం లోని ఎంపిటిసి లు , సర్పంచులు , అధికారులు పాల్గొనాలని కోరారు.

## హాస్పటల్ అభివృద్ధి కమిటీలో బిజెపికి ప్రాతినిధ్యం లేదు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త ఎంతో ప్రతి ప్రతిష్టాత్మకంగా ఉన్న జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉన్న హాస్పటల్ అభివృద్ధి కమిటీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా బిజెపికి ప్రాతినిధ్యం కల్పించలేకపోవటం వల్ల బిజెపి నుండి తీవ్రంగా ఖండిస్తూ ఉన్నామని జిల్లా ఉపాధ్యక్షురాలు పీసుపాటి వెంకట రామలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు స్వయంగా తెలుగుదేశం పార్టీ పెద్దల హాస్పిటల్ అభివృద్ధి కూటమిలో బిజెపి నుండి ఒక వ్యక్తి ఉండాలని ఒకటి నాలుగు సార్లు మాకు ఫోన్ చేసి మా నుంచి దరఖాస్తులు అందుకొని బిజెపి పార్టీకి చెందిన మంత్రి ఉన్న వైద్య ఆరోగ్య శాఖలో జంగారెడ్డిగూడెంలో ప్రజా సమస్యల పట్ల నిరంతరం దూకుడుగా చురుకుగా పనిచేస్తున్న బిజెపి క్యాడర్ను విమర్శించి తెలుగుదేశం జనసేనతో భర్తీ చేయడం పూర్తిగా ఖండించదగ్గ విషయమని ఇది బిజెపి ప్రాతిథ్యం కల్పించకూడదు అనే ఉద్దేశంతోనే చేసినట్లుగా ఉందని ఆమె విమర్శించారు వారు కావాలనే చేస్తున్నారా ఉద్దేశపూర్వకంగా చేశారా లేదా మమ్మల్ని వాడుకొని వదిలేయాలి అనే అనే చేశారు అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు భవిష్యత్తులో కో–ఆపరేటివ్ సొసైటీలోని , గ్రంథాలయాల్లోని, దేవాలయాల్లోని బిజెపికి తగు ప్రాతినిధ్యం కల్పించకపోయినట్లయితే బిజెపి తీవ్ర నిరసన వ్యక్తం చేయవలసి ఉంటుందన్నారు ఇంతటి చర్యల వల్ల కూటమికి బలగం ఏర్పడే అవకాశం కూడా ఉందన్నారు. మీరు పట్టణ గ్రామాల్లో సమన్వయం చేసుకోకపోతే ఏకంగా ముంచుకు వెళతారని ఆమె నిలదీశారు అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యం మంత్రి ఉపముఖ్యమంత్రి ఫోటోలతో పాటు ప్రధాన నరేంద్ర మోడీ ఫోటో కూడా ఉండాలని బిజెపి ఉపాధ్యక్షురాలు పి.వి.రామలక్ష్మి డిమాండ్ చేశారు.

## లక్కవరంలో పేకాట స్థావరం పై దాడి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని లక్కవరంలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై లక్కవరం పోలీసులు దాడి చేసి రూ.7,380 రూపాయలు నగదుతో పాటు నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేసారు.

## ఉపాధి పథకం ద్వారా కూలీలకు మరింత ఉపాధి

పోడూరు, మే–23, ప్రభాతవార్త: పోడూరు మండలంలో ఉపాధి హామీ పథకంలో ఇరిగేషన్ కెనాల్స్, డ్రైన్స్ త్రవ్వకంతో ఇటు కూలీలకు ఉపాధి మరియు డ్రైన్ల ప్రక్షాళన జరుగుతుందని, తద్వారా కూలీలకు మరింత ఉపాధి చేకూరుకుందని మండల అడిషనల్ ప్రోగ్రాం అధికారి కోట బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వద్దిపర్రు గ్రామం నందు తాడేరు డ్రైన్ పూడిక తీయుట వలన గట్లు పటిష్టం గాను, ముంపు ప్రాంతం వైపు గట్లపై మట్టి వేయుట వలన గట్లు బలముగా ఉండుటకు అవకాశం ఉంది అని, ఈ డ్రైన్ లో మేటలు వేసుకుపోయిన మట్టిని తొలగించి గట్లను పటిష్టం చేస్తున్నట్టు తెలిపారు. ఈ పని గ్రామానికి ఎంతో ఉపయోగకరముగా ఉన్నదని రైతులు కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలం వ్యాప్తంగా 20 కిలోమీటర్ల మేర కాలువలు డ్రైన్లు పూడిక తీయుట పనులు ముమ్మరంగా జరుగుతున్నవని, వీటి ద్వారా 20వేల పని దినాలు అదనంగా శ్రమ శ్రామికులుకు కల్పించ బడుతుందని తెలిపారు.

## పరామర్శ

పెనుగొండ, మే–24, ప్రభాతవార్త: పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామం లో. పెన్మెత్స వెంకట సత్య సూర్య గోపాల రాజు (మునసూబు) ఇటీవల స్వర్గస్థులైన్నారు. వారి కుటుంబన్ని శనివారం ఆచంట నియోజకవర్గ మాజీ మంత్రి, మాజీ శాసన సభ్యులు చేరుకువాడ రంగనాధ రాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులిదిండి వేంకటేశ్వరావు, వేగిరాజు శ్రీనివాసు రాజు, చేకూరి నరసింహ రాజు, దిడ్ల వెంకట్రావు, కోలాటి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి సహకరించండి. .



అత్తిలి – మే 24 ( ప్రభాత వార్త ):.తణుకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఇరగవరం మండలం గ్రామానికి చెందిన రేలంగి పెన్మెత్స కృష్ణంరాజు ను, అత్తిలి మండలం బల్లి పాడు కు చెందిన ప్రగడ కోట సత్యం ను వారి స్వగృహం నందు తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిర్సిపో రామకృష్ణ కలిశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. అమూల్యమైె సలహాలు ఇచ్చి పార్టీ భలోపేతానికి తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు .

# గ్రంథాలయంలో క్విజ్ పోటీల నిర్వహణ

## కంటి ప్రాధాన్యతను వివరించిన డాక్టర్ సాంబమూర్తి

### - ఉత్సాహంగా సాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు






**నరసాపురం.... ప్రభాతవార్త** : స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ కేజీ ఎస్ ఎల్ కుమారి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. శనివారం సుధీర్ మోహన్ క్విజ్ పోటీలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. సీనియర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ దువ్వూరి సాంబమూర్తి కంటి లోపల ఉండే పొరలను నేత్ర ప్రాధాన్యతను దృశ్యశ్రవణ యంత్రం ద్వారా ఎంతో వివరంగా వెలిబుచ్చారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ మిమిక్రీ ఆర్టిస్టు భట్టిప్రోలు రంగినేడి సుబ్బారావు రౌతుల రామ్మోహన్ సూర్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం అనుమానంతో సన్నిహితుని హత్య....




భీమవరం మే 24 ప్రభాతవార్త : తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు, దొంగతనం చేశాడు అన్న అనుమానంతో వై. కోటేశ్వరరావు( బాబీ) అనే బొమ్మల వ్యాపారి, ఆటో డ్రైవర్ తనకు సన్నిహితుడిగా ఉండే మరో ఆటో డ్రైవర్ కాటూరి దుర్గారావు (28) ను హత్య చేశాడని భీమవరం డిఎస్పి రావూరి గణేష్ జై సూర్య తెలిపారు. శనివారం ఉదయం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వన్ టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై కృష్ణాజీ తో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాటూరి దుర్గారావు హత్యకు సంబంధించి వివరాలను తెలియజేశారు. భీమవరం మూడవ పట్టణం చినరంగనిపాలెంలో ఉండే మృతుడు దుర్గారావు ఈనెల నాలుగవ తేదీ నుండి కనిపించకుండా పోయాడని తమకు లభించిన సమాచారం మేరకు కాటూరి దుర్గారావు సోదరుడు కాటూరి నాగరాజు ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి మాట్లాడడంతో తన సోదరుడు దుర్గారావు అదృశ్యంనకు సంబంధించి నాగరాజు తమకు ఈనెల 21వ తేదీన వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. హత్యకు గురైన దుర్గారావు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడని కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య దుర్గారావును విడిచిపెట్టి పుట్టింటికి వెళ్ళిపోయిందని అప్పటి నుండి మృతుడు ఒంటరిగానే ఉంటున్నాడని డిఎస్పీ తెలిపారు. ఈ మధ్య కాలంలో రెండు సంవత్సరాల క్రితం దుర్గారావుకు అదే ప్రాంతంనకు చెందిన యల్లా కోటేశ్వరరావు ( బాబీ)తో పరిచయం ఏర్పడిందని బాబీ కూడా ఆటోడ్రైవర్ అని వివిధ సంతలు ,తిరునాళ్ళలో బొమ్మల వ్యాపారం చేస్తూ ఉంటాడని తెలిపారు కోటేశ్వరరావు కూడా తన మొదటి భార్య నుండి విడిపోయాడని అనంతరం షేక్ మేరీని వివాహం చేసుకున్నాడన్నారు. మొదటి భర్త వలన కలిగిన ఇద్దరు సంతానం మేరీకి ఉన్నారన్నారు .ఒక కుమారుడికి 17 సంవత్సరాలు ,మరో కుమారుడికి 15 సంవత్సరాలని అయితే వారు తల్లితో ,సవతి తండ్రితో కలిసి చినరంగనిపాలెంలో ఉంటున్నారని డిఎస్పి జై సూర్య తెలిపారు. ఈనెల 4వ తేదీన ఫిర్యాది నాగరాజు తన భార్యకు దశదినకర్మ జరుగుతున్న సందర్భంగా యల్లా కోటేశ్వరరావు అతని కుమారుడు జాన్ లు అక్కడికి వచ్చి దొంగతనం ఆరోపణలతో దుర్గారావును వారితో పాటు తీసుకెళ్లారన్నారు. దుర్గారావును తమ నివాసమునకు తీసుకువెళ్లి అదే రోజు ముద్దాయిలు దుర్గారావు పై తీవ్రంగా దాడి చేశారన్నారు. దుర్గారావు కాళ్లు చేతులు కట్టేసి నోటిలో గుడ్డలు పెట్టి ఎరువుల సంచులతో కుట్టిన పెద్ద సంచిలో అతనిని ఉంచి 4 వ తేది రాత్రి ఆటోలో దుర్గారావు ను ముద్దాయి సొంత ఊరు అయిన రావులపాలెం సమీపంలోని వెదురేశ్వరం తీసుకు వెళుతూ మార్గ మధ్యంలో దుర్గారావు చనిపోయి ఉంటాడని అతనిని ఎక్కడో ఒకచోట పడవేద్దామని ముద్దాయిలు అనుకున్నారన్నారు వెదిరేశ్వరం వద్దకు వెళ్లి ముద్దాయిలు దుర్గారావు చనిపోయాడో లేదో చూద్దాం అని ఆటోలో వెనుక ఉన్న సంచిని చూడగా దుర్గారావు చావకుండా ఇంకా కొట్టుకుంటూ శబ్దాలు చేస్తూ ఉన్నాడని దీంతో ముద్దాయిలు అక్కడ ఆ సంచిని విప్పి దుర్గారావు నోటిలో గుడ్డలు బాగా కుక్కి అరవకుండా నోటికి తాడు కట్టి సంచి మూతిని మరల గట్టిగా బిగించి కట్టి ఆటో కేసి బలంగా సంచిని కొట్టారన్నారు ఆ దెబ్బతో దుర్గారావు చనిపోయాడని దీంతో దుర్గారావు శవాన్ని ముద్దాయిలు వెదిరేశ్వరం తమ సొంత ఇంటికి తీసుకువెళ్లి అక్కడ శవాన్ని చిన్నగా వంచి తాడుతో కట్టి ఇంకొక సంచిలో మూటగట్టి శవాన్ని మొదటి ముద్దాయి కోటేశ్వరరావు మూడో ముద్దాయి మోటార్ సైకిల్ పై జొన్నాడ గ్రామంలోని కోటిపల్లి కాలువ వద్ద కు తీసుకువెళ్లి అక్కడ ఉదయ్ డన్ రిసార్ట్స్ దగ్గరలో శవాన్ని మూటతో సహా కోటిపల్లి కాలవలో పడవేసి ఇంటికి వచ్చేసారన్నారు . తాము మృతదేహాన్ని గుర్తించి మృతదేహం దొరికిన ప్రదేశం లోనే పంచనామా, పోస్టుమార్టం నిర్వహించామన్నారు. ప్రథమ ముద్దాయి యల్లా కోటేశ్వరరావు అలాగే హత్య తో ప్రమేయం ఉందని భావించిన షేక్ మేరీని అరెస్టు చేసామన్నారు. మూడవ ముద్దాయి మైనర్ కావడంతో దానికి సంబంధించి విచారణ చేస్తున్నామని డిఎస్పి జయ సూర్య తెలియజేశారు. హత్యకు వినియోగించిన రాడ్ ను, సుత్తిని ,సంచిని, మృతుడి సెల్ ఫోన్ ను ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో ప్రదర్శించారు

## మున్సిపాలిటీలోని ప్రజలందరూ పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: మున్సిపాలిటీ ప్రజలందరూ పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకొని, వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ సిహెచ్ నాగ నరసింహారావు సూచించారు. ఏలూరు జిల్లా పరిధిలోని ఏలూరు కార్పొరేషన్,జంగారెడ్డిగూడెం, నూజివీడు పురపాలక సంఘాలు, చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్లు వివిధ విభాగాల అధికారులతో శుక్రవారం సాయంత్రం జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీ నాగ నరసింహారావు మాట్లాడుతూ పురమిత్ర యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి వీలు ఉంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సామూహిక మురుగు రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న డ్రైనేజీల్లో పూడిక తీత పనులు పూర్తి కాకపోవడంతో ఇంజనీరింగ్ అధికారులను ఆయన ప్రశ్నించారు. పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సుల రుసుములు వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆయా విభాగాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అధిక్రమించి నిర్మించిన భవనాలపై, కట్టడాల యజమానులపై చార్జిషీట్లు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు సిబ్బంది సక్రమంగా చెయ్యకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు. ఏజి ఆడిట్ సక్రమంగా లేదని చేయని,చేయని వారికి నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు. పట్టణాల్లో ప్రతి అరకిలోమీటర్ కు ఒక పబ్లిక్ టాయిలెట్ ను నిర్మించాల్సిందన్నారు. సమావేశంలో ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ భాను ప్రతాప్, జంగారెడ్డిగూడెం కమిషనర్ కె.వి.వెంకటరమణ,చింతలపూడి కమిషనర్ రాంబాబు,తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో భారీ చోరీ, నగదు, వెండి చోరీ,



జీలుగుమిల్లి, మే–24, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో శనివారం మధ్యాహ్నం ఓ ఇంట్లో దొంగలు పడి నగదు, వెండి వస్తువులు అపహరించకపోయిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు సాధు చెన్నారావు తెలిపిన వివరాలు ప్రకారం..,ఇంట్లో పనులు ముగించుకొని ఇంటికి తాళం వేసి చెన్నారావు తన భార్యతో పాటు స్థానికంగా మరోచోట ఉన్న తమ ఎరువులు దుకాణానికి వెళ్లారు. సాయంత్రం చెన్నారావు పనిమీద ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి, బీరువాలో ఉన్న రూ. 4.00 లక్షలు నగదు, వెండి వస్తువులు దొంగలు ఎత్తుకుపోయినట్లు గుర్తించాడు. విషయాన్ని జీలుగుమిల్లి పోలీసులకు తెలియపరచగా సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## అన్నివర్గాల ప్రజలు యోగాపై శ్రద్ధ పెంచుకోవాలి



భీమవరం మే 24 ప్రభాతవార్త : జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలకు యోగాను సరైన క్రమ పద్ధతిలో బోధించేలా యోగ శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రారంభించిన యోగా మంత్లో భాగంగా 100 మంది మాస్టర్ ట్రైనీలకు యోగా శిక్షణా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా శనివారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియం నందు ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా 100 మందికి జిల్లా వ్యాప్తంగా శిక్షణ యోగా నిపుణులతో శిక్షణను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అంశాన్ని ప్రాక్టికల్ గా శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. మీరు క్రమ పద్ధతిలో నేర్చుకున్నది గ్రామస్థాయిలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, వారికి సరైన శిక్షణను అందించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. గ్రామస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఒక్కో సచివాలయం పరిధిలో 7 గురిని ఎంపిక చేసి, వీరికి ఆదివారం శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరి ద్వారా బ్యాచ్కు 50 మంది చొప్పన గ్రామాల్లో విడతల వారీగా యోగా శిక్షణా కార్యక్రమం జరుగుతుందనీ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నారు. దీనిలో భాగంగా మండలాలు, మున్సిపాల్టీల్లో భారీ ఎత్తున ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పారావు, డిఇఓ ఇ.నారాయణ, మాస్టర్ ట్రైనర్స్, పీఇటి లు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమోషనల్ మూవీ 'భైరవం'

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తు తోంది. ఈ నేపథ్యంలో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **ఈ సినిమాకి దర్శకుడిగా విజయ్‌ని ఎంచుకోవ డానికి కారణం?** నాకు కమర్షి యల్ హీరోగా మంచి పేరు వచ్చిం ది. తర్వాత కొన్ని స్టైలిష్ సినిమాలు చేయడం జరిగింది. అప్పుడు మాస్ కనెక్ట్ అవుతున్నారా లేదా అనే ఆలోచన ఉండేది. అందరూ రిలేట్ చేసుకునే ఒక రూరల్ స్టోరీ చేయాలని ఉండేది. అలాంటి సినిమా కోసం చూస్తున్నప్పుడు ఈ కథ దొరికింది. ఈ కథని మన సెన్సిబిలిటీస్‌కి తగ్గట్టు ప్రజెంట్ చేసే గల దర్శకుడు విజయ్ అనిపించింది. నేను కూడా కొన్ని రీమిక్స్ చేశాను. **రోహిత్, మంచు మనోజ్ క్యారెక్టర్స్ గురించి?** రోహిత్, మనోజ్ ఇద్దరు కూడా చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ముందు రోహిత్‌కి కలిసి ఈ క్యారెక్టర్ గురించి ఆయనకు చెప్పిన వెంటనే అంగీకరించారు. తర్వాత మిరాయ్ పోస్టర్లో మనోజ్‌ని చూసి ఆ క్యారెక్టర్‌కి మనోజ్ అయితే బాగుంటుందని ఆయనని సంప్రదించాం. ఆయనకు కూడా కథ నచ్చింది. ఈ కథకి వారిద్దరూ పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యారు. ఈ కథకి ఇద్దరు కూడా చాలా ఎక్సైట్ అయ్యారు. **అతిథి శంకర్ గురించి?** అతిథి శంకర్ వెరీ నైస్ పర్సన్. వెరీ ఎనర్జిటిక్. మా అందరితో కలిసిపోయింది. తను చాలా మంచి యాక్టర్ అవుతుంది. తను మంచి సింగర్, డాన్సర్. చాలా టాలెంటెడ్. **ట్రైలర్‌లో ఒక పూనకం షాట్ ఉంది కదా.. దాని గురించి చెప్పండి?** నాకు మెయిన్‌గా నచ్చిన పార్ట్ అది. కథలో దాన్ని చాలా అద్భుతంగా వాడడం జరిగింది. ఆ సర్ ప్రైజ్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా ఎమోషనల్ ఇంపాక్ట్ ఇచ్చే సినిమా ఇది. ఈ సినిమా ట్రీట్మెంట్ చాలా కొత్తగా ఉంటుంది. మీరు ఒకవేళ తమిళ్ లో వెర్షన్ చూసినా కూడా ఈ సినిమా మీకు చాలా నచ్చుతుంది.



హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

# హైదరాబాద్‌లో 'మెగా157' రెగ్యులర్ షూటింగ్

ఎంటర్‌టైన్‌మెంట్, చరిష్మాతో ప్రేక్షకులను అలరించేందుకు మెగాస్టార్ చిరంజీవి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటిస్తున్న మెగా157 బ్లాక్‌బస్టర్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొం దుతోంది. వరుస విజయాలు అందించిన అనిల్ రావిపూడికి ఇది చిరంజీవితో తొలి చిత్రం కావడం విశేషం. చిరంజీవి అభిమానులు ఎప్పటి నుంచో ఆయనను మళ్లీ పూర్తి స్థాయి హ్యూమరస్ క్యారెక్టర్‌లో చూడాల నుకుంటున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహూ గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రెస్టీజియస్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీమతి అర్చన ప్రజెంట్ చేస్తున్నారు. నయనతార చిరంజీవికి జోడీగా నటిస్తున్నారు. తన అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయాలన్న అనిల్ రావిపూడి నిరీక్షణకు తెరపడింది. హైదరాబాద్‌లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. మొదటి రోజు డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవితో పాటు ఇతర నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అనిల్ రావిపూడి లానే చిరంజీవి కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తాజాగా సంక్రాంతికి





విడుదలైన సంక్రాంతికి వస్తున్నాం ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్‌తో మంచి జోరు మీదున్న అనిల్ రావిపూడి, తన యూనిక్ ప్రమోషన్లతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. టెక్నికల్ క్రూ పరిచయ వీడియో, తర్వాత నయనతార ప్రోమో వీడియో ఆడియన్స్‌ని కట్టిపడేసింది. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. రైటర్స్ ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ స్క్రిప్ట్‌పై వర్క్ చేస్తున్నారు, ఎస్ కృష్ణ కూడా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ: శ్రీమతి అర్చన సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి.

# థియేటర్ల బంద్‌పై తెలుగు ఫిలిం ఛాంబర్ క్లారిటీ

తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఇటీవల వినిపిస్తున్న కొన్ని వార్తలను బేస్ చేసుకుని ఈ మీటింగ్ పెట్టడం జరిగింది. దీనికై ఉదయం 11 గంటల నుండి ఫిలిం ఛాంబర్‌లో ఒక మీటింగ్ నిర్వహిం చాము. ఈ మీటింగ్‌కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హాజర య్యారు. ప్రస్తుతం థియేటర్ల పరిస్థితిపై ఉన్న కొన్ని సమస్యల గురించి చర్చలు జరగాయి. మే 1వ తారీకు నుండి థియేటర్లు మూతపడతాయని వార్త బయటకు వెళ్ళింది. కానీ అలా థియేటర్లు మూసి వేయడం అనేది జరగడం లేదు. అది పూర్తిగా ఊహా గానం మాత్రమే. ఈనెల 30వ తేదీన ఈసీ మీటింగ్ ఉండబో తుంది. ఆరోజు మూడు సెక్టార్లకు నుండి ఒక కమిటీ నిర్మించబోతు న్నాము. ఓ నిర్ణీత సమయంలోనే ఈ సమస్యకు పరిష్కారం వచ్చేలా ఆ కమిటీ పని చేయబోతుంది. దీనికి సంబంధించిన ఎటువంటి వార్తలేనా ఫిలిం ఛాంబర్ ఇంకా అనుసంధాన సంస్థల నుండి బయటకు వస్తే కేవలం ఆ వార్తలను మాత్రమే ప్రచారం చేయండి. అంతేకానీ బయటనుండి వేరే ఇతర వార్తలు ఏమైనా వస్తే వాటిని దయచేసి నమ్మకండి, ప్రచారం చేయకండి. ఎందుకంటే అటువంటి అబద్ధపు వార్తలు కేవలం చిత్ర పరిశ్రమలో అనవసరమైన ఆటంకాలు తీసుకొస్తున్నాయి. అలాగే ఈ విషయంపై అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడతాము. గతంలో కూడా కొన్ని సమస్యలకు ప్రభుత్వంతో కూర్చుని చర్చించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు కూడా చర్చించబోతు న్నాము. చిత్ర పరిశ్రమలో ఎటువంటి కష్టాలు వచ్చిన బయట వారు ఎవరు వచ్చి ఆ కష్టాల నుండి బయటకి తీసుకున్నారు. కేవలం ఇండస్ట్రీ మాత్రమే ఆ కష్టాలను స్వయంగా బయట పడుతుంది. అలాగే ఏదో ఒక సినిమాను టార్గెట్ చేసి థియేటర్లు బంద్ చేస్తున్నారు అనే వార్తను పూర్తిగా ఖండిస్తున్నాము. ఇండస్ట్రీకి మంచి జరిగే విధంగానే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ సమస్యల నుండి బయట పడి ముందుకు వెళ్తాము అన్నారు.





దిశా పటాని నయా లుక్

# 'కట్టలన్' టైటిల్ అనౌన్స్‌మెంట్

బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా కట్టలన్ ను అనౌన్స్ చేశారు. ఇది పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హైయాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పాల్ జార్జ్. కాంతార 2కి సంగీతం అందించిన అజనీష్ లోకనాథ్ ఇప్పుడు షరీఫ్ మహమ్మద్‌తో చేతులు కలిపారు. ఈ సినిమాకి సంగీతంతో అజనీష్ మరోసారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనంగా మారింది. వర్షంలో తడిచిన పేపే, చుట్టూ పడి ఉన్న మృతదేహాలు, ఏనుగు దంతాల మధ్య



నిలబడి వుండటం కథలో ఉండబోయే వైలెన్స్ సూచిస్తోంది. మార్కో స్థాయిని మించి ఉండ బోతోందని సంకేతాలు ఇస్తోంది. జైలర్, లియో, జవాన్, కూలీ లాంటి చిత్రాలకు టైటిల్ ఫాంట్స్ డిజైన్ చేసిన ఐడెంట్ ల్యాబ్స్ ఈ సినిమాకి కూడా టైటిల్ డిజైన్ చేశారు. కంటెంట్, మార్కెటింగ్ పరంగా క్యూబ్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుండగా, పేపే హై ఇంటెన్సిటీ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న తరుణంలో కట్టలన్ నిజంగా ఒక గొప్ప సినీ అనుభూతి కావడంలో సందేహమే లేదు. ఈ సినిమాకి పీఆర్ మార్కెటింగ్ వంశీ శేఖర్.

# 'పరమపద సోపానం' నుంచి లిరికల్ సాంగ్

టాలీవుడ్‌కి అర్ధనారి వంటి హిట్ సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసి మంచి పాపులారిటీ సంపాదించుకున్న అర్జున్ అంబటి ఆ తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షోతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తాజాగా తెప్పసముద్రం వెడ్డింగ్ డైరీస్ వంటి వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ పరమపద సోపానం. అచ్చమైన తెలుగు టైటిల్‌తో తెరకెక్కు తున్న ఈ సినిమా ఓ ఇంటరెస్టింగ్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఎస్.ఎస్. మీడియా సంస్థపై గిడిమిట్ల శివ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గుడిమెట్ల ఈశ్వర్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవరిస్తు న్నారు. అలాగే ఈ సినిమాకు గతంలో పూరి జగన్నాథ్ వంటి దిగ్గజ దర్శకుడికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ పరమపద సోపానం చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లను వేగవంతం చేస్తూ ముందుగా చిన్ని చిన్ని తప్పులేవో అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ వంటి సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. చిన్ని చిన్ని తప్పులేవో పాటకి ఆయన అందించిన ట్యూన్ ట్రెండీగా ఉంది. సింగర్స్ పృథ్వీ చంద్ర, అదితి బావరాజు ఆలపించిన విధానం..



రాంబాబు గోశాల అందించిన సాహిత్యం యువతని ఆకర్షించే విధంగా ఉందని చెప్పాలి. విడుదలైన కాసేపటికే ఈ పాటకి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ లభించింది. సినిమా కూడా ఈ పాటలనే అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు విశ్వసిస్తున్నారు.

# 26న 'డకాయిట్-ఏక్ ప్రేమ్ కథ' గ్లింప్స్ రిలీజ్

అడివి శేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించ బోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయిక నటిస్తోంది. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఒక ఎక్సయి టింగ్ అప్డేట్‌తో వచ్చారు. డకాయిట్ ఫైర్ గ్లింప్స్ మే 26న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో అడివి శేష్ ఇంటెన్స్ లుక్‌లో దూరంగా ట్రైన్, కార్ ఫైర్ యాక్సిడెంట్‌ని చూస్తూ కనిపించడం ఫైర్ గ్లింప్స్‌పై క్యూరియాసిటీని పెంచుతోంది. షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. డకాయిట్ కథ, స్క్రీన్‌ప్లేను శేష్, షనీల్ డియో సంయుక్తంగా రూపొందించారు. హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో షూటింగ్ జరుగుతున్న మూవీ ఆడియన్స్‌కి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.



# సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా 'నిలవే'

సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన నిలవే చిత్రానికి సౌమిత్ రావు, సాయి వెన్నం దర్శకత్వం వహించారు. తాహెర్ సినీ టెక్ సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి పాత్రల్ని పరిచయం చేశారు. సంతోషం, నమ్మకం, అలక, పిలుపు అంటూ అన్ని రకాల ఎమోషన్స్‌కు సంబంధించిన నిలవే పోస్టర్‌లను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్ మాట్లాడుతూ, హీరో సౌమిత్ రావు మాట్లాడుతూ, నిలవే ఓ మంచి మ్యూజికల్ లవ్ డ్రామాగా రాబోతోంది. అంతా కొత్త వాళ్లం కలిసి చేస్తున్నాం. కొత్త వాళ్లు కూడా మంచి చిత్రాలను తీస్తారు. మేం ఎంతో నిజాయితీతో ఈ మూవీని చేశాం. మా కంటెంట్ బాగుందని ఆడియెన్స్ చెప్పాలి. మా సినిమా బాగుందని ఆడియెన్స్ ఫీల్ అయ్యేలా చేయాలని ప్రయత్నిస్తున్నాం. మా మూవీని ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలి. నిజాయితీకి అర్థం ఉంటే అది మా నిలవే సినిమా. మా చిత్రం అందరినీ సర్ ప్రైజ్ చేస్తుంది అని అన్నారు. దర్శకుడు సాయి వెన్నం మాట్లాడుతూ, మా పేర్లు ఎవ్వరికీ



తెలియకపోవచ్చు. మాది చిన్న టీం కావొచ్చు. మాది చిన్న ఐడియా కావొచ్చు. కానీ మా కాన్సెప్ట్, మా సినిమా చాలా పెద్దగా ఉంటుంది. ఇదొక అందమైన ప్రేమ కథ. ఓ వ్యక్తి జీవితంలో జరిగే ప్రయాణమే నిలవే. మ్యూజిక్‌ని లవ్‌తో చూపించాలని అనుకున్నాం. మేం కథ పైన ప్రేమతో ఎంతో కష్టపడి నిలవే చిత్రాన్ని తీశాం. టీజర్ చూస్తే నిజాయతీగా ఉంటుంది. ఎక్స్‌పోజింగ్ లేదని, డైలాగుల్లో బూతులు లేవని, వైరల్ అవ్వదని చాలా మంది చెప్పారు. కానీ మా కంటెంట్ మాత్రమే చెప్పాలని టీజర్ కట్ చేశాం. నిలవే చాలా మంచి సినిమా. అందరూ మా సినిమాకు సపోర్ట్ చేయండి అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ, నిలవే టైంకి నా చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. కానీ నా మీద నమ్మకంతో సినిమాను ఇచ్చారు. ఈ మూవీకి కొత్తమ్యూజిక్‌ను ఇచ్చాం. సినిమా, కథ నుంచే ఇంత మంచి సంగీతం వచ్చిందని నేను నమ్ముతున్నాను. ఈ మూవీని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. మంచి చిత్రానికి అందరూ సపోర్ట్ చేయాలి.

# 'గుర్తింపు' ఫస్ట్ లుక్

స్వస్తిక్ విజన్స్ సమర్పణలో గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో కేజేఆర్ హీరోగా తెన్‌పతియాన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న చిత్రం గుర్తింపు. స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాగా రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా గుర్తింపు చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు. నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మాట్లాడుతూపేదరికంలో ఉన్న ఓ వ్యక్తి.. తన కలల్ని నెరవేర్చు కునేందుకు క్రీడా రంగంలో ఎదిగిన తీరు, క్రీడా రంగంలో గుర్తింపు కోసం పడిన శ్రమ, చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను అందరికీ కనెక్ట్ అయ్యేలా ఎమోషనల్ డ్రామాగా గుర్తింపు సినిమాను రూపొందిస్తున్నా. ఇప్పటికి 85 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంతకు ముందు మా సంస్థలో శివ కార్తికేయన్ చిత్రాన్ని వరుణ్ డాక్టర్ పేరుతో అనువదించి మంచి విజయాన్ని అందుకున్నా. ఇటీవల అశ్విన్ బాబు హీరోగా శివం భజే చిత్రం నిర్మించాను అని తెలిపారు. స్పోర్ట్స్, కోర్ట్ డ్రామాగా రానున్న ఈ గుర్తింపు చిత్రంలో కేజేఆర్, సింధూరి విశ్వనాథ్, విజి వెంకటేష్, రంగరాజ్ పాండే, మన్సూర్ అలీ ఖాన్, రమా, మోహన్ రామ్, ఆంటోనీ, అజిత్ ఘోషి, విమల్, ఇజబెల్లా, షాన్, దీపిక, జానకి, అరుల్ జ్యోతి వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి



సంగీతం: జిబ్రాన్, కెమెరామెన్: ఎ.విశ్వనాథ్, యాక్షన్: పీటర్ హెయిన్, ఎడిటర్: శాన్ లోకేష్, ఆర్ట్ డైరెక్టర్: రాము తంగరాజ్, నిర్మాణం: స్వస్తిక్ విజన్స్, గంగా ఎంటర్టైన్మెంట్స్, దర్శకుడు: తెన్‌పతియాన్.

## ముడతలూ, మచ్చలూ లేకుండా..

30వ పడిలోకి అడుగు పెట్టగానే... వృద్ధాప్య ఛాయలు మొదలై పోయాయని బాధపడేవారే ఎక్కువ. ఈ సమస్య నుంచి బయటపడటానికి ఏవేవో మార్గాలను కనిపెట్టేస్తుంటారు. వాటిలో మాయిశ్చరైజర్ల వాడకం ఒకటి. అయితే, సరైన వాటిని ఎంపిక చేసుకోకపోయినా, రాసుకునే విధానం తెలియకపోయినా... సమస్య మరింత జటిలం అవుతుంది. అసలు దీన్నెలా వాడాలంటే...



* చాలామంది పొడిబారిన చర్మంపై మాయిశ్చరైజర్ రాస్తుంటారు. అలాకాకుండా చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడు మాత్రమే దీన్ని రాయాలి. అప్పుడే ప్రభావవంతంగా పనిచేస్తుంది.
* ఇప్పుడంతా ఉరుకులు, పరుగులే... ఆ కంగారులో దీన్ని రాసుకొని, వెంటనే మేకప్ వేసుకునే వాళ్లే ఎక్కువ. దీనివల్ల చర్మకణాలు మూసుకుపోయి, వృద్ధాప్య ఛాయలు తొందరగా వచ్చేస్తాయట. అందుకే దీన్ని రాసుకున్నాక 1015 నిమిషాలైనా ఆగనివ్వాలి. అప్పుడే అనుకున్న స్థాయిలో ఫలితం ఉంటుంది.
* చాలా మాయిశ్చరైజర్లలో చర్మానికి హాని చేసే రసాయనాలు ఉంటాయి. అందుకే వీటి ఎంపికలో సహజ సిద్ధమైన వాటితో తయారైన వాటికి ప్రాధాన్యత ఇవ్వండి. ఒకవేళ వేరే ఉత్పత్తులు వాడినా... తయారీలో వాడే వస్తువులు, స్థాయిలూ మీ చర్మతత్వానికి సరిపోతాయో లేదో తెలుసుకుని... వైద్యుల సలహా మేరకు తీసుకుంటేనే మేలు.
* చర్మ సంరక్షణలో ముఖానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి... మెడను అలానే వదిలేస్తారు. దాంతో పిగ్మెంటేషన్, ముడతలు పడి... ఎక్కువ వయసు వారిలా కనిపిస్తారు. కాబట్టి ముఖంతో పాటూ మెడకు దీన్ని రాయాలి.
* వాడకంలో పరిమాణమూ ముఖ్యమే. ఏ చర్మతత్వానికి ఎంతమేర మాయిశ్చరైజర్ వాడొచ్చో తెలుసుకోవాలి. అలాకాకుండా, ఎక్కువ, తక్కువ రాస్తే అనుకున్న స్థాయిలో ఫలితాలు ఉండవు ఆ స్కిన్‌ను కాబట్టి మాయిశ్చరైజర్లు అవసరం లేకుండానే వాడేవారు చాలామంది. కానీ దీనికీ ఇవి అవసరమే. □

## లక్ష్య సాధన కోసం కష్టపడి ..



**ప్రసవిమంచిన 14 రోజులకే !**

కలెక్టరు కావాలన్నది ఆమె కల. దాన్ని నెరవేర్చుకోవడానికి చివరగా ఆరోసారి ప్రయత్నం చేసింది. సరిగ్గా పరీక్షకు 14 రోజుల ముందు మగబిడ్డను ప్రసవించింది. అయినా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. 45వ ర్యాంకునూ సాధించిన మాళవిక జినాయర్ మరెందరికో స్ఫూర్తి నింపింది. యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. అభ్యర్థులంతా ఏకాగ్రతగా రాయడంలో 7 మంది మునిగిపోయారు. మాళవిక దృష్టి అంతా పరీక్షాహాలుకు బయటే ఉంది. చిన్న చప్పుడైనా బాబు ఏడుస్తున్నాడేమో అన్న భ్రమకు లోనయ్యేది. ప్రశ్నాపత్రం చూసిన వెంటనే తెలిసి రావడంతో మొదట్లో సంతోషమేసినా, తీరా రాయడం మొదలుపెట్టేసరికి బాబు గుర్తుకొచ్చి ఏకాగ్రత పెట్టలేక ఆందోళనకు గురైంది. అంతలోనే లక్ష్యం గుర్తొచ్చింది. ఆ తర్వాత ఆమె కలం క్షణం కూడా ఆగలేదు.

ఒత్తిడి అలసట ! 2020లో యూపీఎస్సీ రాసింది. కానీ ర్యాంకు సాధించలేకపోయింది. తిరిగి 2022లో 172వ ర్యాంకుతో ఐఆర్ఎస్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరింది. చిన్నప్పటి నుంచి కలెక్టరు కావాలని కల కన్నాను. అందుకే నా ఆశయాన్ని సాధించాలనే ప్రయత్నాన్ని మానుకోలేదు. అలా అయిదుసా రాసినా ఫలితం దక్కలేదు. నందగోపంతో వివాహమైంది. చివరి ప్రయత్నంగా ఆరోసారి రాయాలనుకున్నప్పుడు గర్భం దాల్చాను. అదే సమయంలో మావారు ఐపీఎస్ శిక్షణలో ఉన్నా ఒకవైపు ఉద్యోగం, మరో వైపు పరీక్షకు సిద్ధమయ్యా దాన్ని. పరీక్ష తేదీకి 14 రోజులముందు ప్రసవించా. అమ్మను అయ్యానని సంతోషం ఒకవైపు, చివరి అవకాశం... ఇవన్నీ తీవ్ర అలసట, ఒత్తిడికి గురి చేశాయి. కూర్చో వడమూ కష్టంగా ఉండేది. పసిబిడ్డతో పరీక్ష ఎలా రాయగలవు అన్నారు తెలిసిన వాళ్లంతా. ఆ సమయంలో నా కుటుంబం చేయూతగా నిలిచింది.

**భయం దాటి విజయం !**

ఏడు సంవత్సరాల కష్టం, ఆప్షనల్ మార్పు... వీటన్నింటికంటే భయమే తనను ఆపిందంటారు. కర్షపు శ్రీనివాస కీర్తిరెడ్డి. అది దాటాకే సివిల్స్‌లో 316వ ర్యాంకు సాధ్యమైంది అంటున్నారామె. సివిల్స్ రాస్తే చాలామందిపై సానుకూల ప్రభావం చూపొచ్చు. ప్రజలకు సాయం చేయొచ్చు... ప్రయత్నించు అన్న నాన్న మాటతో సివిల్ సర్వీసెస్ మీద దృష్టిపెట్టా. మాది కడప. నాన్న కర్షపు చెలమారెడ్డి, అమ్మ శ్రీకృష్ణ ఇద్దరూ ఎల్వీసీ ఉద్యోగులే. నాన్న పదవీ విరమణ పొందారు. పాఠశాల విద్యాభ్యాసమంతా కడపలోనే సాగింది. ఆపై బిట్స్ పిలానీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశా. గ్రాడ్యుయేషన్ పూర్తవ్వగానే సివిల్స్‌పై దృష్టి పెట్టింది. అప్పుడు ఆప్షనల్‌గా ఫిజిక్స్ తీసుకున్నా. కష్టపడటం వరకూ బాగానే కష్టపడ్డా. అయినా ఏదో అనుమానం. 'సివిల్స్ మనకురాదేమో' అన్న భయం. దాంతోనే తొలి మూడు ప్రయత్నాల్లో విఫలమయ్యా. తరవాత నాకు పెళ్లైంది. పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్ ఆప్షనల్‌గా తీసుకున్నా. నిజానికి ఫిజిక్స్ బాగా చదివాననుకున్నా. తీరా మార్కులు రాలేదు. అందుకే ఆప్షనల్ మార్చుకున్నా. కాకపోతే ఎక్కువ కష్టపడాల్సి వచ్చింది. తిరిగి మొదలు పెట్టానని చెప్పాలి. అయితే ఇష్టంగా చదివా. కొత్త ఉత్సాహం సాధించాలన్న పట్టుదలతో ప్రయాణం మొదలు పెట్టా గతసారి ఇంటర్వ్యూ వరకూ వెళ్లా. తీరా తుది జాబితాలో పేరు లేదు ఈసారి అదే ఉత్సాహంతో ప్రయత్నించా. 316వ ర్యాంకు సాధించా.





**అమ్మ కష్టం నాన్న కల...**

ఓడిపోయినప్పుడల్లా తిరిగి ప్రయత్నించాలి. అప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరుకోగలం. అంబటి యామిని లక్ష్మీదేవి ఈ కోవకు చెందిన వారే. తాజా యూపీఎస్సీ ఫలితాల్లో 581వ ర్యాంకు దర్శించుకున్నారు. బాగా చదువుకోవాలి..చుట్టూ ఉన్న వాళ్లకి తోచిన సహాయం చేయాలి ఇదే ఎప్పుడూ చెప్పేవారు నాన్న మాతో. ఐఏఎస్ అవ్వాలనే లక్ష్యం ఏర్పడింది ఆయన వల్లే, నేను నాలుగో తరగతి చదువుతున్నప్పుడే ఆయన చనిపోలేదు. కానీ నాన్న మాత్రం మమ్మల్ని విడిచి వెళ్లలేదు. ఇది వాళ్ల కష్టానికి ఇప్పుడు ప్రతిఫలం దక్కింది. చిన్నప్పట్నుంచీ చదువులో చురుకే నవోదయలో పదో తరగతి చదివాక, ఇంటర్ సీసీ హైదరాబాద్‌లో పూర్తి చేసింది. 97 శాతంతో తెలంగాణ స్టేట్ ఫస్ట్ ర్యాంకును ఎక్కువగా ఉంది. పర్వతాలు, నదులు, నాగరికత, భూభాగాల విభజన లాంటి అంశాలన్నీ మూలాల నుంచీ తెలుసుకోవడం నాకు ఇష్టం. అందుకే డిగ్రీ జాగ్రఫీలో ఆనర్స్ చేయాలనుకున్నా. అందుకు మంచి యూనివర్సిటీల గురించి వెతకడం మొదలుపెట్టా. అప్పుడే ఢిల్లీలోని మిరాండా హౌస్ కాలేజీకి తెలిసింది. దేశంలోనే అత్యుత్తమ కాలేజీలో ఇది ఒక్కటి. మెరిట్ విద్యార్థిని కావడం వల్ల సీటు కూడా సులువుగానే దొరికింది. కానీ ఆర్థిక సమస్యలతో వెళ్లాలా? వద్దా అన్న ఆలోచనలో పడ్డాను. అమ్మే ధైర్యం చెప్పి పంపింది అనే యామిని సివిల్స్‌లోనూ దాన్నే ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంపిక చేసుకుంది. డిగ్రీ పూర్తయ్యాక ఢిల్లీలో ఉండి సివిల్స్ శిక్షణ తీసుకుంటే మంచిదన్నారు అంతా. కానీ అది ఆర్థిక భారం. అందుకే ఊరు వచ్చేశా. తర్వాత కొవిడ్. దాంతో సంవత్సరం ఇంట్లోనే సమయం వృథా చేయకూడదని ఆన్‌లైన్ తరగతుల్లో చేరాను. పరిస్థితులు కుదురిన తరువాత, 2022లో హైదరాబాద్‌లో వచ్చి స్నేహితులతో కలిసి పరీక్షలకు సన్నద్ధమయ్యారు. రోజులో 7-8 గంటలు చదివేదాన్ని. పరీక్షల సమయంలో అయితే ఇంకా ఎక్కువే. మనం ఎంతసేపు చదివాం అన్నదాని కన్నా.. ఎంత క్వాలిటీగా చదివాం అనే దానిపైనే ఫలితం ఆధాపడుతుంది. ఈ సమయం లో నాకెప్పుడు ఒత్తిడి అనిపించినా.. స్నేహితులతో చిట్‌చాట్ చేసేదాన్ని. వాళ్లే నా స్ట్రెస్ బస్టర్స్ మొదటి సారి ప్రిలిమ్స్ వరకే చేరుకోగలిగా. ఈ రెండో ప్రయత్నంలో 591వ ర్యాంకు సాధించాను. దీంతో సరిపెట్టుకుని ఆగిపోను. నా లక్ష్యం ఐఏఎస్. దాని కోసం మళ్లీ ప్రయత్నిస్తా అంటోంది యామిని. □

## అక్కడ హైహీల్స్‌కు ప్రభుత్వ అనుమతి అవసరం

కొన్ని ప్రాంతాల్లో ఆమలు చేసే వింత నిబంధనలు విస్మయానికి గురి చేస్తుంటాయి. అలాంటిదే కార్మెల్ బై ది సీ' నగరంలో ఉన్న ఈ నిబంధన అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న ఈ చిన్న నగరంలో కాళ్లకు రెండు అంగుళాల కంటే ఎత్తయిన హై హీల్స్ ధరించడం నిషేధం ఒకవేళ ధరించాలని ఎవరైనా ముచ్చటపడినా స్థానిక ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఈ నగరంలోని బీచ్, చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలు పర్యాటకుల్ని బాగా ఆకట్టు కుంటాయి. ఇక్క సైప్రెస్, పైన్ చెట్లు ఎక్కువ. ఇవి భారీగా పెరగడంతో వాటి పేర్లు నగరమంతా వ్యాపించాయి. రోడ్లకు ఇరువైపులా పాదదారుల కోసం ఏర్పాటుచేసిన పేవ్‌మెంట్లు పేర్ల పెరుగుదల కారణంగా దెబ్బతింటున్నాయి. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా ఫలితం ఉండల్లేదు. అలాంటిచోట్ల హైహీల్స్‌తో నడిస్తే కిందపడిపోయే ప్రమాదముంది. అందుకే 1963లోనే అప్పటి నగర అటార్నీ హైహీల్స్‌పై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనుమతి తీసుకున్నవారు హైహీల్స్‌తో నడిచి పడిపోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించదు. కోర్డులో దావా వేయలేరు. □



**చెలి చిట్కా** బజ్జీలు కరకర లాడాలంటే శనగ పిండిని బియ్యపు పిండిని తీసుకోండి దానిలో తగిన మోతాదులో ఉప్పు కారం వేయండి. తర్వాత చిడికెడుసోడా ఉప్పు కొద్దిగా బేకింగ్ పౌడర్ కొద్దిగా బొంబాయి రవ్వ, వేడినీరు పోసి బాగా కలపాలి. ఆ మిశ్రమంలో బంగాళా దుంప అరటికాయ నేతి బీరకాయ కాలీ ఫ్లవర్ ముక్కలను ముంచి దోరగా వేయించండి. □

## బోలెడు లాభాలు..



**పొయ్యిమీద అన్నం ఉడుకుతోంది.** మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి. వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో రకాలుగా ఉపయోగపడాయి. వీటిపై ఉండే డిజైన్ తేనెటీగలు పెట్టే హానీకాంబ్‌లా ఉంటుంది. దీంతో వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. □

## టేస్టీ టేస్టీ టిక్కాలు

ఆదివారం ఇంట్లో అందరూ ఉండే టైమ్‌లో సాయంకాలం చిన్నారుల చిట్టి బొజ్జ నింపడానికి... రకరకాల స్నాక్స్ అందివ్వొచ్చు. మురుకులు, చెగోడీలు, అప్పాలు.. ఎప్పుడూ ఇవేనా అనే చిచ్చర పిడుగులకు టేస్టీ టేస్టీ వెరైటీ టిక్కాలను చేసి పెట్టండి ఇష్టంగా తింటాం..

### పనీర్‌తో..

**కావాల్సినవి :** పనీర్-200 గ్రా. పెరుగు-400 గ్రా. పసుపు-అర చెంచా, కారం-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, అల్లంవెల్లుల్లి ముద్దు, జీలకర్ర పొడి, ధనియాల పొడి- చెంచాన్నర చొప్పున,



గరంమసాలా, చాట్ మసాలా- చెంచా చొప్పున, నిమ్మకాయ-ఒకటి (రసం తీసి పెట్టుకోవాలి), కసూరీ మేథీ- చెంచా, శనగపిండి- రెండు చెంచాలు (ఇష్టమైతే), కార్న్‌ఫ్లోర్-చెంచా, క్యాప్సికమ్ (పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో) కొన్ని ముక్కలు (పెద్దగా), ఉల్లిపాయ-ఒకటి (పెద్ద ముక్కలుగా), నూనె-తగినంత.

**తయారీ :** పెద్ద గిన్నెలో పెరుగు, కారం, పసుపు మిరియాల పొడి తగినంత ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, చాట్ మసాలా, అల్లంవెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, కసూరీ మేథీ వేసి కలపాలి. ఆ తర్వాత పదార్థాలు కలిసిపోయేలా బాగా గిలక్కొట్టాలి. దాంతో చిక్కటి క్రీమ్‌లా తయారవుతుంది. కావాలనుకుంటే శనగ పిండి కలపొచ్చు. కార్న్‌ఫ్లోర్‌నూ జత చేయాలి. బెల్‌పెప్పర్లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. బెల్‌పెప్పర్లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. వీటిపై మారినేట్ చేసిన ద్రవం పోసి ముక్కలకు పట్టేలా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓ మూడు గంటలు నాననివ్వాలి. ఆ తర్వాత పన్నీర్, క్యాప్సికమ్స్, ఉల్లిపాయ ముక్కలను స్టిక్‌కు గుచ్చాలి. పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి నూనె రాసి పనీర్ గుచ్చిన పుల్లలను పెట్టాలి. రెండు నిమిషాలు మూత పెడితే చక్కగా మగ్గుతాయి. ఇప్పుడు మరో వైపు తిప్పాలి. అవసరమైతే కాస్త నూనె రాయొచ్చు. అన్ని వైపులా చక్కగా కాలే వరకు తిప్పుతూ ఉండాలి. గ్రిల్ పాన్ లేనివారు సాధారణ పాన్ పై కూడా చేసుకోవచ్చు. చివరగా చక్కగా వేగిన పనీర్ టిక్కాలను ఆమ్‌చూర్ చల్లి తింటే చాలా బాగుంటాయి.

### గోబీతో..



**కావాల్సినవి :** కాలీఫ్లవర్ ముక్కలు-20, ఉప్పు- తగినంత,వేడినీళ్లు-మూడు కప్పులు.

**మారినేషన్ కోసం :** పెరుగు-అర కప్పు, కారం, కసూరీ మేథీ-చెంచా చొప్పున, పసుపు- పావు చెంచా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా- అర చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, నిమ్మరసం, వేయించిన శనగపిండి-రెండు చెంచాల చొప్పున, నూనె-తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద- చెంచా.

**తయారీ :** పెద్ద గిన్నెలో కాలీఫ్లవర్ ముక్కలు, ఉప్పు, వేడినీళ్లు పోసి కలిపి అయిదు నిమిషాలు పక్కన పెట్టాలి. ఆ తర్వాత నీళ్లని పారబోసి పక్కన పెట్టాలి. మరో గిన్నెలో పెరుగు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, కసూరీ మేథీ, ఉప్పు, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద,శనగపిండి.. ఇలా అన్నింటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసి బాగా కలపాలి. ఆ తర్వాత కాలీఫ్లవర్ ముక్కలు, కాస్తంత నూనెను చేర్చిబాగా కలియబెట్టాలి. ఈ పూర్తి మిశ్రమాన్ని అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి రెండు చెంచాల నూనె వేసుకోవాలి. అది కాగిన తర్వాత మారినేట్ చేసి గోబీ మిశ్రమాన్ని పాన్‌లో సమంగా పరిచి మంటను మధ్యస్థంగా పెట్టి ముక్కలు పూర్తిగా ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు ఫ్రై చేయాలి. ఇప్పుడు వీటిని పొడవైన పుల్లలకు గుచ్చాలి. మరో పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి ఈ పుల్లలను దానిమీద పెట్టి కాస్తంత నూనె రాస్తూ అన్ని వైపులా వేగేలా చక్కగా వేయించాలి.

### మష్రూమ్‌తో..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు-పది, ఉల్లిపాయ-సగం (పెద్ద ముక్కలుగా), ఆకుపచ్చ, ఎరుపు క్యాప్సికమ్-పావు ముక్క (పెదనద ముక్కలుగా) చొప్పున, గడ్డపెరుగు-అర కప్పు, శనపిండి-రెండు చెంఆచలు, పసుపు, జీలకర్ర పొడి, వాము-పావు చెంచా చొప్పున, కారం - చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, ధనియాల పొడి, గరంమసాలా, కసూరీ మేథీ-అర చెంచా చొప్పున, నిమ్మరసం -రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నూనె-అయిదు చెంచాలు, చాట్ మసాలా-చిటికెడు.

**తయారీ :** పుట్టగొడుగులు, కూరగాయ ముక్కలు, రోస్టింగ్ కోసం నూనె, చాట్ మసాలా తప్పించి మిగతా పదార్థాలనిననంటినీ పెదనద పాత్రలో వేసి బాగా కలపాలి. చిక్కటి మిశ్రమం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. దీంట్లో పుట్టగొడుగులు, ఉల్లిపాయ, క్యాప్సికమ్ ముక్కలు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అరగంట లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో పెట్టాలి. మారినేషన్ పూర్తయిన తర్వాత పుట్టగొడుగులు క్యాప్సికమ్, ఉల్లిపాయ ముక్కలను పుల్లలకు గుచ్చాలి. పొయ్యి మీద పాన్/గ్రిల్ పాన్ పెట్టి నూనె వేసి వీటిని వేయించాలి. టిక్కాపై నూనె వేస్తూ అన్ని వైపులా దొర్లించాలి. మంటను మధ్యస్థంగా పెట్టి అన్నివైపులా బాగా కాలేలా చూడాలి. అయితే మాడకుండా జాగ్రత్త పడాలి. చివరగా చాట్ మసాలా చల్లితే మష్రూమ్ టిక్కా తినడానికి రెడీ.

### చికెన్ చీజ్‌తో...

**కావాల్సినవి :** చికెన్ బ్రెస్ట్-రెండు, మొజరెల్లా చీజ్-కప్పు, చీజ్ స్లైస్‌లు-రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము-రెండు చెంచాలచొప్పున, నూనె-తగినంత, నిమ్మరసం-పావు కప్పు, జాజికాయ పొడి- పావు చెంచా, జీలకర్ర-అర చెంచా, జాపత్రి-ఒకటి, యాలకులు- నాలుగు, శనగపిండి, పెరుగు-పావు కప్పు చొప్పున, సన్నగా కోసిన ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు సరిపడా, గరంమసాలా-పావు చెంచా, నల్లుప్పు-చిటికెడు.




**తయారీ :** పలుచటి, వెడల్పాటిం పెద్ద చికెన్ ముక్కలను కత్తి మొనదేలిన భాగం వైపు నుంచి కాకుండా మరోవైపు నుంచి మెల్లిగా బీట్ చేయాలి. ఈ ముక్కలను ప్లేట్‌లోకి తీసుకోవాలి. వీటికి రెండు వైపులా నిమ్మరసం, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూనె వేసి రాసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి అది వేడయ్యాక జాజికాయ, జీలకర్ర, జాపత్రి, యాలకుల వేసి వేయించి రోట్లో వేసి కాస్త ఉప్పు కలిపి పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్లేట్‌లోకి తీసుకుని అందులో శనగపిండి, సన్నగా కోసిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, కాస్తంత ఉప్పు, నల్లుప్పు, గరంమసాలా వేసి కలపాలి. కొద్దిగా నూనె పోసి మరోసారి బాగా కలపాలి. మారినేట్ చేసి పెట్టుకుననన చికెన్ ముక్కలకు ఈ మసాలా మిశ్రమాన్ని పట్టించి నాలుగు గంటలు మరోసారి మారినేట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి మొజరెల్లా చీజ్‌ని తురిమి వేసుకోవాలి. దీన్ని బేకింగ్ ట్రేలో పెట్టి 180 డిగ్రీల్లో దాదాపు అరగంట. బేక్ చేసుకోవాలి. అంతే రుచికరమైన చికెన్ చీజ్ టిక్కా రెడీ. అవెన్ లేనివారు మందపాటి పాన్‌ను తీసుకుని నీళ్లు పోసి దాని మీద ప్లేట్‌లో చికెన్ ముక్కలు పెట్టి మూత బిగించి వేయించుకోవాలి. ఇలా చేస్తే అరగంట తర్వాత బెస్ట్ చికెన్ టిక్కా రెడీ. □

## విధేయతే గొప్ప బహుమతి

అంతర్వాణి

'దహనబలికి కట్టెలు తీసికొని తన కుమారుడగు ఇస్సాకుమీద పెట్టి తన చేతితో నిప్పును కత్తిని పట్టుకొనిపోయెను..అబ్రాహాము అక్కడ బలిపీఠమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బంధించి ఆ పీఠముపై నున్న కట్టెలమీద ఉంచెను' (ఆది 22:6-9). ఇక్కడ అబ్రహాముతో దేవుడు తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని చెప్పాడు. వెంటనే అబ్రాహాము కట్టెలను తన కుమారుడైన ఇస్సాకుపై పెట్టి, కొండపై దేవుడు తనకు చూపించిన స్థలంలో బలి అర్పించేందుకు సిద్ధపడ్డాడు. కత్తి ఎత్తి ఇస్సాకును వధించేముందు.. దేవుడు బలిగా అర్పించవద్దు అని చెప్పి ఇస్సాకుకు బదులుగా ఒక పొట్టేలును బలిగా ఇచ్చాడు. ఇక్కడ ఇస్సాకు విధేయతను మనం గమనించాలి. తండ్రి ఏది చెప్పాడో కొడుకు అదే చేశాడు. ఏ మాటకు ఎదురు చెప్పలేదు. చివరికి తననే బలిగా అర్పిస్తున్నా కూడా తండ్రి నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు. తండ్రి చిత్తానుసారంగా దేవుడికి సమర్పించుకున్నాడు. ఇలాంటి విధేయత మనం కూడా కలిగి ఉండాలి. పిల్లలు తల్లిదండ్రులకు, పెద్దలకు లోబడి జీవించాలి. అన్నింటికంటే ముఖ్యంగా దేవుడికి మరింత విధేయతగా ఎలా జీవించాలో తల్లిదండ్రులు నేర్పించాలి. 'బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైన ప్పుడు దానినుండి తొలగిపోడు' (సామె 22:6). ఇస్సాకు



నా అనుమతి లేకుండా నా ప్రాణాన్ని దేవుడికి ఎందుకు బలిగా ఇస్తున్నావు, నీకు ఆ హక్కు లేదు..వంటి మాటలు ఏమీ కూడా చెప్పలేదు. తండ్రికి విధేయత చూపేందుకు తన ప్రాణాలను కూడా బలిగా ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. నేడు చాలామంది పిల్లలు, యువత తల్లిదండ్రుల మాటలకు విలువ ఇవ్వడం లేదు. ఇక దేవుడికి చూపాల్సిన భయం విషయంలో శ్రద్ధ చూపడం లేదు. వారిని క్రమశిక్షణలో పెంచడం అనేది నేడు తల్లిదండ్రులకు ఒక సవాలుగా మారింది. ప్రత్యేకంగా గ్యాడ్జెట్లు (సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్) వారి చేతికి వచ్చిన ఈకాలంలో పిల్లలకు, పెద్దలకు దేవుడిపై భయం సన్నగిల్లుతోంది. అందుకే మనం దేవుడి వాక్యాన్ని చదవాలి, వినాలి, ఆవిధంగా జీవించేందుకు ప్రయత్నించాలి. దేవుడు మననుంచి కోరేది ఒక్క విధేయత తప్ప మరేమీ కోరడం లేదు. కాబట్టి దేవుడు ఏది చెబితే దాన్ని చేయాలి. ఆయన ఆజ్ఞల్ని మీరకూడదు. నిత్యం దేవుడియందు భయభక్తులతో జీవిస్తూ, మనకు ఏది కావాలిసో దాన్ని అడిగితే దేవుడు తప్పనిసరిగా ఇస్తాడు. మనతోపాటు మన పిల్లలు కూడా సదాకాలం దేవాదిదేవుడిని సేవిస్తూ జీవిస్తే ఎంతో మేలు, ధన్యత. మనం దేవుడికి విధేయత చూపిస్తే అదే గొప్ప బహుమతి.

-పి.వాణిపుష్ప

## ఆరోగ్యానికి వేపపూత

* ఎండిన వేపపూతను తడిలేకుండా చూసి తేనెలో వేసి ఎండలో కొన్నాళ్ళుంచి గట్టిపడిన తర్వాత ప్రతిరోజూ ఉదయాన ఒక చెంచా చొప్పున తింటే కఫదోషంపోయి జీర్ణశక్తిని కలిగించడమేకాక ఆకలిని పుట్టిస్తుంది.
* వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపి నూరండి. పచ్చడిగా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది. □



## స్లో ఓవర్ రేట్‌తో కమిన్స్, పాటిదార్‌లకు జరిమానా

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) కెప్టెన్ రజత్ పాటిదార్ మరియు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌లకు వారి జట్ల స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించబడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం కమిన్స్ జట్టు ఈ సీజన్‌లో చేసిన మొదటి నేరం కావడంతో అతనికి రూ.12 లక్షల జరిమానా విధించగా, రెండోసారి కూడా నేరం చేసిన ఆర్‌సిబి జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో సభ్యుడిగా పాటిదార్‌కు రూ.24 లక్షల జరిమానా విధించారు. ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా ప్లేయింగ్ 11 లోని మిగిలిన సభ్యులకు ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా రూ.6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం, ఏది తక్కువైతే అది జరిమానా విధించినట్లు ఐపీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. కనీస ఓవర్‌రేట్ నేరాలకు సంబంధించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, ఈ సీజన్‌లో అతని జట్టు చేసిన మొదటి నేరం ఇది కాబట్టి, కమిన్స్‌కు రూ.12 లక్షల జరిమానా విధించబడింది" అని పేర్కొంది.

## నాపోలికి ఫుట్‌బాల్ టైటిల్

### 2-0 తేడాతో కాగ్లియా ఓటమి



**న్యూఢిల్లీ:** నాపోలి 2024-25 సిరీస్ ఎ ఫుట్‌బాల్ టైటిల్‌ను గెలుచుకుంది. చివరి మ్యాచ్‌లో ఇంటర్ మిలన్‌ను ఒక పాయింట్ తేడాతో ఓడించడం ద్వారా ఈ విజయాన్ని అందుకుంది. ఛాంపియన్స్ లీగ్ ఆశావాదులైన ఇంటర్ కోమోలో సాధించిన విజయం వృధా కావడంతో, నాపోలి 2-0 తేడాతో కాగ్లియారీని ఓడించి సీరీ ఎ టైటిల్‌ను కైవసం చేసుకుంది. శనివారం జరిగిన సిరీస్ టైటిల్ రేస్ ముగింపు మ్యాచ్‌లో నాపోలి చివరి రౌండ్ ఆటలకు చేరుకునే ముందు ఇంటర్ మిలన్ కంటే ఒక పాయింట్ ఆధిక్యంలో ఉంది. విరామానికి మూడు నిముషాల ముందు మెక్‌టోమినే మాటియో పొలిటాన్ క్రాస్ నుండి అద్భుతమైన సైకిల్ కిక్‌తో స్కోరింగ్‌ను ప్రారంభించాడు. పునహ ప్రారంభమైన ఆరు నిముషాల తర్వాత లుకాకు లాంగ్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. గత సీజన్‌లో పేలవమైన టైటిల్ డిఫెన్స్‌లో పార్టెనోపీ 10వ స్థానంలో నిలిచిన తర్వాత దక్షిణ జట్టు మొత్తం ఈమధ నాల్గవ సిరీస్ ఎ టైటిల్‌ను ఆకట్టుకునే మలుపు తిప్పింది. ఆ సీజన్‌లో ఇంటర్ చేతిలో ఓడిపోయిన నేపుల్స్ క్లబ్ టైటిల్‌ను తిరిగి పొందేందుకు నాపోలి ఈసారి తీవ్ర యత్నం చేసింది. ఇంటర్ తరపున డిఫెండర్ స్టెఫాన్ డివ్రిజ్ 20 నిముషాల్లో గోల్ చేశాడు. బౌన్స్ హెడర్‌తో కార్నర్ కిక్‌ను దారి మళ్లించాడు.

ఆట




## భారత్ కెప్టెన్‌గా గిల్

### టెస్టు క్రికెట్‌లో నవ శకం స్టార్ట్.. ఇండియా జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** భారత టెస్టు క్రికెట్‌లో నవ శకం ప్రారంభమైంది. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టీమ్ ఇండియా కొత్త కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తొలి నుంచి ప్రచారం జరినట్లుగానే గిల్ వైపే సెలక్టర్లు మొగ్గు చూపారు. జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ఇందులో గిల్‌కు డిప్యూటిగా రిషబ్ పంత్‌ను నియమించింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది. ఇక 33ఏళ్ల కరుణ్ నాయర్‌కు ఎట్టకేలకు టీమ్ ఇండియా పిలుపు అందింది. గత కొంతకాలంగా దేశవాళీలో అదరగొడుతున్న కరుణ్‌ను సెలక్టర్లు ఇంగ్లాండ్ సిరీస్‌కు ఎంపిక చేశారు. 2016లో టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చిన కరుణ్ 6 మ్యాచ్‌లే ఆడాడు. ఇందులో ఓ ట్రిపుల్ సెంచరీ ఉంది. అయితే ఆ తర్వాత ఏడాదే 2017లో కరుణ్ జట్టులో చోటు కోల్పోయాడు. అప్పటి నుంచి టీమ్ ఇండియాలో రీఎంట్రీ కోసం ప్రయత్నిస్తే, ఇన్నేళ్లకు అవకాశం దక్కింది. అలాగే తొలి సారిగా నలుగురికి భారత్ జట్టులో చోటు దక్కింది. సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, అర్షదీప్ సింగ్‌లకు లక్కీ ఛాన్స్ దక్కింది. ఇంగ్లాండ్ సిరీస్ లో వీళ్లు బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. కాగా, సాయి సుదర్శన్, అర్షదీప్ ఇప్పటికే టీ20, వన్డేల్లో ఆడినప్పటికీ టెస్టుల్లో అవకాశం ఇదే ఫస్ట్ టైమ్. మరోవైపు, అభిమన్యు టీమ్ ఇండియాకు ఎంపికవ్వడం ఇదే తొలిసారి. మరోవైపు, సీనియర్ బ్యాటర్లు అజింక్యా రహానే, ఛెతేశ్వర్ పుజారాకు మరోసారి నిరాశే మిగిలింది. రోహిత్, విరాట్ రిటైర్మెంట్ నేపథ్యంలో ఈ ఇద్దరికీ అవకాశం వస్తుందని భావించినా సెలక్టర్లు మొండి చేయి చూపారు. రహానే, పుజారా టీమ్‌ఇండియా తరఫున 2023లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడారు. కాగా టీమ్‌ఇండియాలో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు.

## ఐపిఎల్‌లో మెయిడిన్‌గా 20వ ఓవర్

### లాస్ట్ ఓవర్‌లో ఒక్క రన్ ఇవ్వని బౌలర్లు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్‌లో బరిలోకి దిగిన బ్యాటర్ ప్రతి బంతిని బౌండరీ లైన్ దాటించాలనే ప్రయత్నిస్తాడు. అలాగే ఆట మొదలైనప్పటి నుంచి ముగిసేదాకా బ్యాటర్‌ను కట్టడి చేయడానికి బౌలర్‌పై ఒత్తిడి తీవ్రంగానే ఉంటుంది. డెత్ ఓవర్లలో అయితే చెప్పనవసరం లేదు. మరీ ముఖ్యంగా చివరి ఓవర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఏ బౌలర్‌కైనా చివరి ఓవర్ (20వ ఓవర్) బౌలింగ్ చేయడం అంత సులువేం కాదు. అలా ఐపీఎల్‌లో 20వ ఓవర్లో 30+ పరుగులు వచ్చిన సందర్భాలు అనేకం. అయితే అలాంటి కఠినమైన పరిస్థితుల్లో చివరి ఓవర్‌ను మెయిడిన్‌గా మలిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. మెయిడిన్ ఓవర్ అంటే ఒకే ఓవర్‌లో బౌలర్ ఒక్క పరుగు కూడా ఇవ్వకపోయినట్లయితే ఆ ఓవర్‌ను మెఇయడిన్ ఓవర్ అంటారు. అవును! 18 సీజన్ల ఐపీఎల్ చరిత్రలో ఒక్కసారి, రెండుసార్లు కాదు. ఏకంగా నాలుగుసార్లు 20వ ఓవర్ మెయిడెన్ అయ్యింది. మరి ఈ అరుదైన ఘనత సాధించిన బౌలర్లలో నలుగురు ఉన్నారు. క్రికెట్ లో చివరి ఓవర్‌ను మెయిడిన్‌గా వేసిన బౌలర్లలో ఇర్ఫాన్ పఠాన్, ఉమ్రాన్ మాలిక్, జయదేవ్ ఉనద్కట్, లాసిత్ మాలింగ ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో 20వ ఓవర్ మెయిడెన్‌గా మలిచిన తొలి బౌలర్ ఇర్ఫాన్ పఠాన్. 2008లో పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించిన ఇర్ఫాన్, ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అతను హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో 20వ ఓవర్ మెయిడిన్ వేసి 3 వికెట్లు కూడా తీసుకున్నాడు. ఇర్ఫాన్ ఐపీఎల్ కెరీర్‌లో 103 మ్యాచ్‌ల్లో 80 వికెట్లు పడగొట్టాడు. ఇక ముంబయి ఇండియన్స్ బౌలర్ లసిత్ మలింగ ఐపీఎల్‌లో అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా నిలిచాడు. 2009లో దక్కన్ ఛార్జర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మలింగ 20వ ఓవర్ మెయిడెన్ చేశాడు. ఈ ఓవర్‌లో పరుగులేమీ ఇవ్వకపోవడమే కాకుండా 2 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. మలింగ












122 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 170 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఈ అరుదైన ఘనత సాధించిన లిస్ట్‌లో టీమ్‌ఇండియా పేసర్ జయదేవ్ ఉనాద్కత్ కూడా ఉన్నాడు. 2017 ఐపీఎల్‌లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ టీమ్‌లో ఉన్నాడు. హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో మెయిడెన్‌తో సహా 3 వికెట్లు పడగొట్టాడు. ఒక మెయిడెన్‌తో హ్యాట్రిక్ వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. 2022 ఐపీఎల్‌లో ఉమ్రాన్ మాలిక్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడాడు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టి ఒక్క పరుగు కూడా ఇవ్వలేదు.






## విండీస్ మ్యాచ్ రద్దు

### వర్షంతో సాధ్యంకాని ఐర్లాండ్ ఇన్నింగ్స్

### ఫలితం లేకుండా ముగిసిన రెండో వన్డే

**న్యూఢిల్లీ:** విజయంపై ఆశలు పెంచుకున్న వెస్టిండీస్‌ను వరుణుడు కరుణించ లేదు. దీంతో ఐర్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన రెండో వన్డే ఫలితం తేలకుండానే ముగిసింది. వెస్టిండీస్ ఇన్నింగ్స్ ముగిశాక భారీ వర్షం రావడంతో ఐర్లాండ్ ఛేజింగ్ సాధ్యపడ లేదు. వెరసి మూడు వన్డేల సిరీస్‌లో ఐర్లాండ్ ప్రస్తుతం 1-0 ఆధిక్యంతో ఉంది. ఇక ఐర్లాండ్ చేతిలో తొలి వన్డేలో ఎదురైన ఓటమి నుండి తేరుకున్న విండీస్ రెండో వన్డేలో అదరగొట్టి భారీ స్కోరు చేసింది. డబ్లిన్‌లో టాస్ గెలిచిన ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ ఫీల్డింగ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ దిగిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 352 పరుగులు చేసింది. వన్‌డౌన్ బ్యాటర్ కేసీ కార్టీ (109 బంతుల్లో 102, 13 ఫోర్లు, 1 సిక్స్) కెరీర్‌లో రెండో సెంచరీ నమోదు చేయగా, చివర్ల మాథ్యూ ఫోర్డ్ (19 బంతుల్లో 58 పరుగులు, 2 ఫోర్లు, 8 సిక్స్‌లతో శివమెత్తాడు. కేవలం 16 బంతుల్లోనే ఫోర్డ్ అర్ధ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో వన్డేల్లో హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఏబీ డివిలియర్స్ (16 బంతుల్లో) పేరిట ఉన్న రికార్డును ఫోర్డ్ సమం చేశాడు. కెప్టెన్ షై హోప్ (57 బంతుల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్స్) పరుగు తేడాతో అర్ధ సెంచరీని చేజార్చుకోగా, జస్టిన్ గ్రీవెస్ (36 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్స దూకుడుగా ఆడాడు. ఐర్లాండ్ బైలర్లలో బ్యారీ మ ఎకార్తీ, జోష్ లిటిల్ 2 వికెట్లు చొప్పున తీయగా, లియామ్ మెకార్తీకి 3 వికెట్లు దక్కాయి. ఇక ఈ రెండు జట్ల మధ్య చివరిదైన మూడో వన్డే ఈనెల 25న జరగనుంది.

## ఆర్‌బిఐ డివిడెండ్ రూ.2.70 లక్షల కోట్లు

**ముంబై, మే 24:** ఈ సారి ప్రభుత్వానికి కొత్త రికార్డు డివిడెండ్ చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. నివేదిక ప్రకారం, ఆర్‌బిఐ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్‌ను బదిలీ చేస్తుంది. అంతకుముందు సంవత్సరం (2023-24)లో ఇది రూ.2.1 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లించింది. అయితే, ఈసారి డివిడెండ్ 27 శాతం పెరిగింది. ఇది ప్రభుత్వానికి ఆర్బీఐ చెల్లించే గరిష్ట డివిడెండ్ మొత్తం. 2022-23లో ప్రభుత్వానికి ఆర్‌బిఐ చెల్లించిన డివిడెండ్ కేవలం రూ.87,416 కోట్లు మాత్రమే. ప్రపంచ అనిశ్చితి, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదం వంటి సంఘటనలు భారత దేశ ఆర్థిక పురోగతికి కొంతవరకు ఆటంకం కలిగించాయి. ఈ సమయంలో ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం చాలా ఖర్చు చేయడం అత్యవసరం. ఈ కారణంగా ఆర్‌బిఐనుండి వచ్చే రూ.2.70 లక్షల కోట్లు ప్రభుత్వానికి సహాయపడతాయి. మే 15న కొత్త ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్ష తన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో రూ.2,68,590.07 కోట్ల డివిడెండ్ ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. డివిడెండ్ మొత్తాన్ని ఎకనామిక్ కేపిటల్ ఫ్రేమ్‌వర్క్ అనే ఫార్ములా ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం, 7.50 నుండి 4.50 వరకు ఆదాయం




శాతాన్ని కంటింజెంట్ రిస్క్ బఫర్‌గా పరిగణిస్తారు. ఈరిస్క్ బఫర్‌మొత్తాన్ని నిలుపుకుని, మిగిలిన మొత్తాన్ని డివిడెండ్ల రూపంలో ప్రభుత్వానికి ఇస్తారు. ఆర్‌బిఐ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి డివిడెండ్‌లను చెల్లిస్తుంది. బాండ్ల నుండి వచ్చేవడ్డీ, ఫారెక్స్ నిల్వలలో ఉన్న ఆస్తుల పెరుగుదల నుండి వచ్చే లాభాలు మొదలైనవి ఆర్‌బిఐకి ప్రధాన ఆదాయ వనరులు. ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు నిర్దిష్ట వడ్డీ రేటుకు డబ్బు ఇస్తుంది. ఇది ఆర్‌బిఐకి ప్రధాన ఆదాయవనరు. ఆర్‌బిఐ ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేస్తుంది. ఇవి ప్రభుత్వం నుండి వడ్డీ చెల్లింపులను పొందుతాయి. ఆర్‌బిఐ తన విదేశీ మారక నిల్వలలో గణనీయమైన భాగాన్ని యుఎస్ ట్రెజరీ బాండ్ల వంటి ఆస్తులలో పెట్టుబడి పెడుతుంది.

## టారిఫ్ విధించినా.. భారత్‌లో తక్కువ రేటుకే ఆపిల్ ఫోన్లు

**వాషింగ్టన్, మే 24:** అమెరికాలో ఐఫోన్లు తయారుచేయని పక్షంలో, ఆపిల్ ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ మరో సారి ఆపిల్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే భారత్‌లో తయారుచేసే ఐఫోన్లపై అగ్రరాజ్యం సుంకం విధించినప్పటికీ దేశంలో ఐఫోన్ల తయారీ అమెరికాలో కంటే తక్కువే అవుతుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ తన నివేదికలో వెల్లడించింది. భారత్‌లో తక్కువ కాగా, అమెరికాలో 390 డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది. దీని కారణంగా భారత్‌లో కార్మికుల జీతాలు తక్కువగా ఉండటమే. దేశంలో ఒక కార్మికుడికి నెల సంపాదన సగటున 230 డాలర్లు (రూ.19,000). అదే అమెరికాలో కనీస వేతన చట్టాల కారణంగా ఈ సంపాదన 2,900 డాలర్ల (రూ.2.4 లక్షలు) వరకు ఉంటుంది. అంటే దాదాపు 13 రెట్ల వ్యత్యాసం. దీనికితోడు భారత ప్రభుత్వం అందించే పీఎల్ఐ పథకం కూడా యాపిల్‌కు అదనపు లాభాల్ని అందిస్తోంది. దీంతో భారత్‌లో తయారుచేసే ఐఫోన్లపై 25 శాతం సుంకం విధించినా అమెరికా




మార్కెట్‌లో చౌకగా లభిస్తాయని నివేదిక తెలుపుతోంది. ఐఫోన్లను 12కు పైగా దేశాలు కలిపి తయారుచేస్తాయి. యాపిల్ తన బ్రాండ్, సాఫ్ట్‌వేర్, డిజైన్‌లతో ఒక్కో ఐఫోన్‌పై 450 డాలర్ల లాభం ఆర్జిస్తుంది. ఇక అమెరికాలో ఐఫోన్లను తయారు చేస్తే.. ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దీనికి అనుగుణంగా రిటైల్ ధరలు పెంచకపోతే

ఉత్పత్తి ఖర్చులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వంటివి దీనికి దోహదం చేస్తాయని పేర్కొంది. జీటీఆర్ఐ నివేదిక ప్రకారం.. భారత్‌లో ఒక ఐఫోన్ అసెంబ్లింగ్ ఖర్చు సుమారు 30 డాలర్లు

ఆపిల్ లాభం 450 డాలర్ల నుంచి 60 డాలర్లకు పడిపోవచ్చని పేర్కొంది. భారత్‌లో ఐఫోన్ల తయారీకి అమెరికా విధించే సుంకాల ముప్పు ఉన్నప్పటికీ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని జీటీఆర్ఐ నివేదిక స్పష్టం చేసింది.

## ఐటిఆర్ దాఖలుకు ముందు చేయాల్సిన పనులివే..

**న్యూఢిల్లీ, మే 24:** ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, ఐటిఆర్ దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26ఎఎస్ వార్షిక సమాచార ప్రకటన (ఎఐఎస్) తనిఖీ చేయండి. ఫారం 26ఎఎస్ అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా టిడిఎస్ ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం. ఎఐఎస్ అనేది ఫారం 26ఎఎస్ కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఎఐఎస్ అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించక పోయినా, అది ఎఐఎస్‌లో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ఎఐఎస్‌ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి. 2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడనికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26ఎఎస్, ఎఐఎస్‌ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26ఎఎస్, ఎఐఎస్‌ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.




## మళ్లీ ఐపిఒకు రెడీ అవుతున్న కంపెనీలు

**ముంబై, మే 24:** ఈ యేడాది ప్రారంభం నుంచి భారత స్టాక్ మార్కెట్లు ఒడుదుడుకుల మధ్య స్థిరమైన ర్యాలీని చూస్తున్నాయి. ఈ కారణంగా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఆఫర్‌లు కూడా పెద్దగా రాలేదు. చాలా కంపెనీఉ మార్కెట్ పరిస్థితులను బట్టి ఐపిఒ ప్రక్రియలో ముందుకెళ్లా లని భావిస్తున్నాయి. అయితే తాజాగా పరిస్థితులు సాను కూలంగా మారుతున్నాయి. ఈ నెల్లో అమెరికా టారిఫ్ విషయంలో పరిస్థితులు మారడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, ఇతర పరిణామాల నేపథ్యంలో సూచీలు రాణిస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ ఐపిఒలు రెడీ అవుతున్నాయి. ఈ నెల మూడో వారంలో ఇప్పటికే బెల్రైజ్‌ఇండస్ట్రీస్, బొరానా వీవ్స్ బిడ్డింగ్ ప్రక్రియను ప్రారంభించాయి. చివరి వారంలో మరో నాలుగు ఐపిఒలు మార్కెట్లలో అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో సోడా ట్యాబ్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, లీలా హోటల్స్, ఏజిస్ వొపాక్ టెర్మినల్స్ వంటి కంపెనీలున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటి వరకు ఐపిఒ మార్కెట్ ఏమంత ఉత్సాహంగా లేదు. అయితే ఐపిఒకు ముందు ప్రక్రియ విషయంలో మాత్రమే పెద్ద ఎత్తున సెబీకి దరఖాస్తులు, డిఆర్‌హెచ్‌పి పత్రాలు అందాయి. దీన్ని బట్టి కంపెనీలు పబ్లిక్ లిస్టింగ్‌లపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే సెబి వద్ద పత్రాలు సమర్పించిన కంపెనీల్లో ప్రెస్టెజ్ హాస్పిటాలిటీ వెంచర్స్, కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్, అర్బన్ కంపెనీ ఉన్నాయి. ఇన్‌క్రెడ్, క్యూర్ ఎఐ, డ్యూరోఫ్లెక్స్, గ్రో, షిప్ రాకెట్ వంటి కొత్త జనరేషన్ కంపెనీలు కూడా మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు 2025లోనే ఐపిఒ ప్రక్రియను ప్రారంభించాలని కొన్ని బడా కంపెనీలు కూడా చూస్తున్నాయి. వాటిలో రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ రూ.40వేల కోట్ల పబ్లిక్ ఇష్యూతో వచ్చే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత చరిత్రలోనేఅతిపెద్ద ఐపిఒ కానుంది. టాటాకేపిటల్, ఫోన్‌పే, జెప్టో వంటి పెద్ద కంపెనీల షేర్లు కూడా ఐపిఒ విషయంలో వినిపిస్తున్నాయి. ఫైనాన్స్ రంగంలో హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్లు, హీరో ఫిన్‌కార్ప్ రూ.3,668 కోట్ల నిధులు సమీకరించాలని భావిస్తున్నాయి. సెబి నుంచి ఆమోదం పొందిన ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా కూడా రూ.15వేల కోట్ల విలువైన ఐపిఒకు సిద్ధమవుతోంది.




వాణిజ్యం

## రికార్డుస్థాయిలో పాలసీల విక్రయం

**న్యూఢిల్లీ, మే 24:** ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అరుదైన ఘనతను సాధించింది. 24 గంటల్లో రికార్డు స్థాయిలో బీమా పాలసీలు విక్రయించి గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి 20న ఈ అరుదైన ఘనతను సాధించినట్లు ఎల్ఐసీ ఓ ప్రకటనలో తెలిపింది. విస్తృతమైన ఏజెన్సీ నెట్‌వర్క్ కలిగిన ఎల్ఐసీ పనితీరును గుర్తించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఈ అరుదైన రికార్డును నమోదు చేసిందని ఎల్ఐసీ పేర్కొంది. దేశ వ్యాప్తంగా 4,52,839 మంది ఏజెంట్లు ఈ ఏడాది జనవరి 20న 5,88,107 లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలను జారీ చేసినట్లు ఎల్ఐసీ తెలిపింది. బీమా చరిత్రలో 24 గంటల వ్యవధిలో ఈ స్థాయిలో పాలసీలు జారీ చేయడం ఇదే తొలిసారి. తమ ఏజెంట్లు తమదైన పనితీరుతో ఒక బెంచ్‌మార్క్‌ను సృష్టించారని ఎల్ఐసీ పేర్కొంది. ఇది తమ ఏజెట్ల అవిశ్రాంత కృషి, అంకితభావం నిదర్శనమని కొనియాడింది. ఎల్ఐసీ కస్టమర్లు, వారి కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించాలనే లక్ష్యానికి నిబద్ధతగా నిలుస్తోందని తెలిపింది. ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవంఅయిన జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే'ను పురస్కరించకుని ఒక్కో ఏజెంట్ కనీసం ఒక్క పాలసీ అయినా



పూర్తి చేయాలన్న ఎల్ఐసీఎండీ, సీఈఓ సిద్దార్థ మొహంతీ విజ్ఞప్తి మేరకు ఈ అరుదైన ఫీట్‌ను ఎల్ఐసీసొంతం చేసుకుంది. ఈ అరుదైన మైలురాయిని సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. కస్టమర్లు, ఉద్యోగులు, ఏజెంట్లు కలిసి ఒక చరిత్రను లిఖించారంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## రెండు బ్యాంకులపై ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, మే 24:** బ్యాంకింగ్, ఫిన్‌టెక్ రంగాల్లో ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడంలో విఫలమైనందుకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ట్రాన్సాక్ట్రీ టెక్నాలజీస్ (లెండ్‌బాక్స్)పై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జరిమానా విధించింది. నిబంధనల ప్రకారం నడుచుకోని సంస్థలపై కఠిన చర్యలుంటాయని ఆర్‌బిఐ పేర్కొంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 నిబంధనలు, పూచీకత్తు లేని వ్యవసాయ రుణాలపై ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.63.6 లక్షల జరిమానా విధించింది. నిధుల బదిలీలో జాప్యం, పూచీకత్తు లేని రుణ విధానాల్లో ఉల్లంఘనలు వెలుగులోకి రావడంతో ఈ జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. ముఖ్యంగా వ్యవసాయం వంటి ప్రత్యేక రక్షణ అవసరమయ్యే రంగాల్లో ఆర్థిక సంస్థలు నిర్దే శిత రుణ నిబంధనలకు ఉండేలా చూడా లని ఆర్‌బిఐ తెలిపింది. ఆర్‌బిఐ పీర్-టుపీర్ లెండింగ్ ప్లాట్‌ఫామ్ డైరెక్షన్స్-2017ను పాటించనందుకు లెండ్‌బాక్స్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ట్రాన్సాక్ట్రీ టెక్నాలజీస్‌పై రూ.40 లక్షలు జరిమానా విధించింది. దేశ డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్‌లో గణనీయమైన వృద్ధిని చూపిన పి2పి లెండిర్ కార్యకలాపాలకు సంబంధించిన లోపాలను సెంట్రల్ బ్యాంకు గుర్తించింది. ఫిన్‌టెక్ కంపెనీలు పారదర్శకత పాటించాలని, వినియోగదారులు, రుణదాతలను రక్షించడానికి రూపొందించిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని గుర్తుచేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.